సాక్షి 24|7
సంగారెడ్డి
గురువారం 31-8-2017




## కులవృత్తులకు ప్రోత్సాహం


సింగూరు ప్రాజెక్టులోకి చేపపిల్లలను వదులుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, మత్స్యశాఖ కమిషనర్ సువర్ణ, అందోల్ ఎమ్మెల్యే బాబుమోహన్, జేసీ వాసం వెంకటేశ్వర్లు



ఖరీఫ్ సీజన్ మరో నెల రోజుల్లో ముగియనుంది. పంట రుణాల వితరణలో బ్యాంకర్లు 50 శాతం లక్ష్యాన్ని మాత్రమే చేరుకున్నారు. మరోవైపు నేటితో పంటల బీమా పథకం ప్రీమియం గడువు ముగుస్తోంది. మరోవైపు 10 వేలకు పైగా మంది రైతులకు సంబంధించి పంట రుణాల మాఫీ అంశం ఇంకా ప్రభుత్వ పరిశీలనలోనే ఉంది. రుణాలు ఇచ్చేందుకు అధికారులు, బ్యాంకర్లు సవాలక్ష ఇబ్బందులు పెడుతున్నారు. రుణాలు ఇవ్వడంలో బ్యాంకర్ల వైఖరిని నిరసిస్తూ రైతులు ధర్నాలకు దిగుతున్నారు.

- సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి

# గడువు మీరినా..!




- లక్ష్యానికి సగం దూరంలో రుణ వితరణ
- పంట రుణాల కోసం రైతన్నల ఇక్కట్లు
- సవాలక్ష నిబంధనలు చెబుతున్న బ్యాంకర్లు
- పది వేల మందికి అందాల్సిన రుణమాఫీపై అస్పష్టత
- రైతుల నెత్తినే పంట రుణాల వడ్డీ భారం

జిల్లాలో ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో 5.20 లక్షల సాధారణ సాగు విస్తీర్ణానికిగాను, 4.13 లక్షల ఎకరాల్లో పంటలు వేశారు. 2016–17 ఖరీఫ్ సీజన్‌లో రూ.1,062.25 కోట్ల పంట రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించారు. రుణవితరణ లక్ష్యంలో ఇప్పటివరకు బ్యాంకర్లు 50 శాతం లక్ష్యాన్ని మాత్రమే చేరుకున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. సెప్టెంబర్ నెలాఖరుతో ఖరీఫ్ సీజన్ ముగుస్తుండగా.. ఖరీఫ్ రుణాలకు సంబంధించి పంటల బీమా పథకం గడువు గురువారంనాటితో ముగుస్తోంది. నిబంధనల ప్రకారం పంట రుణాల వితరణలో బీమా ప్రీమియాన్ని మినహాయించుకున్న తర్వాతే రుణాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో

- మిగతా 2లో▸

# పల్లెతల్లికి పట్నం కళ

- రూర్బన్ మిషన్ కింద అభివృద్ధికి ప్రణాళిక
- ఉమ్మడి జిల్లాలో మూడు మండలాలు ఎంపిక
- పాపన్నపేట్, నారాయణఖేడ్, గజ్వేల్‌కు అవకాశం
- మండలానికి రూ.32 కోట్ల నిధులు మంజూరు
- మూడేళ్లలో మూడు విడతలుగా విడుదల

**పాపన్నపేట(మెదక్):** సమస్యలతో కునారిల్లుతున్న పల్లెలు ఇక పట్టణ కళను సంతరించుకోనున్నాయి. కనీస సౌకర్యాలు కరువైన గ్రామాలకు సౌ కర్యాలు కల్పించి, గ్రామీణ

- మిగతా 10లో▸




# మోదం.. ఖేదం

- 'పునరావాసం' పథకంలో పేదల జీవితాల్లో వెలుగులు
- గుడుంబాకు దూరమైన మరికొందరి ఎదురుతెన్నులు
- వారి వివరాల సేకరణలో అధికారుల నిమగ్నం

నాటుసారా తయారీ, విక్రయాలతో ఎక్సైజ్ కేసులతో జైళ్ల పాలవుతూ.. సమాజంలో చీదరింపు జీవితం గడుపుతున్న సారా తయారీదారులకు ప్రభుత్వ ప్రోత్సాహం ఇచ్చి.. వారి జీవితాల్లో వెలుగు నింపుతోంది. ఈ పథకం కొందరిలో సంతోషాన్ని నింపుతుండగా.. మరికొందరికి ఖేదం మిగుల్చుతోంది. ప్రభుత్వం, ఎక్సైజ్ ఉన్నతాధికారుల సూచనలతో చాలామంది గుడుంబా తయారీ, విక్రయాలు మానివేశారు. తమకు చేసుకొనేందుకు పనులు లేకపోవడం, ఆర్థికంగా చితికిపోవడంతో కుటుంబ పోషణ కోసమే దీన్ని ఆశ్రయించి సమాజంలో ఈసడింపుగా బతికామంటున్నారు నాటుసారా తయారీదారులు. కానీ ప్రభుత్వం తమ జీవన పరిస్థితులను అర్థం చేసుకుని పునరావాసం కల్పించడంతో.. తమ కుటుంబాల్లో వెలుగులు నింపిందని పేర్కొంటున్నారు. అయితే ఇదే కోవలో చాలామంది గుండుంబా తయారీ, విక్రయాలకు దూరమయ్యారు. కానీ పునరావాస పథకం కొందరికే వర్తిస్తుండడంతో మరికొందరికి ఆవేదన మిగుల్చుతోంది.

– నారాయణఖేడ్



తెలంగాణను గుడుంబా రహిత రాష్ట్రంగా మార్చాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ అకున్ సబర్వాల్, ప్రభుత్వం నిర్ణయించుకున్న నేపథ్యంలో జిల్లాలో కూడా వందశాతం గుడుంబా నిర్మూలన చేస్తామని ఎక్సైజ్ అధికారులు ప్రకటించారు. జిల్లాలోనే గిరిజనులు అత్యధికంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నివసిస్తుంటారు. జహీరాబాద్, ఆందోల్, సంగారెడ్డి ప్రాంతాల్లో ఓ మోస్తరు ఉంటారు. ఈ కుటుంబాలన్నీ తండాల్లోనే నివసిస్తుంటాయి. ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి

- మిగతా 2లో▸

### జైలుకు పోయొచ్చిన..



"గుడుంబా తయారీని పూర్తిగా బంద్ జేసినం. కంది జైలుకు వెళ్లి వచ్చాను. నాకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. వారు హైదరాబాద్‌లో బతుకుతున్నారు. ప్రభుత్వం పునరావాసం కల్పిస్తే బతుకు దెరువుఉంటుంది.

– కడావత్ సోసిబాయి, వెంకనపల్లి తండా

సింగూరు ప్రాజెక్టులోకి నీటి వరద కొనసాగుతోంది. ఇప్పటివరకు ప్రాజెక్టులోకి వచ్చిన నీటితో 21.50 టీఎంసీలకు చేరింది. బుధవారం ఉదయం 6 గంటల వరకు ఎగువ ప్రాంతం నుంచి 3,115 క్యూసెక్యూల ఇన్‌ఫ్లో ఉందని ప్రాజెక్టు డిప్యూటీ ఇంజినీర్ బాలగణేశ్ తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 522.050 మీటర్ల నీటిమట్టం ఉంది. కాగా వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలతోపాటు ఎగువప్రాంతం నుంచి వచ్చిన వరదలతో 18 టీఎంసీలు ఉన్న నీరు ప్రస్తుతం 21.050 టీఎంసీలకు చేరింది. కేవలం వారం రోజుల్లో మూడు టీఎంసీల నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు నుంచి ఔట్‌ఫ్లో 275 క్యూసెక్కులు ఉంది.

- పుల్‌కల్(అందోల్)

## సింగూరుకు జల కళ..



ఫొటో: సాక్షి ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి

# మోదం.. ఖేదం..

▶మొదటిపేజీ తరువాయి

జీవిస్తుంటారు. కొన్ని కుటుంబాలు గుడుంబా తయారీపై ఆధారపడ్డాయి. తరతరాలుగా నాటుసారాను తయారు చేయడంతోపాటు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. తెలంగాణ నూతన రాష్ట్ర ఏర్పాటయ్యాక గుడుంబా తయారీపై ఉక్కుపాదం మోపడమే కాకుండా.. నిషేధం విధించింది. ఈ క్రమంలో ఎక్సైజ్ అధికారులు గుడుంబా తయారీ కేంద్రాలు, విక్రయదారులపై, ఇళ్లపై దాడులు పెంచారు. నాటుసారా రహిత జిల్లాగా తయారు చేయాలనే ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా తండాలపై ప్రత్యేక దృష్టి సారించడమే కాకుండా దాడులు పెంచారు. ఈ క్రమంలో గుడుంబా తయారీ నుంచి తప్పుకొని వేరే పనుల్లో నిమగ్నమయ్యారు. మరికొందరు మాత్రం దీన్నే వృత్తిగా మలచుకున్నారు. గుడుంబాపై నిషేధం కొనసాగుతున్నా.. అక్కడక్కడా విక్రయిస్తూ.. దాడుల్లో పలువురు పట్టుబడ్డారు. దీంతో వీరిపై కేసులు నమోదయ్యాయి. గుడుంబా తయారీదారులను తహసీల్దార్ల ఎదుట బైండోవర్లు చేశారు. బైండోవర్ అయిన నిందితులు తిరిగి గుడుంబా తయారీ, విక్రయాలు చేపడితే రూ.లక్ష వరకు జరిమానా విధించారు. గుడుంబాకు బానిసలుగా మారి ఎంతోమంది అర్ధంతరంగా తనువు చాలిస్తున్నారని, ప్రభుత్వం గుడుంబాపై కఠినంగా వ్యవహరించింది. గుడుంబాతో సదరు కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని, కుటుంబ పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబసభ్యులు భారంగా కాలం వెళ్లదీస్తున్నాయి. ఈ దుస్థితిని గమనించిన సర్కార్ గుడుంబా రహిత గ్రామాలు, తండాలను తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుంది. గిరిజనులు మళ్లీ గుడుంబా తయారీ చేపట్టకుడదన్న ఉద్దేశంతో గ్రామాలు, తండాలవారీగా ఎక్సైజ్ అధికారులు సభలు నిర్వహించారు. సర్పంచ్, వీఆర్‌ఓ, పంచాయతీ కార్యదర్శి, ఇతర గ్రామ పెద్దలను పిలిచి నాటుసారా తయారీకి దూరంగా ఉండాలని, కేసుల, జరిమానాల గూర్చి గుడుంబా తయారీ, విక్రయదారులకు వివరించారు. దీంతోపాటు ప్రభుత్వ అవకాశాలను సైతం వివరించారు. ఇప్పటికే గుడుంబా తయారీ కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చిన వారికి స్వయం ఉపాధి అవకాలల గురించి వివరించారు. గుడుంబా రహిత రాష్ట్రంగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఎక్కడా గుడుంబా లేకుండా ఉండేలా చర్యలు చేపట్టారు.



**ఉపాధి కోసం రూ.2 లక్షలు చెల్లింపు..**

కాగా గుడుంబా తయారీ, విక్రయాలను మానిన వారికి రూ.2 లక్షల వరకు ఉపాధి కోసం వెచ్చించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 179 మందిని ఎంపిక చేయగా.. ఇందులో 125 మందికి పునరావాసం కల్పించింది. ఒక్కొక్కరికి రూ.2 లక్షల వరకు చెల్లిస్తున్నారు. ఇది రుణంగా కాకుండా పూర్తి గ్రాంటు రూపంలో అందజేస్తున్నారు. 2015 జనవరి నుంచి 2016 సెప్టెంబర్ 30వతేదీ వరకు గుడుంబా తయారీలో కేసులు నమోదై, బైండోవర్లు అయిన వారికి పథకం వర్తింప జేస్తున్నారు. ఇలా ఈ మధ్యకాలంలో జిల్లా వ్యాపితంగా ఎస్టీలు 115, బీసీలు 46, ఎస్సీలు 18 మంది వరకు నిర్ధారించారు. ఇందులో 125 మందికి పునరావాసం కింద గెదెలు, ఆవులు, ఎడ్లు, కిరాణం, హోటల్ ఇలా వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ఉపాధి కల్పిస్తున్నారు. కలెక్టర్ చైర్మన్‌గా, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కన్వీనర్‌గా కమిటీ లబ్ధిదారుల ఎంపిక చేపట్టింది.

**ఇతరులకూ పథకంపై నజర్..**

కాగా నిర్ధారిత తేదీల్లోనే కాకుండా కేవలం గుడుంబా తయారీ, విక్రయాలపై ఆధారపడి ఉండి అంతకు ముందే మానివేసిన వారికి సైతం పునరావాసం పథకం వర్తించే విషయంలో వస్తున్న వినతులపై ఎక్సైజ్ ఉన్నతాధికారులు ఆలోచనలో పడ్డారు. వీరికి కూడా పునరావాసం పథకం వర్తింప జేస్తే గుడుంబా మటుమాయం అవుతుందని భావిస్తున్నారు. తాము ప్రభుత్వ సూచనలతో గుడుంబా తయారీ, విక్రయాలు మానినా తమకు పునరావాసం కల్పించాలని నిత్యం ఎక్సైజ్ కార్యాలయాల చుట్టూ బాధితులు తిరుగుతున్నారు. ఇలాంటి వారి దరఖాస్తులను కూడా స్వీకరించాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ అధికారులను ఆదేశించారు. ఇలా లెక్కిస్తే నారాయణఖేడ్, జహీరాబాద్, జోగిపేట, సంగారెడ్డి, పటాన్‌చెరు ఎక్సైజ్ స్టేషన్లు ఉన్నాయి. నారాయణఖేడ్, జహీరాబాద్, జోగిపేటల్లో గుడుంబా కేసులు 400 నుంచి 500 వరకు, పటాన్‌చెరు, సంగారెడ్డిల్లో 100 నుంచి 200 వరకు ఉండే అవకాశాలు ఉన్నాయని ఎక్సైజ్ అధికారులు భావిస్తున్నారు. కాగా బతుకు దెరువుకు ఎలాంటి ఆధారం లేని వారిని పునరావాస పథకం క్రింద ఎంపిక చేయాలనే ఆలోచన సైతం చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి నివేదించనున్నారు. పునరావాస లబ్ధిదారుల రుణాల పంపిణీ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు స్పందిస్తూ 'మీ సూచనలతో నిర్దేశిత తేదీ కంటే ముందే గుడుంబా మానిన వారికి కూడా ఎంపిక చేయొచ్చుకదా...! వారు కూడా నేర ప్రవృత్తికి దూరమై మంచి జీవితం గడిపేందుకు నిర్ణయించుకున్నారు కదా..!' అని పేర్కొన్నట్లు ఎక్సైజ్ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

**పునరావాసం కల్పించాలి..**



ప్రభుత్వం మాకూ పునరావాసం కల్పించాలి. అధికారుల సూచనలతో గుడుంబాను తయారీని మానివేశాం. కొందరికే పునరావాసం డబ్బులు ఇస్తున్నారు. మాకు కూడా ఇస్తే బతుకుదెరువు ఉంటుంది.

– భర్మాత్ చాంగిబాయి, వెంకన్‌పల్లి తండా

**వివరాలు తీసుకుంటున్నాం..**



గతంలో మానిన వారి వివరాలు కూడా సేకరించాలని ఎక్సైజ్ సీఐ, ఎస్ఐలకు సూచించాం. వీరి వివరాలను ప్రభుత్వానికి నివేదిస్తాం. ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ప్రభుత్వం వీరికి కూడా పునరావాసం కల్పించేందుకు నిర్ణయం తీసుకుంటే.. వారికీ అందజేస్తాం.

– చంద్రయ్యగౌడ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్

## అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాణిక్యం**

సదాశివపేట(సంగారెడ్డి): అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఏ.మాణిక్యం డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతోందని ఆరోపించారు. దళితులకు మూడు ఎకరాల వ్యవసాయ భూమి పంపిణీ గురించి ఊసెత్తడం లేదన్నారు, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను మాటలకే పరిమితం చేసిందన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో చాలా మంది డబుల్ బెడ్‌రూమ్ ళ్ల గురించి దరఖాస్తు చేసుకున్నా ఇప్పటి వరకు వాటి గురించి మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు, సంగారెడ్డి, సదాశివపేట పట్టణాల్లో గతంలో వందలాది మంది పేదలకు పట్టాలు ఇచ్చిన ఇంత వరకు పొజిషన్ చూపించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సర్వేల పేరుతో పేదలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. పట్టాలిచ్చిన లబ్ధిదారులకు స్థలాల పొజిషన్ చూపించాలని, లేనిపక్షంలో లబ్ధిదారులందరినీ ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి ప్రవీన్‌కుమార్, నాయకులు చంద్రయ్య, భూషణం, నాగేష్, రాజు, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

# గడువు మీరినా..!

▶మొదటిపేజీ తరువాయి

పత్తి, వరి, కంది, పెసర, మినుము, మొక్కజొన్న తదితర పంటలకు సంబంధించి రాబోయే నెలరోజుల్లో పంట రుణాలు ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. చెరుకు, మిర్చి వంటి వాణిజ్య పంటలు బీమా పథకం పరిధిలో లేనందున పంట రుణాలు ఇచ్చే వీలుంటుంది. అయితే జిల్లాలో వాణిజ్య పంటల సాగు విస్తీర్ణం నామమాత్రంగా ఉండడంతో పంట రుణ వితరణ లక్ష్యం అసాధ్యంగా కనిపిస్తోంది. రైతుల నుంచి ఎలాంటి పత్రాలు కోరకుండా ఆన్‌లైన్‌లో సరిచూసుకుని, పంట రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు కలెక్టర్ సూచిస్తూ వచ్చారు. కానీ చాలాచోట్ల పహాణీలు, నో డ్యూ సర్టిఫికెట్ల పేరిట బ్యాంకర్లు రైతులను బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటున్నారు.

**అయోమయంలో 10 వేల మంది..**

పంట రుణాల మాఫీ పథకానికి సంబంధించి జిల్లాలో 10,893 మంది రైతులకు రూ.44.45 కోట్ల మేర బ్యాంకుల్లో జమ కావాల్సి ఉంది. ఏపీజీవీబీ, డీసీసీబీ, కెనరా, బ్యాంక్ ఆఫ్ బరోడా, యూకో, అలహాబాద్ బ్యాంకుల్లో ఖాతాలు కలిగిన సంబంధిత రైతులకు కొత్తగా పంట రుణాలు ఇచ్చేందుకు ఆయా బ్యాంకర్లు నిరాకరిస్తున్నారు. ప్రభుత్వం నుంచి డబ్బులు విడుదలైతేనే కొత్త రుణాలు ఇస్తామని ఆరు బ్యాంకులు తెగేసి చెబుతున్నాయి. అటు అధికారులు మాత్రం రాష్ట్ర ఆర్థిక మంత్రి వద్ద రుణ మాఫీ ఫైలు పెండింగులో ఉందని చెబుతున్నారు. ఇదిలాఉంటే నాలుగు విడతల్లో పంట రుణాల మాఫీకి సంబంధించి ఎస్‌బీఐ ఖాతాలో కలిగిన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఇంకా రుణ విముక్తి లభించలేదు. నాలుగు విడతల్లో పంట రుణమాఫీ డబ్బులు విడుదల చేసిన ప్రభుత్వం.. వడ్డీ మాఫీ అంశం ఇంకా తేల్చడం లేదు.



ధర్నా చేస్తున్న రైతులు

దీంతో రుణమాఫీ పొందిన రైతుల వద్ద వడ్డీ డబ్బును మినహాయించుకున్న తర్వాతే బ్యాంకర్లు కొత్తగా రుణాలు ఇస్తున్నారు. కోటక్ మహీంద్ర, ఇండస్ ఇండ్, ఓరియంటల్, యూనియన్ బ్యాంకు, ఇండియన్ ఓవర్సీస్ తదితర బ్యాంకుల శాఖలు పంట రుణాల వితరణ పూర్తిగా గాలికి వదిలేశాయి.

**రుణ వితరణపై సమీక్షిస్తున్నాం..**

బ్యాంకర్లు పంట రుణ వితరణ లక్ష్యాన్ని చేరుకునేలా లేఖలు రాస్తున్నాం. జిల్లాలోని 26 మండలాలను ఎనిమిది క్లస్టర్లుగా విభజించి జాయింట్ లెవల్ బ్యాంకర్ల కమిటీ (జేఎల్‌బీసీ) సమావేశాల్లో సమీక్ష జరుపుతున్నాం. త్వరలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నాం. సెప్టెంబర్ రెండో వారంలో నిర్వహించనున్న ఈ సమావేశానికి జిల్లా ప్రజా ప్రతినిధులను కూడా ఆహ్వానించి.. రుణ వితరణపై సమీక్ష చేస్తాం.

– ఎస్.లక్ష్మీకాంతరావు, జిల్లా మేనేజర్, లీడ్ బ్యాంకు



# శిశుమందిరాల్లో ఇంగ్లిష్ మీడియంలో బోధన

**నారాయణఖేడ్:** మారుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యను అందించేందుకు సరస్వతీ శిశుమందిరాల ద్వారా కృషిచేస్తున్నామని సరస్వతీ విద్యాపీఠం దక్షిణ మధ్యక్షేత్ర సేవా ప్రముఖ్ కుందూరు విద్యాన్‌రెడ్డి తెలిపారు. నారాయణఖేడ్ సరస్వతీ శిశు మందిర్ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం విద్యావిధానంలో మార్పు వచ్చిందని, అందుకనుగుణంగా శిశుమందిరాలను కూడా ఆంగ్ల మాధ్యమంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రబంధకారిణి అధ్యక్షుడు మునిగాల మాణిక్‌ప్రభు, కార్యదర్శి డా.శివకుమార్, సమితి అధ్యక్షుడు దోండిరావు, బీఎంఎస్ రాష్ట్ర నాయకుడు రాఘవులు, విద్యాపీఠం ప్రతినిధి జ్ఞానేశ్వర్, ప్రబంధకారిణి బాధ్యులు వీరయ్య, వీరేశం, కృష్ణమూర్తి, మధుసూదన్‌రెడ్డి, ప్రధానాచార్యులు సంజీవరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కుందూరు విద్యాన్‌రెడ్డి

## అవస్థలు



తాత్కాలికంగా నిర్మించిన రోడ్డుపై లారీ ఇరుక్కుపోవడంతో 4 గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. నారాయణఖేడ్ మండలం తుర్కాపల్లి–ర్యాకల్ రహదారిపై తుర్కాపల్లి తండా శివారులో వంతెన కూలిపోవడంతో తాత్కాలిక రహదారి నిర్మించారు. బుధవారం ఉదయం ర్యాకల్ వైపు జేసీబీని తీసుకెళ్తున్న లారీ ఈ తాత్కాలిక మట్టి రోడ్డులో ఇరుక్కుపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. – నారాయణఖేడ్

## తనిఖీలు



మండల కేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్‌బంక్‌ను సిద్దిపేట జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి మహ్మద్ సుజాత్‌అలీ బుధవారం తనిఖీ చేశారు. బంక్‌లో మీటర్ రీడింగ్ సీల్‌తో పాటు పెట్రోల్, డీజిల్ నాణ్యతను పరిశీలించారు. అదేవిధంగా ఫైర్ సేఫ్టీ విధానంపై అప్రమత్తంగా ఉండాలని బంక్ యాజమాన్యానికి, సిబ్బందికి సూచించారు. ఆయన వెంట టెక్నీషియన్ మహేందర్ ఉన్నారు. –మద్దూరు(హుస్నాబాద్)

## చోరీలు




కొందరు దుండగులు సీజనల్ చోరీలు షురూ చేశారు. రోడ్డు పక్కన హరిత హారం మొక్కలకు ఏర్పాటుచేసిన ట్రీగార్డులను ఎత్తుకుపోయి అందినకాడికి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా అక్కన్నపేటలో 200, అంతకపేటలో 100, మీర్జాపూర్‌లో 30 ట్రీగార్డులు వరుసగా మాయం కావడంతో అధికారులు నిఘా పెట్టారు. ట్రీగార్డుల చోరీపై బుధవారం ఏపీఓ వేణుమాధవ్ హుస్నాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. – హుస్నాబాద్‌రూరల్

# చివరికి మృత్యు ఒడికి..

**పొలానికి వెళ్లిన రైతు.. విధులకు వెళ్తున్న ఉద్యోగి.. కంపెనీలో పనిచేస్తూ కార్మికుడు.. కుటుంబ కలహాలతో గృహిణి.. చివరకు మృత్యు ఒడికి చేరారు. నలుగురు సంఘటనా స్థలాల్లో.. ఒకరు చికిత్స పొందుతూ మృతిచెందారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో జరిగిన పలు సంఘటనల వివరాలు...**

## విద్యుదాఘాతంతో రైతు మృతి



మల్లయ్య మృతదేహం

**హవేళిఘణాపూర్(మెదక్):** విద్యుదాఘాతంతో ఓ రైతు మృతిచెందిన సంఘటన మండల పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు.. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన డాకి మల్లయ్య(65) మంగళవారం తన వ్యవసాయ పొలంలోని బోరుమోటార్‌ను ఆన్ చేసేందుకు వెళ్లాడు. స్టాటర్ బాక్సును తెరవడంతో కరెంట్ షాక్ తగిలింది. ఇది గమనించిన చుట్టుపక్కల రైతులు విద్యుత్తును నిలిపివేసి బాధితుడిని మెదక్ ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. మృతుడి భార్య పెంటమ్మ ఫిర్యాదు మేరకు హవేళిఘణాపూర్ ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మల్లయ్యకు భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.

## కుటుంబ కలహాలతో గృహిణి..

**జహీరాబాద్ టౌన్:** పట్టణంలోని శ్రీరాంమోహాలలో బుధవారం సాయంత్రం ఓ గృహిణి ఆత్మహత్య చేసుకుందని జహీరాబాద్ టౌన్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. సంధ్యారాణి(24) తన భర్త బాలుతో కలసి శ్రీరాం మోహాలలో అద్దె ఇంట్లో ఉంటున్నారు. భర్త ప్రైవేట్ ఉద్యోగి. ఆమెకు తల్లిదండ్రులు లేకపోవడంతో మేనమామలే వివాహం జరిపించారు. సంధ్యారాణి దంపతులకు ఏడాదిన్నర బాబు కూడా ఉన్నాడు. ఇదిలా ఉండగా, రెండు నెలలుగా కుటుంబ సభ్యుల నుంచి వేధింపులు ఎక్కువగా కావడంతో బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సంధ్యారాణి ఉరి వేసుకుంది. సంఘటనా స్థలాన్ని డీఎస్పీ నల్లమల రవి, ఎస్సై రాజశేఖర్ సందర్శించారు.



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ నల్లమల రవి

## చికిత్స పొందుతూ ప్రభుత్వ ఉద్యోగి..

**దుబ్బాకటౌన్:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రభుత్వ ఉద్యోగి బుధవారం మృతిచెంచారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు.. దుబ్బాకకు చెందిన చింతల రవి(40) సిద్దిపేట రెవెన్యూ శాఖలో ఉద్యోగి. నాలుగు రోజుల క్రితం సిద్దిపేటకు వెళ్తుండగా రంగధామ్‌పల్లి చౌరస్తాలో బైక్ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. మృతుడి కుటుంబానికి రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సంతాపాన్ని ప్రకటించారు.



## ఓ ప్రైవేటు కంపెనీలో కార్మికుడు...



**పటాన్‌చెరు:** జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామంలో ఉన్న ఓ ప్రైవేటు కంపెనీకి చెందిన యూనిట్–4లో విద్యుదాఘాతంతో ఓ కార్మికుడు మృతిచెందిన సంఘటన బుధవారం జరిగింది. పరిశ్రమ ఆవరణలోని ఐరన్‌బీమ్‌కు ఆనుకోవడంతో ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. పరిశ్రమలో పనిచేసే జోగిందర్ ప్రసాద్ గుప్తా కొంతకాలంగా ఓ ప్రైవేటు పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కాగా, బుధవారం ఉదయం 9.15 గంటలకు ఆవరణలో ఉన్న ఓ ఐరన్‌బీమ్‌కు ఆనుకోగా దాని నుంచి విద్యుత్తు రావడంతో తీవ్రంగా గాయపడ్డాడు. మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ 11 గంటలకు మృతి చెందాడు. మృతదేహాన్ని అతని అన్న రవీంద్ర ప్రసాద్ గుప్తాకు అప్పగించారు. మృతుడిది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘాజీపూర్ జిల్లా భవర్‌కోల్ తాలూక సుఖదేరా గ్రామమని, ప్రస్తుతం మేడ్చల్ జిల్లా దుండిగల్ తండాలో ఉంటున్నాడని పోలీసులు తెలిపారు. జోగిందర్ ప్రైవేటు పరిశ్రమలోని ఫ్యాబ్రికేషన్ సెక్షన్‌లో కొంతకాలంగా కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్నాడు.

## రోడ్డు ప్రమాదంలో ఉద్యోగి దుర్మరణం

**పటాన్‌చెరుటౌన్:** రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతిచెందిన సంఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి జరిగింది. ఎస్సై సందీప్ కథనం ప్రకారం.. ముత్తంగి గ్రామానికి చెందిన నల్లవల్లి మోహన్‌రెడ్డి(52) ఓ ప్రవేట్ కంపెనీలో ఉద్యోగి. మంగళవారం రాత్రి పోచారంలో జరిగిన ఓ శుభకార్యానికి భూపాల్‌రెడ్డితో పాటు మోహన్‌రెడ్డి వెళ్లారు. తిరిగి ఇంటికి వస్తుండగా పోచారం చౌరస్తా వద్ద ఓ గుర్తుతెలియని ద్విచక్రవాహనం వెనుక నుంచి ఢీకొట్టడంతో మరో బైక్‌పై కూర్చున్న మోహన్‌కు తీవ్రగాయాలయ్యాయి. బాధితుడిని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్టు డాక్టర్లు తెలిపారు. బైక్ నడుపుతున్న భూపాల్‌రెడ్డి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కేసు దర్యాప్తులో ఉంది.



## ప్రేమ వ్యవహారమే కారణమా?

- అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి
- ఏడాది క్రితం పెళ్లి.. రెండేళ్లుగా మరో యువతితో ప్రేమ
- కారణాలు అన్వేషిస్తున్న పోలీసులు



నారాయణనాయక్ మృతదేహం

**మనూరు(నారాయణఖేడ్):** అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతి చెందిన సంఘటన నాగల్‌గిద్ద మండల పరిధిలోని ఔదత్‌పూర్ తండాలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. ఔదత్‌పూర్ తండాకు చెందిన నారాయణనాయక్(26) అనుమానస్పద స్థితిలో చెట్టుకు ఉరివేసుకుని ఉండటంతో బుధవారం ఉదయం తండావాసులు గుర్తించారు. మృతుడికి ఏడాది క్రితం నారాయణఖేడ్ మండలం మాద్వార్ తండాకు చెందిన మీరాభాయితో వివాహం జరిగింది. ఇదిలా ఉండగా, స్థానిక తండాకు చెందిన ఓ అమ్మాయితో రెండేళ్లుగా ప్రేమ వ్యవహారం కొనసాగిస్తున్నాడు. ఈక్రమంలో సదరు అమ్మాయి మంగళవారం నాగల్‌గిద్ద పోలీసులను ఆశ్రయించగా.. ఎస్సై సందీప్ వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈక్రమంలో బుధవారం ఉదయం నారాయణనాయక్ ఉరివేసుకుని కనిపించడంతో తండాలో తీవ్ర ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికుల సమాచారం మేరకు ఖేడ్ సీఐ సైదానాయక్, ఎస్సై సందీప్ సంఘటనా స్థలానికి పరిశీలించారు. మృతుదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖేడ్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం సీఐ విలేకరులతో మాట్లాడుతూ.. పోలీసుల కౌన్సిలింగ్ ఇచ్చిన తర్వాత బుధవారం ఉదయం స్థానిక పెద్దల సమక్షంలో ఇరు కుటుంబ సభ్యులు పంచాయతీ నిర్వహించుకోవాలనుకున్నారని, అయితే అంతలోపే నారాయణనాయక్ మృతిచెందాడని చెప్పారు. జీవితంపై విరక్తితో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని తాము భావిస్తున్నామన్నారు.

## ఆ హాస్టల్‌కు తాళం

### రత్నపురి కళాశాలలో భయం భయం



హాస్టల్ గేటుకు తాళం

**హత్నూర(సంగారెడ్డి):** తోటి విద్యార్థి ఆత్మహత్య ఘటనను రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు మరచిపోలేకపోతున్నారు. హత్నూర మండలం తుర్కలఖానపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న సహస్ర(17) ఆదివారం రాత్రి హాస్టల్ గదిలో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. మృతురాలి తండ్రి రాజశేఖర్ ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ తరుణంలో కాలేజీలో చదువుతున్న 150 మంది విద్యార్థుల్లో 78 మంది బాలికలు.. సహస్ర ఆత్మహత్యపై తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. దీంతో విద్యార్థులు స్వగ్రామాలకు వెళ్లిపోవడంతో బుధవారం హాస్టల్‌కు తాళం వేశారు. ఆదివారం వరకు కళాశాల, హాస్టల్‌కు యాజమాన్యం సెలవులు ప్రకటించింటి.

## వాతావరణం

రానున్న 24 గంటల్లో సౌరాష్ట్ర, కచ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర పశ్చిమ బెంగాల్, పశ్చిమ తీర ప్రాంతాల్లో మధ్యస్థం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో మిగిలిన ప్రాంతాల్లో, జార్ఖండ్, బిహార్, ఉత్తర ప్రదేశ్ పర్వతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో, ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణా, పంజాబ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయి.

### సంగారెడ్డి వాతావరణం

గరిష్టం కనిష్టం
31.0°/23.0°

### జాతీయం

| నగరం | గరిష్ట | కనిష్ట |
|---|---|---|
| ఢిల్లీ | 35.5 | 27.6 |
| కోల్‌కతా | 35.2 | 26.0 |
| బెంగళూరు | 28.5 | 31.1 |
| ముంబై | 30.5 | 23.1 |
| చెన్నై | 36.1 | 25.5 |

### పట్టణ వాతావరణం

| పట్టణం/జిల్లా | గరిష్ట/కనిష్ట | పట్టణం/జిల్లా | గరిష్ట/కనిష్ట |
|---|---|---|---|
| నెల్లూరు | 36.8/27.0 | కాకినాడ | 33.8/24.0 |
| ఒంగోలు | 36.6/26.0 | ఖమ్మం | 33.0/20.0 |
| చిత్తూరు | 36.5/26.0 | విశాఖపట్నం | 32.7/24.6 |
| తిరుపతి | 36.5/26.0 | శ్రీకాకుళం | 32.6/26.5 |
| అనంతపురం | 35.0/25.0 | విజయనగరం | 32.6/26.5 |
| విజయవాడ | 35.0/24.6 | నల్లగొండ | 32.6/24.0 |
| కడప | 34.8/26.0 | ఆదిలాబాద్ | 32.6/21.0 |
| గుంటూరు | 34.8/24.0 | హైదరాబాద్ | 32.0/22.3 |
| కర్నూలు | 34.6/25.0 | రంగారెడ్డి | 32.0/22.3 |
| కరీంనగర్ | 34.2/25.2 | నిజామాబాద్ | 31.9/24.0 |
| ఏలూరు | 34.0/25.6 | మెదక్ | 31.7/21.6 |
| రాజమండ్రి | 34.0/25.6 | వరంగల్ | 31.6/24.5 |
| తాడేపల్లిగూడెం | 34.0/25.6 | మహబూబ్‌నగర్ | 31.4/23.0 |

## బుల్లితెర


www.sakshi.com

### సాక్షి TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

### టీవీలో ఈరోజు సినిమాలు




**జెమిని మూవీస్**
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతీ వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు




**మూవీస్ నౌ**
ఉ.08.20 స్పిసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ





**హెచ్‌బీవో**
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐపీ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్




**సోనీ పిక్స్**
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



**మా మూవీస్**
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



**జీ సినిమా**
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

## తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

**సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :**


**గదుల వివరాలు:**

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

**సేవలు**

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి

**గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ**



## కొమురవెల్లి ఆలయ సమాచారం

**కొమురవెల్లి(సిద్దిపేట):** కొమురవెల్లిలోని మల్లికార్జునస్వామి ఆలయంలో బుధవారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. స్వామివారిని ఆలయ ముఖ మండపం నుంచి అర్థ మండపం ద్వారా భక్తులు దర్శించుకున్నారు.

**నిత్య పూజలు:**
ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామివారి మేలుకొలుపు(ఒగ్గు ప్రార్థన), ఉ.4:30 నుంచి 5 వరకు సుప్రభాతం, ఉ.5 నుంచి ఉ.6 వరకు స్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట(రుద్రాభిషేకం), మ.12కు మహానివేదన(ద్వార బంధనం), ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం, రాత్రి 7:30 స్వామివారికి నిత్యాభిషేకం, రాత్రి 8:30కు ద్వార బంధనం.

**ఆర్జిత సేవలు:**
ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహన పూజలు, ఉ.10:30 నుంచి స్వామివారి నిత్య కల్యాణం, రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన(పవళింపు సేవ).

**ఆలయంలో గురువారం గదుల సమాచారం:**
రూ.300 గదులు 87 ఖాళీగా ఉన్నాయి.
రూ.600 గదులు 31 ఖాళీగా ఉన్నాయి.
దేవస్థాన కార్యాలయ ఫోన్: 08710–226201.
రామకృష్ణారావు, ఆలయ ఈఓ, ఫోన్:94910 00652.
ఎం.పోచయ్య, గదుల విచారణ ఇన్‌చార్జి,
ఫోన్: 95537 83488.






Padi-Panta

# అవగాహనే పంటకు రక్షణ

- పత్తి, సోయాబీన్ పంటలకు సస్యరక్షణ చర్యలు అవసరం
- జిల్లా వ్యవసాయాధికారి శ్రావణ్‌కుమార్

**జగదేవ్‌పూర్ (గజ్వేల్):** ప్రస్తుతం పత్తి, సోయాబీన్ పంటలను రసం పీల్చే పురుగు, కాండం తొలిచే పురుగు విపరీతంగా నాశనం చేస్తోంది. అవగాహన లేమితో రైతులు అనేక మందులు పిచికారీ చేస్తుండటంతో పురుగు చావడం లేదు. ఈక్రమంలో పత్తి, సోయాబీన్ పంటల్లో కాండం పీల్చే పురుగు, రసం పీల్చే పురుగుల నివారణకు తీసుకోవాలిస్న జాగ్రత్తలు, సూచనలను జిల్లా వ్యవసాయాధికారి శ్రావణ్‌కుమార్ తెలిపారు.



సోయాబీన్ కాయను ఆశించిన పురుగు

**పత్తిలో రసం పీల్చే పురుగు నివారణ:**

- నత్రజని ఎరువులను సరైన మోతాదులో సకాలంలో వేయాలి. లేకుంటే పురుగు ఉధృతి ఎక్కువ అవుతుంది.
- రసం పీల్చే పురుగు నివారణకు తొలిదశలో విచ్చలవిడిగా రసాయన మందులను పిచికారీ చేయకుండా.. కాండానికి మందు పూసే పద్ధతిని పాటించాలి.
- కాండానికి మందు పూత మూడుసార్లు అంటే 30–45 రోజుల్లో మోనో క్రోటోపాస్, నీరు 1:4 నిష్పత్తిలో, 60 రోజుల వయస్సులో ఇమిడా క్లోప్రిడ్, నీరు 1:20 నిష్పత్తిలో పూయాలి.

**తెల్లదోమ నివారణ:**

- ఈ దోమ నివారణకు మందుల పిచికారీతో పాటు మార్కెట్‌లో లభించే పసుపు రంగు జిగురు పూసిన అట్టలు(ఎల్లోస్టిక్ ట్రాప్స్) ఎకరానికి పది చొప్పున అమర్చితే.. తెల్లదోమలు జిగురుకు అతుక్కొని చనిపోతాయి.
- వయ్యారిభామ, తుత్తుర బెండలాంటి కలుపు మొక్కలు చేను చుట్టూ లేకుండా చూసుకోవాలి.
- ఒకే గ్రూపునకు చెందిన పురుగు మందులను వెంటవెంటనే పిచికారీ చేయకుండా.. వేర్వేరు గ్రూపులకు సంబంధించిన పురుగు మందులను పిచికారీ చేయాలి.



శ్రావణ్‌కుమార్

**సోయాచిక్కుడులో ఆకు ముడత, ఆకుగూడు పురుగు నివారణ:**

ఈ పురుగు ఆకుల అంచులను లేదా ఆకులపై గూడు కట్టుకుని పత్రిహరితాన్ని గీకి తింటాయి. దీని నివారణకు ఎసిఫేట్ 1:5 గ్రాములు లేదా క్వినాల్‌పాస్ 2 మిల్లీ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

**కాండం తొలిచే ఈగ నివారణ:**

- విత్తన సోయా చిక్కుడులో కాండం తొలిచే ఈగ ఆలస్యంగా ఆశించి నష్టపరుస్తుంది. ఈ పురుగు తల్లి పురుగుల చేత ఆకులపై చిన్నగుంటలు చేసి గుడ్లు పెడతాయి. గుడ్ల నుంచి వెలువడిన లార్వాలు ఆ కాండంలోకి చేరి తినడం వల్ల మొక్కల వడిలి.. పూర్తిగా ఎండిపోతాయి.
- దీని నివారణకు ఎసిఫేట్ 1:5 గ్రాములు లేదా క్లోరీపైరీఫాస్ 2:5 మిల్లీ లీటర్, డైక్లోరోవాస్ ఒక మిల్లీ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఈగ ఉధృతి ఎక్కువగా ఉంటే ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3జీ గులికలు 5 కిలోలు వేయాలి.

# పండ్ల మొక్కల పంపిణీ

**సిద్దిపేటరూరల్:** సిద్దిపేట మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో హరితహారంలో భాగంగా ఎంపీపీ ఎర్ర యాదగిరి పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ కాలుష్యం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. హరితహారంలో భాగంగా గతంలో ముదిరాజులకు సీతాఫల మొక్కలు, గీత కార్మికులకు ఈత,తాటి మొక్కలను పంపిణీ చేయడంతో పాటు ట్రీగార్డులు అందించామని చెప్పారు. అనంతరం ఎంపీడీఓ సమ్మిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికి ఎక్కువ మొత్తంలో మొక్కలు పంపిణీ చేశామన్నారు. పాడి గేదెల కోసం షెడ్లు నిర్మించుకునేవారికి, వారం రోజుల్లో నిధులు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గ్యార వజ్రవ్వ, ఎంపీటీసీ దండు రాజు, సర్పంచ్ పెద్ది ఎల్లవ్వ, టీఆర్ఎస్ నాయకులు గ్యార యాదగిరి, పెద్ది భిక్షపతి, వార్డు మెంబర్ తిరుపతిరెడ్డి, ఎఫ్ఎ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.


## చికెన్ (సుగుణ)

| స్కిన్ | స్కిన్‌లెస్ |
|---|---|
| 130 | 150 |

## భవిష్యం

**మేషం:** పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

**వృషభం:** శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



**మిథునం:** చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

**కర్కాటకం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

**సింహం:** పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

**కన్య:** కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

**తుల:** పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

**వృశ్చికం:** కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

**ధనుస్సు:** చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

**మకరం:** శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

**కుంభం:** పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

**మీనం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..
సంగారెడ్డి టౌన్: 9985489901,
సంగారెడ్డి రూరల్ 7702108156
సంగారెడ్డి అర్బన్: 9573701997
సంగారెడ్డి జోన్: 8501925249
సదాశిపేట:9705347294
సదాశిపేట రూరల్: 9346469540
కొండాపూర్: 9989326068
హత్నూర: 9966910336
సంగారెడ్డి క్రైం 9493537021









సదాశివపేట మండల పరిధిలోని పెద్దాపూర్ రోడ్డు నుంచి కొండాపూర్, తొగరుపల్లి గ్రామాలకు వెళ్లే చౌరస్తా వద్ద రోడ్డు గుంతలు పడి, వాటిలో వర్షపునీరు నిలవడంతో వాహనదారులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై పడిన గుంతలను పూడ్చాలని వాహనదారులు, బాటసారులు కోరుతున్నారు.

### వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

**మా ఫోన్ నంబర్ : 8501925249**

# శిథిలావస్థలో గ్రంథాలయం

సదాశివపేట రూరల్(సంగారెడ్డి)

దాదాపు 32 సంవత్సరాల క్రితం నిర్మించిన సదాశివపేట గ్రంథాలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. దీంతో వర్షం పడితే చాలు తడిసిముద్దవుతుంది. పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సదాశివపేట శాఖ గ్రంథాలయ భవనాన్ని అప్పటి ఎమ్మెల్యే పి.రామచంద్రారెడ్డి 1986లో ప్రారంభించారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా, గ్రంథాలయం విషయాన్ని మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు. గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరి, పురాతన భవనంలో కొనసాగుతున్న అడిగే నాథుడే కరువయ్యారు.



శిథిలావస్థకు చేరిన గ్రంథాలయం



వర్షానికి లోపల తడిసిన గోడలు

**తడుస్తున్న పుస్తకాలు**

భవనం లోపలకి వర్షంనీరు చేరడంతో పుస్తకాలు సైతం తడిసిపోతున్నాయి. రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గేటు గోడ కూలిపోయింది. గ్రంథాలయంలో 1096 మంది సభ్యులు ఉండగా వారికీ అవసరమైన 16,119 రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. అనేక సార్లు పాఠకులు, నిరుద్యోగ యువకులు పలుమార్లు ప్రజాప్రతినిధులు,ూఅధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకునే వారు కరువయ్యారు.

**కుర్చీలు కూడా లేవు..**

గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవు. మూత్రశాలలు, తాగునీరు లేక పాఠకులు పడుతున్న బాధలు వర్ణణాతీతం. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి గ్రంథాలయ భవనాన్ని నూతన భవనంగా మార్చేలా కృషి చేయాలనీ పాఠకులు, ప్రజలు కోరుతున్నారు.

### నూతన భవనాన్ని నిర్మించాలి



ప్రస్తుతం గ్రంథాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. అధికారులు వెంటనే స్పందించి నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించాలి. వర్షం పడితే కనీసం పేపర్ చదవలేని పరిస్థితి ఉంది.

– పురం శివ, పాఠకుడు

### మౌలిక సౌకర్యాలు లేవు



గ్రంథాలయంలో కనీస సౌకర్యాలు కల్పించాలి. మూత్రశాలలు, తాగునీరు లేకపోవడంతో పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠకులు పడుతున్న ఇబ్బందులను అధికారులు ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి.

–ప్రభాకర్ ,పాఠకుడు

### అధికారుల దృష్టికి తీసుకెళ్లాం



గ్రంథాలయం శిథిలావస్థకు చేరిన విషయాన్ని ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళాం. వర్షం కురిస్తే భవనం తడుస్తుంది. దీంతో పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే జేసీ సందర్శించి, వివరాలను సేకరించారు.

–తారాసింగ్,లైబ్రేరియన్

## న్యూస్ బాక్స్

### ఇన్సూరెన్స్ చెక్కు పంపిణీ

**సదాశివపేట రూరల్(సంగారెడ్డి):** మండల పరిధిలోని సిద్ధాపూరుకు చెందిన ఎరుకల నాగన్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో రూ. 1.5 లక్షల పాలసీ తీసుకోని గత కొన్ని నెలల్ల క్రితం సదాశివపేటలోని ప్రమాదవశాత్తు మరణించాడు. దింతో నామినిగా ఉన్న అయన భార్య మంగమ్మకు రూ.3లక్షల ఇన్సూరెన్స్ చెక్కును కంపెనీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రాము బుధవారం ఆరూర్ గ్రామంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంపెనీ డెవలప్ మెంట్ ఆఫీసర్ నాయబ్ గౌడ్, సదాశివపేట బ్రాంచ్ మేనేజర్ పద్మారావు, సునీత, నారాయణ తదితరులున్నారు.

### సీపీఎస్ రద్దుకు పీఆర్ ఉద్యోగుల మద్దతు

**సంగారెడ్డి అర్బన్:** సీపీఎస్ విధానాన్ని రద్దు చెయాలని సెప్టెంబర్ 1న సమూహిక సెలవుల్లో పాల్గొని మద్దతు ఇస్తామని పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుర్యకాంత్, కె.వేణుగోపాల్‌లు ప్రకటనలో తెలిపారు.

### మహాసభను జయప్రదం చేయాలి

**కొండాపూర్(సంగారెడ్డి):** సెప్టెంబర్ 3న నారాయణఖేడ్‌లో నిర్వహించే మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఆసంఘం నాయకులు గంగామణి ఒక ప్రకటనలో కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాన్ని, గుడ్లకు అదనంగా బడ్జెట్ పెంచాలని, అవసరమైన గ్యాస్‌ను సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కనీస వేతనంగా రూ.18 వేలు ఇవ్వాలని , గ్రామాలలో మధ్యాహ్న భోజన కార్మికులపై జరుగుతున్న రాజకీయ వేధింపులు ఆపాలన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

# సమస్యలను పరిష్కరిస్తాం

## మున్సిపల్ చైర్ పర్సన్ పట్నం విజయలక్ష్మి

**సదాశివపేట(సంగారెడ్డి):** మున్సిపల్ పరిధిలోని అధ్వానస్థితిలో ఉన్న రోడ్లను సీసీ రోడ్లుగా నిర్మించడంతో పాటు రోడ్లపై నీరు నిలువకుండా మురుగునీటి సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ పట్నం విజయలక్ష్మి అన్నారు. బుధవారం మున్సిపల్ సర్వసభ్య సమావేశ నిర్వహించారు. పలువరు కౌన్సిలర్లు, మాట్లాడుతూ రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారిందని వివరించారు. పిట్టలకేరిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఎందుకు చేపట్టడం లేదని కొందరు అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ కాంట్రాక్టు, ప్యానల్ కమిటీల సభ్యులను ఏన్నుకునేందుకు ఈ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. సభ్యులు తమతమ అభిప్రాయలను తెలుపుతూ కాంట్రాక్టు, ప్యానల్ కమిటీల సభ్యులను ఎన్నుకోవాలని చైర్ పర్సన్ సభ్యులకు సూచించారు. 7గురు సభ్యులుగల కాంట్రాక్టు కమిటీ సభ్యులుగా పి. విశ్వనాథం 20వ వార్డు, ఎస్.కే కలీం 14వ వార్డు, ఉల్లిగడ్డ ఛాయ 22 వార్డు, వాజీద్ 11వ వార్డు, ఖుద్దుస్ ఖురేషి 2వ వార్డు, నల్ల జయరాములుగౌడ్ 6వ వార్డు, నల్ల శివలక్ష్మి 16వ వార్డు సభ్యుల ఎన్నిక ఏకగ్రీవమైంది. అదే విధంగా 7గురు సభ్యులుగల మున్సిపల్ ప్యానల్ కమిటీ సభ్యులు చింత గోపాల్ 5వ వార్డు, బలరామ్ మేఘన 8వ వార్డు, ఎన్. శ్రీనివాస్ 12వ వార్డు, తుమ్మలపల్లి అనురాధ 13వ వార్డు, ఎ. అనంతమ్మ 15వ వార్డు, జంగిలి భిక్షపతి 23వ వార్డు, వోదేల మాణిక్‌రావు 18వ వార్డు కౌన్సిలర్లను ఎన్నుకున్నారు. ఎన్నుకోబడిన కాంట్రాక్టు, ప్యానల్ కమిటీల సభ్యుల కాలపరిమితి ఒక సంవత్సరం ఉంటుందని కమిషనర్ తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్ పర్సన్ పట్నం విజయలక్ష్మి

## లోకల్ వాయిస్

### ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి



**సదాశివపేట(సంగారెడ్డి):** పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రమౌతోంది. ప్రధానంగా శాస్త్రీరోడ్, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా, సిద్దాపూర్‌గొని, ఎస్‌బీఐ బ్యాంకు వద్ద ట్రాఫిక్ సమస్యలతో వాహనదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుమీద ద్విచక్ర వాహనాలు పెట్టడం, కార్లు జీపుల వల్ల రాకపోకల వల్ల ట్రాఫిక్‌జామ్ అవుతోంది. పోలీసులు చర్యలు తీసుకోవాలి.

–హరిప్రసాద్‌గౌడ్

## టీకాలు వేసే కార్యక్రమం పరిశీలన


టీకాలు వేసే కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న చిరాగ్

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం మండలం బొల్లారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది బుధవారం విద్యార్థులకు రుబెల్లా, మీజిల్స్ టీకాలను వేసే కార్యక్రమం నిర్వహించారు. టీకాలు వేసే కార్యక్రమాన్ని డబ్ల్యూహెచ్‌ఓ సభ్యులు, రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ చిరాగ్ పరిశీలించారు. జిన్నారం మండలంలోని అన్ని గ్రామాల్లో టీకాలను వేసే కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ఆసుపత్రి వైద్యురాలు శ్రీవాణి వివరించారు. పాఠశాలలవారీగా విద్యార్థులకు వైద్య సిబ్బంది టీకాలు వేయడం అభినందనీయమని చిరాగ్ అన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీవాణి, సుజాత, శ్యామల, పరమేశ్వర్లు, హెచ్‌ఎం మాణిక్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దొడ్డుబియ్యంతో అన్నం



దొడ్డుబియ్యం అన్నం తింటున్నామని పేర్కొంటున్న విద్యార్థులు

మనూరు(నారాయణఖేడ్): మండల పరిధిలోని పుల్‌కుర్తి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు దొడ్డుబియ్యం అన్నం వడ్డిస్తున్నారని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. పాఠశాలకు సన్న బియ్యం అందిస్తున్నా వాటిని వండటంలేదని అన్నారు. కొన్ని రోజులుగా పాఠశాలలో ఇదే తంతు కొనసాగుతోందని ఆరోపించారు. ఈ విషయాన్ని హెచ్‌ఎం గోవింద్‌నాయక్ వద్ద ప్రస్తావించగా తాము మాత్రం సన్నబియ్యం మాత్రమే అందిస్తున్నామని అన్నారు. సన్న బియ్యం వండితే అన్నం దొడ్డుగా అవుతోందన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు సైతం గతంలో విన్నవించామన్నారు. పాఠశాలలో అన్నం వండటంలో ఎలాంటి అవకతవకలు లేవన్నారు.

## దళిత సర్పంచ్ భర్తపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నారాయణఖేడ్: దళిత సర్పంచ్ భర్తపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొటారి నర్సింహులు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కంగ్టి మండలం బోర్గి గ్రామ సర్పంచ్ భర్త సంజీవ్‌పై దాడికి పాల్పడ్డారన్నారు. గ్రామానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరైందన్నారు. సర్పంచ్‌ను ఆహ్వానించకుండా, ప్రొటోకాల్ పాటించకుండా సీసీరోడ్డు పనులను ప్రారంభించారన్నారు. దీన్ని ప్రశ్నించిన సర్పంచ్ భర్తపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. సమావేశంలో అర్జున్, సాయిలు పాల్గొన్నారు.

# కులవృత్తులకు ప్రభుత్వ ప్రోత్సాహం

### రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్


మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

పుల్‌కల్(అందోల్): కులవృత్తులను ప్రోత్సహించేందుకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని సింగూర్ ప్రాజెక్టులో చేప పిల్లలను వదిలారు. లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీనివాస్‌యాదవ్ మట్లాడుతూ గత ప్రభుత్వం మత్స్యశాఖకు బడ్జెట్‌లో కేవలం రూ.5 కోట్లు కేటాయించిదని, టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాన్ని రూ.వెయ్యి కోట్లకు పెంచిందన్నారు. తెలంగాణలోని అన్ని చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో చేప పిల్లలను వదులుతున్నామని అన్నారు. 70 కోట్ల చేప పిల్లలను పంపిణీ చేయాలని కేసీఆర్ ఆదేశించారని, ప్రతి జిల్లాలకు అడిగిన మేరకు చేప పిల్లలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. × గ్రామస్థాయిలో చేప పిల్లలను పరిశీలించాలి. అవి నాణ్యతగా ఉంటేనే తీసుకోవాలి. లేని పక్షంలో వెనక్కి పంపించాల్సిన బాధ్యత సర్పంచ్‌లదే అని తెలిపారు. చేప పిల్లల లెక్కలు చూసేందుకు ప్రత్యేకంగా తూకం మిషన్లు ఇచ్చామన్నారు. ముదిరాజ్‌లు, గంగాపుత్రులు సొసైటీల ఏర్పాటులో కొన్ని సమస్యలు వస్తున్నాయని, మరో రెండు నెలల్లో జిల్లాకు ఒక సొసైటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ గొర్రెల పెంపకం, మత్స్య సహకార సంఘాల్లో సభ్యులుగా చేరాలని సూచించారు. కుల వృత్తులపై ఆధారపడిన వారు బాగుంటేనే వారి పిల్లలను చదివిస్తారని తెలిపారు. ప్రత్యేకంగా మొబైల్ మార్కెట్లను ఏర్పాటు చేశామన్నారు. మత్స్యకారులకు సబ్సిడీపై వాహనాలను ఇస్తామన్నారు. జీపులు, మోపెడ్ వాహనాలను సబ్సిడీపై ఇస్తామన్నారు. మూడు నెలల్లో ప్రతి గ్రామంలో కొత్త సొసైటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చేప పిల్లలను ఎక్కడైనా విక్రయించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. సింగూర్‌లో పట్టిన చేపలను జోగిపేట, సంగారెడ్డి, హైదరాబాద్, ఇతర రాష్ట్రాల్లో విక్రయించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు. రైతులను ఆదుకునేందుకు ఎకరాకు పెట్టుబడి కింద రూ.4 వేలు ఇస్తామన్నారు. కల్యాణలక్ష్మి కింద ఒక్కొక్కరికి రూ.71,116 ఇస్తున్నామని, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలను ప్రధానమంత్రి మోదీ అభినందిస్తే కాంగ్రెస్ నాయకులు విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే బాబూమోహన్ మాట్లాడుతూ గతంలో చేప పిల్లలను కొనేవారన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందన్నారు. గొర్రెలు, చేపపిల్లల పంపిణీలో దళారులు వస్తే వారిని తరిమికొట్టాలని సూచించారు. కార్యక్రమంలో మత్స్య శాఖ కమిషనర్ సువర్ణ, డీఎఫ్‌ఓ సుజాత జేడీ రాథోడ్, జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు, సంగారెడ్డి ఆర్‌డీఓ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బకాయి వేతనాలు చెల్లించాలి


ఆసుపత్రి ఎదుట ధర్నా చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

సంగారెడ్డి టౌన్: జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల నాలుగు నెలల బకాయి వేతనాలను చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆసుపత్రి ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ కార్మికులకు ఈఎస్‌ఐ, పీఎఫ్ వంటి చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. నాలుగు నెలలుగా వేతనాలు లేక చాలా అవస్థలు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకుంటుందని మండిపడ్డారు. వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని, ఈఎస్‌ఐ, పీఎఫ్ వంటి చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఆసుపత్రి ఆర్‌ఎంఓ సంగారెడ్డితో చర్చలు జరిపారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని ఆర్‌ఎంఓ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు యాదవరెడ్డి, మహబూబ్, నాగరాజు,శోభ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్‌ను రద్దు చేయాలి

### టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజారెడ్డి


హెచ్‌ఎంకు వినతిపత్రం అందజేస్తున్న రాజారెడ్డి, ఉపాధ్యాయులు

జిన్నారం(పటాన్‌చెరు): ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సీపీఎస్‌ను రద్దు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం గుమ్మడిదల ప్రభుత్వ పాఠశాలలో సీపీఎస్‌ను రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ ఒకటో తారీఖున సామూహిక సెలవులు పెడుతున్నట్లు హెచ్‌ఎంకు ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి సీపీఎస్‌తో ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్ట వాటిల్లుతోందన్నారు. సంగారెడ్డిలో చేపట్టనున్న భారీ ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హామీని అమలు చేయడంలో మోదీ సర్కారు విఫలం


### సీపీఎం జిల్లా కార్యదర్శి బీరం మల్లేశం


సమావేశంలో మాట్లాడుతున్న బీరం మల్లేశం

కొండాపూర్(సంగారెడ్డి): నిరుద్యోగులకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయడంలో మోదీ సర్కారు విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి బీరం మల్లేశం అన్నారు. బుధవారం సంగారెడ్డిలో కేంద్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రదర్శన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లపూర్తయినా కనీస వేతనాల కోసం పోరాటం చేయాల్సిన దుస్థితి రావడం సిగ్గు చేటన్నారు. కేంద్రంలోని మోదీ సర్కారు పేదలు, సామాన్యుల కనీస అవసరాలు కూడా తీర్చడం లేదన్నారు. దేశంలో రోజూ ఏదో ఓ చోట దళితులపై గోరక్ష దళాలు దాడులకు పాల్పడుతున్నాయన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకుని దళితులకు రక్షణ కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క రూపాయి నల్లధనం వెలికితీయలేదన్నారు. బడా బాబులు బ్యాంకుల నుంచి తీసుకున్న వేలాది కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేశారన్నారు. ప్రపంచీకరణ, నయా సరళీకరణ ఆర్థిక విధానాలతో ధరలు విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. కార్మికులను, పేదలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వీటికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. దేశంలో సీపీఐ(ఎం), వామపక్ష శక్తులు సరళీకృత ఆర్థిక విధానాలపై రాజీలేని పోరాటాలు చేస్తున్నాయన్నారు. కేరళ, త్రిపుర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న వామపక్ష ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం సమర్థవంతమైన పాలన సాగిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. తెలంగాణలో ప్రజల జీవితాల్లో వెలుగు, బంగారు తెలంగాణ అంటూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం భూస్వాముల పాలన కొనసాగిస్తోందన్నారు. నిరంకుశ విధానాలను అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యుడు జయరాజు, జిల్లా కమిటీ సభ్యులు యాదవరెడ్డి, నర్సింలు, నాయకులు ఖాజ, మహబూబ్‌ఖాన్, కృష్ణ,రాజయ్య, రాంచందర్, బాల్‌రాజ్, పద్మమ్మ, సుల్తాన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


> ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో కేవలం తొమ్మిది నెలల్లోనే పూర్తిచేసిన భక్తరామదాసు ప్రాజెక్టు సైతం పాలేరు రిజర్వాయర్‌పై నిర్మించిందే. దీన్ని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా నాలుగు మండలాల పరిధిలోని 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది.

**పాలేరు నిండాలంటే కావాల్సిన నీరు: 0.7 టీఎంసీలు**




# పాలేరు.. పరవళ్లు

**ఖమ్మం జిల్లాలోని 16 మండలాల పరిధి ఆయకట్టుకు జీవం**



ఖమ్మం జిల్లా నుంచి వాకెపల్లి హన్మంతరెడ్డి :

పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఖమ్మం జిల్లాలోని 16 మండలాల ప్రజలకు జీవనాధారం. మత్స్యసంపదకు నెలవు. నాగార్జునసాగర్ ఎడమ కాలువను పాలేరుతోనే అనుసంధానం చేశారు. జిల్లాలో సాగర్ రెండో జోన్ ఇక్కడి నుంచే ప్రారంభమవుతుంది. ఖమ్మం నగర ప్రజలతోపాటు వందలాది గ్రామాల ప్రజల దాహార్తిని పాలేరు రిజర్వాయర్ తీరుస్తున్నది.

## లక్షలాది ఎకరాలకు సాగునీరు




పాలేరు రిజర్వాయర్ నుంచి ఎడమ కాలువ ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. జిల్లాలో 16 మండలాల్లో 80 కిలోమీటర్ల మేర కాలువను నిర్మించారు. దీని ఆయకట్టు పరిధిలో 2.80 లక్షల ఎకరాల్లో వరి, మరో 3 లక్షల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగవుతున్నాయి. పాలేరు పాతకాలువ ద్వారా కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో వరి, చెరకు పంటలకు నీరిస్తున్నారు.

## గేట్లు ప్రత్యేకం



ఇక రిజర్వాయర్‌కు ఏర్పాటు చేసిన గేట్లు ప్రత్యేకం. రిజర్వాయర్ నిండితే దానికి ఎటువంటి ప్రమాదం లేకుండా వాటంతట అవే పడిపోయేలా ఫాలింగ్ గేట్లు అమర్చారు.

**కొన్నాళ్లుగా కష్టాలు:** సాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌కు కొన్నేళ్లుగా సాగర్ జలాలు సకాలంలో చేరకపోవడంతో జిల్లాలోని సాగర్ ఆయకట్టు రైతాంగం ఇబ్బంది పడుతోంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగర్ పూర్తిస్థాయిలో నిండక పాలేరుకు నీళ్లు రావడం లేదు. దీంతో రబీకి క్రాప్ హాలీడే ప్రకటించిన సందర్భాలున్నాయి.






**గాడి మే గంజాయ్..**

- ఒడిశా నుంచి తెలుగు రాష్ట్రాలకు రవాణా
- రైళ్లలో నిరంతర తరలింపు
- రవాణాకు ప్రొఫెషనల్స్‌ను వినియోగిస్తున్న వైనం
- వరుస పట్టివేతలు.. నార్కొటిక్స్ విభాగం ఆరా!



కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి తరలిస్తూ వరంగల్ జీఆర్‌పీకి పట్టుబడిన ఒడిశాకు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు

> భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్లే కోణార్క్, సంబల్‌పూర్, నాగావళి, లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు నిత్యం ప్రయాణిస్తున్నారు. సాధారణ ప్రయాణికుల తరహాలో రైళ్లలో ఎక్కుతూ ట్రావెల్ బ్యాగుల్లో కేజీల కొద్దీ గంజాయిని తరలిస్తున్నారు. ఒక్క ట్రిప్పు గంజాయి సరఫరా చేస్తే రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు ట్రాన్స్‌పోర్టర్లకు గంజాయి వ్యాపారులు ఇస్తున్నారు. దీంతో ఒడిశాలో ఈ తరహా ట్రాన్స్‌పోర్టర్లు ఎక్కువయ్యారు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన వస్తుండడంతో వరంగల్ నగరానికి చెందిన కొందరు కూడా ట్రాన్స్‌పోర్టర్ అవతారం ఎత్తారు.

# గంజాయ్ ఎక్స్‌ప్రెస్..

*ఇటీవల తెలంగాణ సర్కార్ గంజాయి, డ్రగ్స్ అక్రమ వ్యాపారంపై కన్నెర్ర చేయడంతో రైళ్లలో గంజాయి రవాణా చేస్తున్న వారు వరుసగా అరెస్టు అవుతున్నారు.*



వరంగల్ నుంచి అలువాల సదాశివుడు:

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం జోరుగా సాగుతోంది. హైదరాబాద్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ద్వితీయ శ్రేణి పట్టణాలకు సైతం గంజాయి, డ్రగ్స్ వంటివి ఈజీగా చేరిపోతున్నాయి. ఇప్పటికే వేల సంఖ్యలో యువత మత్తుకు బానిస కావడంతో అక్రమార్కులు వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నారు. అయితే ముఖ్యంగా ఒడిశా నుంచి నిత్యం వందల కేజీల గంజాయి తెలుగు రాష్ట్రాలకు చేరిపోతున్నట్టు ఇటీవల పట్టివేతలను చూస్తే తెలుస్తోంది. ఒడిశా రాష్ట్రంతోపాటు, ఆంధ్రప్రదేశ్ విశాఖ ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో పండించిన గంజాయి పంటను శుద్ధి చేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ముంబైలకు తరలిస్తున్నారు. ఒడిశా నుంచి విశాఖపట్నం, విజయవాడ, కాజీపేట మీదుగా వచ్చే రైళ్లలో గంజాయి రవాణా నిత్యకృత్యమైంది.

**పెరుగుతున్న పట్టివేతలు:** జనవరి నుంచి ఇప్పటివరకు 14 కేసులు నమోదవగా 386 కిలోల గంజాయి పట్టుపడింది. జూలైలో నాలుగు కేసుల్లో వంద కిలోలకుపైగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడుతున్నందున ఈ మార్గం గుండా సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న రైళ్లలో తనిఖీలు నిర్వహిస్తే మేలు.

## ఏసీ బోగీల్లోనూ..

గంజాయి రవాణా చేసే ట్రాన్స్‌పోర్టర్లు మొదట్లో జనరల్ బోగీల్లో ఎక్కువగా ప్రయాణించే వారు. జీఆర్‌పీ తనిఖీల్లోనూ జనరల్ బోగీల్లోనే గంజాయి ఆనవాళ్లు కనిపించేవి. కానీ గత కొద్ది రోజులుగా స్లీపర్‌క్లాస్, ఏసీ తరగతుల్లోనూ గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతుండటంతో రైల్వే వర్గాలు కలవరపడుతున్నాయి. తప్పని పరిస్థితిలో అన్ని బోగీల్లోనూ క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.

## 'కోణార్క్ 'లో నిత్యం!

వరంగల్‌కు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లను విచారించడం ద్వారా రవాణా తీరుతెన్నులు వెలుగుచూశాయి. ఉత్తర, దక్షిణ భారతదేశానికి సెంటర్ పాయింట్‌గా కాజీపేట రైల్వే సబ్ డివిజన్ ఉంది. ఒడిశా, ఏపీ, తమిళనాడు రాష్ట్రాల మీదుగా నార్త్ ఇండియాకు వెళ్లే రైళ్లు ఈ మార్గం ద్వారానే వెళ్లాలి. దీంతో ఈ మార్గాన్నే గంజాయి స్మగ్లర్లు ఎన్నుకొని సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. ఈ మార్గంలో ఒడిశా నుంచి విజయవాడ, వరంగల్, హైదరాబాద్ మీదుగా ముంబై వెళ్లే రైళ్లలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఒక్కటే ప్రతీరోజు ప్రయాణిస్తుంది. మిగిలిన రైళ్లు వీక్లీ, బైవీక్లీగా ఉన్నాయి. దీంతో స్మగ్లర్లు గంజాయి రవాణాకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను అధికంగా ఉపయోగించుకుంటున్నారు.

## కుటుంబ సభ్యులుగా నటిస్తూ..



విశాఖపట్నం- విజయవాడ- కాజీపేట- బల్లార్షా రైల్వే మార్గం గంజాయి అక్రమ రవాణాకు కారిడార్‌గా మారింది. సాధారణ ప్రయాణికుల మాదిరిగా రైలెక్కి బ్యాగుల్లో గంజాయి సరఫరా చేస్తున్నారు. తరలించాల్సిన గంజాయి ఎక్కువగా ఉంటే స్త్రీ, పురుషులు కుటుంబ సభ్యుల్లా నటిస్తూ నాలుగైదు బ్యాగుల్లో తరలిస్తున్నారు. గంజాయి రవాణా వ్యవస్థీకృతం కావడంతో జీఆర్‌పీ సిబ్బంది విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఫలితంగా కోణార్క్‌లో నిత్యం ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతున్నారు.

**గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు ఉపయోగిస్తున్న రైళ్లు : కోణార్క్, లోకమాన్య తిలక్, సంబల్‌పూర్, నాగావళి ఎక్స్‌ప్రెస్ రైళ్లు..**

# బురుజుకు బూజు!

## శిథిలావస్థల్లో ఏళ్ల నాటి నిర్మాణాలు
## చరిత్రను కాపాడాలని ప్రజల విజ్ఞప్తి


గుమ్మడిదల గ్రామంలో ఇళ్ల మధ్య ప్రమాదకరంగా ఉన్న బురుజు

### చరిత్రను కాపాడాలి



శిథిలావస్థలో ఉన్న బురుజులకు పురావస్తు శాఖ మరమ్మతులు చేయించాలి. నాటి కట్టడాల ప్రాముఖ్యతను భావితరాలకు, ప్రస్తుత ప్రజలకు వివరించే కార్యక్రమాలను చేపట్టాలి. లేదంటే చరిత్రపై చాలామందికి కనీస అవగాహన కూడా లేకుండా పోయే ప్రమాదం ఉంది.
– రామకృష్ణ, యువజన సంఘాల సమితి మండల అధ్యక్షుడు, జిన్నారం

***చారిత్రక కట్టడాలు, ఆనవాళ్లు సజీవంగా ఉంటేనే.. చరిత్ర గురించి భవిష్యత్తు తరాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. అయితే, ప్రభుత్వాలు, అధికారుల నిర్లక్ష్యం వల్ల అనేక పురాతన నిర్మాణాలు కనుమరుగవుతున్నాయి.***


జంగంపేటలోని బురుజు


నల్లవల్లి గ్రామంలో భారీ రాతి బురుజు

**జిన్నారం(పటాన్‌చెరు):** 17వ శతాబ్దంలో అసఫ్‌జాహీలు తెలంగాణ ప్రాంతాన్ని పాలించినట్టు చరిత్ర చెబుతోంది. ఈక్రమంలో అటవీ శాతం ఎక్కువగా ఉన్న తమ ప్రాంతంపై ఇతర రాజ్యాలు దండెత్తకుండా ఉండేందుకు అతిపెద్ద రాతి కట్టడాలు నిర్మించారు. సైనికులు ఈ కట్టడాలపై ఉండి.. గస్తీ కాస్తుండేవారు. కాగా, అంతటి ఘనమైన చరిత్ర కలిగిన బురుజులు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. జిన్నారం మండలంలోని జంగంపేట, జిన్నారం, రాళ్లకత్వతో పాటు గుమ్మడిదల మండలంలోని కొత్తపల్లి, నల్లవల్లి తదితర గ్రామాల్లో సుమారు 20 రాతి బురుజులు ఉన్నాయి. ఇవి సుమారు 100 మీటర్ల నుంచి 500 మీటర్ల ఎత్తు వరకు ఉంటాయి. ప్రస్తుతం ఈ బురుజులపై చెట్లు పెరిగిపోవడంతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారుతున్నాయి. పాములు, ఇతర విషపు కీటకాలు రాతి కట్టడాలపై కనిపిస్తుండటంతో ప్రజలు అటువైపు వెళ్లాడానికి భయపడుతున్నారు. అంతే కాకుండా బురుజుల పక్కనే ఉన్న ఇళ్లపై కట్టడాల రాళ్లు పడుతున్నాయి. చరిత్రకు సాక్ష్యంగా నిలిచే ఇలాంటి కట్టడాలను ప్రభుత్వం పరిరక్షించాలని, శిథిలావస్థకు చేరుకున్న నిర్మాణాలకు పూర్వవైభవం తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

### విష పురుగులకు అడ్డా

మా గ్రామంలో అతిపెద్ద రాతి కట్టడం ఉంది. ఎళ్ల క్రితం ఈ భవంతిలో రాజులు నివసిస్తుండేవారని గ్రామ పెద్దలు చెబుతుంటారు. ప్రస్తుతం ఈ కట్టడాల్లో విష పురుగులు కనిపిస్తున్నాయి. వాటిని బాగుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.
– మధు, నల్లవల్లి

## చీకటి వెలుగులు



**ఆధునిక యుగంలో ఎన్ని మార్పులు వస్తున్నా.. నమ్ముకున్న వృత్తిలోనే సంతృప్తి ఉంటుందనడానికి ఈ వ్యాపారి ఉదాహరణ. మహారాష్ట్రకు చెందిన మహ్మద్ అఖిల్ కామారెడ్డిలో ఉంటూ.. 40 ఏళ్లుగా నూనె దీపాలు విక్రయిస్తున్నారు. రోజూ వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ వీటిని అమ్ముకుంటున్నారు. లాభసాటిగా లేకున్నా.. నమ్ముకున్న వృత్తితో తన కుటుంబాన్ని పోషించుకుంటున్నానని ఆయన చెప్పారు.**
– స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సిద్దిపేట


మహ్మద్ అఖిల్ తయారు చేసిన లాంతర్

# బజ్జీ మే సవాల్

**బజ్జీతో ప్రతి ఒక్కరికీ రుచికరమైన అనుబంధం**
**రోజుకు ఒక్కసారైనా జిహ్వ చాపల్యాన్ని తీర్చుకోవాల్సిందే**
**శుభకార్యాల మెనూలోనూ చెరగని స్థానం**
**టేక్మాల్ మండలంలో నిత్యం వేలల్లో వ్యాపారం**

**టేక్మాల్(మెదక్):** సలసల కాగే నూనెలో అప్పుడే వేసిన బజ్జీ వాసనకు ఫిదా కానివారుండరు. వేడివేడి బజ్జీలపై కొంచం మిరపపొడి.. కాస్త నిమ్మరసం.. అలాగే పక్కన ఉల్లిగడ్డ పెట్టుకొని తింటుంటే ఆహా అనాల్సిందే. కాబట్టే రెండు అక్షరాల బజ్జీ మనిషితో రుచికరమైన బంధాన్ని ఏర్పరుచుకుంది. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్.. తిరిగి రాత్రి భోజనం... ఇలా ఏ సమయంలోనైనా ఒక్కసారి బజ్జీ రుచి చూడాలని ప్రతి ఒక్కరూ అనుకుంటారు. ఏ శుభకార్యం జరిగినా.. వంటల మెనూలోనూ దీనికి ప్రత్యేక స్థానం ఉంటుంది. టేక్మాల్ మండలంలో ఉన్న 18 గ్రామ పంచాయతీల్లో దాదాపు 30 కుటుంబాలు.. తోపుడు బండ్లు, బజ్జీ సెంటర్ల ద్వారా ఉపాధి పొందుతున్నారు.

### బజ్జీల్లో రకాలు

బజ్జీలలో అనేక రకాలు ఉన్నాయి. మిర్చీ బజ్జీ, ఉల్లి బజ్జీ, ఎగ్ బజ్జీ, ఎగ్‌బోండా, వంకాయ బజ్జీ, ఆలూ బజ్జీ, పొట్లకాయ బజ్జీ, కాకర బజ్జీ, క్యాబేజీ బజ్జీ, మసాల బజ్జీ, తమలపాకు బజ్జీ, అరటి కాయ బజ్జీ. వీటిలో మిర్చి బజ్జీకి ప్రత్యేక స్థానం ఉంది.

### నాణ్యమైన ముడి సరుకు

నాణ్యమైన ముడి సరుకుతో తయారుచేసే బజ్జీ అంటే ప్రతి ఒక్కరూ ఇష్టపడతారు. శనగపిండి, అందులో కొంచం కారం, వాము, కొద్దిగా తినే సోడా కలిపి.. పచ్చిమిర్చిని మధ్యకు కట్ చేసి ముందుగా తయారుచేసుకున్న మిశ్రమంలో ముంచి.. బాగా కాగిన నూనెలో వేయిస్తే మంచి రంగుతో పాటు కరకరలాగే బజ్జీ తయారవుతుంది.

### ప్రతి సీజన్‌లోనూ ఫుల్ బిజీ

బజ్జీకి ప్రత్యేకంగా సీజన్ అంటూ ఏమీ లేదు. ఏ కాలంలో అయినా ఈ వ్యాపారానికి గిరాకీ ఉంటుంది. అయితే, వర్షాకాలం, చలికాలంలో వేడి వేడి బజ్జీలకు ఆదరణ ఎక్కువగా ఉంటుంది.

### ఎక్కువగా తింటే హానికరం

బజ్జీలు తింటే పెద్ద ప్రమాదం ఏమీ ఉండదని, కానీ అతిగా తినడం వల్ల పలు అనారోగ్య సమస్యలు వస్తాయని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా రెండు లేక మూడు బజ్జీలు తినడం వల్ల సమస్య ఉండదని, అదే పనిగా ఆరగిస్తే మాత్రం గ్యాస్, అసిడిటీ, కడుపునొప్పి, అల్సర్ తదితర సమస్యలు వస్తాయని చెబుతున్నారు.

### వేలల్లో వ్యాపారం

ఒక్క టేక్మాల్ మండలంలోనే బజ్జీల వ్యాపారం నిత్యం వేలల్లో కొనసాగుతోంది. కాగా, ఈ వ్యాపారాన్ని ప్రారంభించడానికి లక్షల పెట్టుబడి అవసరం లేదు. దీంతో అనేక మంది ఈ బిజినెస్‌పై మక్కువ చూపుతున్నారు. చదువుకున్నవారు సైతం బజ్జీల వ్యాపారాన్ని కొనసాగించడం గమనార్హం. అయితే, శనగపప్పు, మంచినూనెతో పాటు ఇతర సరుకుల ధరలు పెరిగినప్పుడు మాత్రం వ్యాపారులు కొంత ఇబ్బంది పడుతున్నారు.




బజ్జీలు వేస్తున్న సాయిబాబా

### రుచిగా ఉంటేనే గిరాకీ



చాలా ఎళ్లుగా బజ్జీల వ్యాపారం ఉంది. రుచికరంగా ఉంటేనే ఈ బిజినెస్‌కు ఆదరణ ఉంటుంది. ప్రజలు కూడా తినడానికి ఆసక్తి చూపిస్తారు. ఈ వ్యాపారం ఎంతో మందికి జీవనోపాధి అయ్యింది. చదువుకున్న వాళ్లు కూడా ఈ వ్యాపారం చేస్తున్నారు.
– సురేశ్, బజ్జీ సెంటర్ నిర్వాహకుడు, టేక్మాల్.

### కొన్ని సెంటర్లలో మాత్రమే..



బజ్జీలు వేసేటప్పుడు మంచి వాసన వస్తుంది. అయితే, కొన్ని సెంటర్లలో మాత్రమే బజ్జీలు రుచిగా ఉంటాయి. మధ్యాహ్నం, రాత్రిళ్లు అన్నంతో పాటు బజ్జీ ఉండాల్సిందే. లేకుండా ముద్ద దిగదు. అంతగా అలవాటైంది. – కిశోర్, టేక్మాల్.

### స్నేహితులతో కలిసి..



సాయంత్రం అయ్యిందంటే ఫ్రెండ్స్‌తో కలిసి టీ తాగడానికి బయటకు వెళ్తుంటా. ముందుగా మిర్చీ బజ్జీలు తిని ఆపై చాయ్ తాగుతాం. రెగ్యులర్‌గా ఒకే సెంటర్‌కు వెళ్తుంటాం. టేక్మాల్‌లో చాలా బజ్జీల బండ్లు ఉన్నా.. కొన్నిచోట్ల బాగుంటాయి.
– హీరాలాల్, ఉపాధ్యాయుడు, టేక్మాల్





### తెలంగాణ సంస్కృతికి జీవం పోస్తా...

ఎంపీఏ పీజీ ఎంట్రెన్స్‌లో రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ రావడం ఆనందగా ఉంది. నాలోని కళను గుర్తించి ప్రోత్సమించిన స్పందన యూత్ సభ్యులకు నా కృతజ్ఞతలు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించడానికి స్పందన యూత్ ఎంతో దోహదం చేసింది. కళారంగంపై మరింత అధ్యయం చేయాలని ఉంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఊపిరి పోసేలా కృషి చేస్తా.
– ధర్మారం కుమార్, కళాకారుడు, మిరుదొడ్డి


జిల్లా యువజనోత్సవాల్లో డప్పుల దరువుకు నాయకుడిగా..

**పల్లె జానపదాలకు అతనో కేరాఫ్**
**జాతీయస్థాయిలో బహుమతులు అందుకున్న కుమార్**
**ఎంపీఏ పీజీ ఎంట్రెన్స్‌లో రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంక్**

# కుమార.. జానపదం

***పల్లె పదాలకు జానపదాల అల్లికలు వేయడంతో పాటు పాటలకు రాగమవుతాడు. డప్పుచప్పుళ్ల నడుమ.. కాలి గజ్జెల సవ్వడులతో పాటలను రక్తి కట్టిస్తాడు. మొత్తంగా జానపదాలకు నూతన ఒరవడిగా నిలుస్తూ.. ప్రతిభ చాటుతున్నాడు ధర్మారం కుమార్.***

**మిరుదొడ్డి(దుబ్బాక):** మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన ధర్మారం రుక్కవ్వ, చిన్న పోచయ్య దంపతుల కుమారుడు కుమార్. పల్లె పదాల అల్లికలతో పాటలు పాడుతూ, ఆ పాటలకు దప్పుల నాదాలనిస్తూ, కాలి గజ్జెలతో జానపదాలకు ఊపిరి పోస్తున్న కుమార్ ఖ్యాతి ఉమ్మడి జిల్లా సరిహద్దులు దాటి.. జాతీయ స్థాయికి చేరింది. ఇలా ఎన్నో సాంస్కృతిక ప్రదర్శనలిచ్చి బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు అందుకున్నాడు.


జిల్లాస్థాయి అవార్డులో కళాప్రదర్శన

### 'స్పందన' స్ఫూర్తి...

☛మండల కేంద్రమైన మిరుదొడ్డిలో సాంస్కృతిక, సామాజిక, క్రీడారంగాలకు సంబంధించి జాతీయ స్థాయిలో సేవలందిస్తున్న స్పందన యూత్ క్లబ్‌లో 2004లో సభ్యత్వం పొందిన కుమార్.. అంచలంచలుగా ఎదిగి.. మంచి కళాకారుడిగా పేరు సంపాదించాడు. తొగుట మండలం రెసిడెన్సియల్ స్కూల్‌లో టెన్త్.. ఇంటర్, డిగ్రీ సిద్దిపేటలో పూర్తి చేశాడు. కుటుంబ పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో పార్ట్ టైం జాబ్ చేస్తూనే కరీంనగర్‌లోని రీసో కాలేజ్ ఆఫ్ టీచర్స్ ఎడ్యుకేషన్‌లో డీఎడ్ పూర్తి చేశాడు.

☛2004లో హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని నందమూరి తారక రామారావు ఆడిటోరియంలో కళాంజలి విజ్ఞాన పీఠం నిర్వహించిన అంతర జిల్లాల సాంస్కృతిక కళా ప్రదర్శనలో కుమార్ చేసిన గోండు గుస్సాడి నృత్యానికి బహుమతి అందుకున్నాడు.

☛2005లో సంగారెడ్డిలో నిర్వహించిన జిల్లా యూత్ ఫెస్టివల్‌లో డప్పుల దరువు, గోండు ట్రైబల్ డాన్స్‌లు ప్రదర్శించి రాష్ట్రస్థాయి యువజన వారోత్సవాలకు ఎంపికయ్యాడు. ఉమ్మడి రాష్ట్రంలో వరంగల్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో గోండు ట్రైబల్ డాన్స్ బృందంలో పాల్గొని బహుమతి అందుకున్నాడు.

☛వరుసగా ఉమ్మడి జిల్లా యువజనోవత్సవాల్లో ఎంపికై 2006/07/08/09/10 సంవత్సరాల్లో హైదరాబాద్, రంగారెడ్డి, ఖమ్మం, నిజామాబాద్, మెదక్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో పాల్గొని జిల్లాకు పేరు తీసుకొచ్చాడు.

☛ 2008లో విశాఖపట్నంలో నిర్వహించిన వైజాగ్ కళోత్సవంలో పాల్గొని తెలంగాణ బోనాల జాతర కళాప్రదర్శనల ద్వారా కళాప్రియులను ఆకట్టుకున్నాడు.


ఎన్‌వైకే జిల్లా కో-ఆర్డినేటర్ వెంకటేశం నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న కుమార్

### జాతీయ స్థాయిలో...

జాతీయ స్థాయిలోనూ కుమార్ తన జానపద ఆట, పాటలతో ప్రతిభ కనబరిచి ఎన్నో బహుమతులు కైవసం చేసుకున్నాడు. 2007లో ఢిల్లీలోని తెలంగాణ భవన్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆడిటోరియంలో తెలుగు అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ పల్లె జాతర కార్యక్రమంలో పాల్గొన్నాడు. స్పందన యూత్, సిద్దిపేట నెహ్రూ యువ కేంద్రం సహకారంతో బిహార్‌లోని పాట్నా, తమిళనాడులోని డూండి, కర్ణాటకలోని మంగుళూరు, మహారాష్ట్రలోని సింధు దుర్గ్, అహ్మద్‌నగర్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన జాతీయ శిబిరాల్లో పాల్గొని తెలంగాణ సాంస్కృతిక, సామాజిక సేవలు అందించి ప్రసంశలు అందుకున్నాడు.

### సామాజిక సేవల్లో...

స్పందన యూత్‌లో కీలకపాత్ర పోషిస్తున్న ధర్మారం కుమార్.. 2010లో యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత పలు సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నాడు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న మూఢాచారాలను రూపుమాపడానికి తన కళారూపాల ద్వారా ప్రజల్లో అవగాహన కలిగిస్తున్నాడు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల దరికి చేరేందుకు సంఘం సభ్యుల ద్వారా కృషి చేస్తున్నాడు.

### మాస్టర్ ఆఫ్ ఫోక్ ఆర్ట్స్ ఎంట్రెన్స్‌లో...

కళలపై పట్టు సాధించాలన్న తపనతో ఈ ఏడాది హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించిన ఎంపీఏ పీజీ(మాస్టర్ ఆఫ్ ఫోక్ ఆర్ట్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్) ఎంట్రెన్స్‌లో రాష్ట్ర స్థాయిలోనే ఫస్ట్ ర్యాంకు సాధించి.. తనలోని కళను చాటుకున్నాడు.

### గర్వంగా ఉంది...



స్పందన యూత్ ప్రతినిధిగా ఉన్న ధర్మారం కుమార్ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించిన ఎంపీఏ పీజీ ఎంట్రెన్స్‌లో రాష్ట్ర స్థాయిలోనే ఫస్ట్ ర్యాంకు సాధించడం మా యూత్‌కు గర్వంగా ఉంది. కుమార్ వద్ద జానపద కళల్లో శిక్షణ పొందుతున్న కళాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో పాల్గొని బహుమతులు పొందుతున్నారు. ఆయన మా జిల్లావాడు కావడం మాకు గర్వంగా ఉంది.
– దశరథం, స్పందన యూత్ క్లబ్ అధ్యక్షుడు, మిరుదొడ్డి.

## పీఎంజీ దిశపై ప్రజలకు అవగాహన కల్పించాలి



అవగాహన కల్పిస్తున్న జిల్లా మేనేజర్ శివప్రసాద్

**నారాయణఖేడ్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంజీ దిశ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీ–వ్యాలెట్‌లపై మీసేవా కేంద్రాల నిర్వాహకులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ డిస్ట్రిక్ జిల్లా మేనేజర్ శివ ప్రసాద్ సూచించారు. నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని మీసేవా కేంద్రాల నిర్వాహకులతో బుధవారం నారాయణఖేడ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీ–వ్యాలెట్ ద్వారా ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ వ్యాలెట్ ద్వారా బ్యాంకు లావాదేవీలు, కరెంటు ఇతర డిజిటల్ సేవలు పొందవచ్చన్నారు. ఈ వ్యాలెట్ ద్వారా చెల్లింపులు జరిపితే ఎలాంటి పన్నులు ఉండవన్నారు. కేంద్ర ప్రభుత్వం డిజిటల్ విద్యను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు చేరువ చేసేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఆయా పథకాలపై విధిగా కేంద్రాల నిర్వాహకులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో నారాయణఖేడ్, మనూరు, కంగ్టి, కల్హేర్ కేంద్రాల నిర్వాహకులు పండరిరెడ్డి, యూసుఫ్, సంతోష్, ఖైజర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సాగుపై దాడులు



కల్హేర్: గంజాయి మొక్కలు పెకిలిస్తున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

**కల్హేర్(నారాయణఖేడ్):** గంజాయి సాగుపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం దాడులు చేసిన సంఘటన బుధవారం కల్హేర్‌లో జరిగింది. మండల కేంద్రంలోని హనుమాన్ మందిరం వద్ద గుర్తుతెలియని వ్యక్తులు గంజాయి మొక్కలు పెంచుతున్నారని సమాచారం అందడంతో జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రజిత ఆధ్వర్యంలో దాడులు చేశారు. కొన్ని మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామ శివారులోని ఓ వ్యవసాయ క్షేత్రంలో సాగవుతున్న గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. కేసులు నమోదు చేశామని సీఐ రజిత చెప్పారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## 'రాయిపాడ్' చోరీ నిందితుడు రిమాండ్

**పుల్‌కల్(అందోల్):** మండల పరిధిలోని రాయిపాడ్‌లో గత నెల 24వ తేదీన జరిగిన చోరీలో ప్రధాన నిందితుడిని బుధవారం పోలీసులు అరెస్టు చేసి.. 5 తులాల బంగారంతో పాటు రూ.5 వేల నగదు రికవరీ చేశారు. ఈ మేరకు ఎస్సై సత్యనారాయణ విలేకరులతో మాట్లాడారు. గత నెల 24న రాయిపాడ్‌కు చెందిన మ్యాతరి లక్ష్మయ్య ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి బంగారంతో పాటు నగదు అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈక్రమంలో ఇల్టం గంగాధర్‌ను అదుపులోకి తీసుకోని విచారణ చేయగా చోరీ చేసినట్టు ఒప్పుకున్నాడు. నిందితుడిని బుధవారం జోగిపేట కోర్టుకు రిమాండ్ చేసినట్టు ఎస్సై చెప్పారు.

# పల్లెతల్లికి పట్నం కళ

▶మొదటిపేజీ తరువాయి

ప్రజలకు ఉపాధిని చూపించి ఆర్థిక ప్రగతికి పునాదులు వేసేందుకు కేంద్ర ప్రభుత్వం 'రూర్బన్ మిషన్'కు రూపకల్పన చేసింది. ఇందుకు తగిన నిధులు అందజేస్తూ గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని ఆవిష్కరించబోతోంది. ఈ అరుదైన అదృష్టం ఉమ్మడి జి ల్లాలోని మూడు మండలాల తలుపులు తట్టింది. మెదక్ జిల్లాలో పాపన్నపేట, సంగారెడ్డి జిల్లాలో నారాయణఖేడ్, సిద్ధిపేట జిల్లాలో గజ్వేల్ మండలాలను ఈ పథకానికి ఎంపిక చేశారు. మూడేళ్ల ప్రణాళికగా కొనసాగే ఈ మిషన్ ద్వారా విడతల వారీగా రూ.32 కోట్లు విడుదల కానున్నాయి. ఒకప్పుడు కళకళలాడిన పల్లెలకు ఇప్పుడు కనీస వసతులు కరువై, బతుకు బరువై జనాలు పట్నం బాట పడుతున్నారు. దీంతో పల్లెలు కళ తప్పుతున్నాయి. చేజారుతున్న పరిస్థితిని చక్కదిద్దేందుకు కేంద్రం నడుం బిగించింది. శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతీయ రూర్బన్ మిషన్ పేరుతో ప ల్లెల్లో ఆర్థిక, భౌతిక, సామాజిక అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసింది. గ్రామాల స్వరూపం దెబ్బతినకుండా మూడేళ్లలో మూడు వందల క్లస్టర్ల ను (సమూహాలు) అభివృద్ధి చేయనున్నారు. ఒక్కో క్లస్టర్ కింద సుమారు 25వేల నుంచి 50వేల జనాభా ఉంటుంది.



రూర్బన్ మిషన్‌పై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ రాంబాబు

### క్లస్టర్‌కు రూ.32 కోట్లు

కలెక్టర్ల ప్రతిపాదనల ఆధారంగా పాపన్నపేట, నారాయణఖేడ్, గజ్వేల్ క్లస్టర్లు ఈ పథకం కింద ఎంపికయ్యాయి. వీటి అభివృద్ధికి మూడేళ్ల వ్యవ ధిలో మండలానికి రూ.32కోట్ల చొప్పున విడుదల చేస్తారు. మొదటి విడత కింద ఇప్పటికే రూ.9కోట్లు విడుదలయ్యాయి. క్రిటికల్ గ్యాప్ ఫండింగ్ కింద మంజూరు చేసే ఈ నిధులను..ఇప్పటికే నిధులు సరిపోక ఆపివేసిన పనులకు, మరింత అభివృద్ధి చేయాలనుకున్న పనులకు, వివిధ శాఖల నుంచి టై అప్‌గా ఇచ్చే నిధులు జోడించి వినియోగించుకోవచ్చు. ఇందుకోసం గ్రామాలలో 32 అంశాలపై సర్వే నిర్వహిస్తారు. సెప్టెంబర్ 9లోగా సర్వే నిర్వహించి 18లోగా పనులను గుర్తిస్తారు. అనంతరం అంచనాలను తయారు చేయించి ప్రతిపాదనలను కలెక్టర్లకు పంపుతారు. అక్కడి నుంచి పనులు మంజూరవుతాయి.

### 14 అంశాలకు ప్రధానం

తాగునీరు తప్ప 14 అంశాలకు ఈ పథకం కింద ప్రాధాన్యం ఇస్తున్నారు. వ్యవసాయాభివృద్ధి, విద్య, వర్మీకల్చర్, పశుగణాభివృద్ధి, డెయిరీ, మత్స్య, ఉద్యానవనం, గోదాములు, గిడ్డంగులు, దవాఖానల ఆధునికీకరణ, సంచార వాహనం, సంపూర్ణ పారిశుద్ధ్యం, తడి, పొడి, ఘన చెత్త నిర్వహణ, లెడ్‌బల్బుల వినియోగం, డ్రైనేజి, వ్యక్తిగత మరుగుదొడ్లు, సౌరశక్తి వినియోగం, డిజిటల్ అక్షరాస్యత, మహాప్రస్థానాల నిర్మాణం, ఇంటర్నెట్ వినియోగం సేవలు, నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పన తదితర అంశాలను ఈ పథకం కింద అభివృద్ధి చేసే అవకాశం ఉంది.

### భారతీహోళికేరికి.. పాపన్నపేట జయహో

సంస్థానాధీశుల కోటగా పేరుగాంచిన పాపన్నపేట మండలానికి పూర్వవైభవం రాబోతోంది. కలెక్టర్ భారతీహోళి కేరి చొరవతో మండలం రూర్బ న్ మిషన్‌కు ఎంపిక కావడంతో ఇక్కడి ప్రజాప్రతినిధులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా తమ మండల సమస్యలు తీరుతాయని, పట్టణ సౌకర్యాలు లభిస్తాయని ఆనందపడుతున్నారు. బుధవారం పాపన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీ డీఓ రాంబాబు రూర్బన్ మిషన్‌పై అవగాహన కల్పించారు.

# సీపీఎస్ రద్దుతోనే ఉద్యోగులకు న్యాయం

సెప్టెంబర్ ఒకటో తేదీన నిరసన

టీఎన్‌జీఓల సంఘం

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్

**సంగారెడ్డి టౌన్:** సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని టీఎన్‌జీఓల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిళ్ల రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ నుంచి స్థానిక ఐబీ వరకు మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్ నూతన పెన్షన్ స్కీమ్ కాదని, ఇది నో పెన్షన్ స్కీమ్ అని ఎద్దేవా చేశారు. 2004 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న 1,25,618 మంది ఉద్యోగులకు పెన్షన్ నిరాకరించడంపై కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. ఉద్యోగి వాటాగా 10 శాతం, ప్రభుత్వ వాటాగా 10 శాతం, 20 శాతం ఏ నిధిలో జమ అవుతుందో తెలియని పరిస్థితిలో సీపీఎస్ ఉద్యోగులు ఉన్నారన్నారు. ఇప్పటివరకు 2 వేల మంది సీపీఎస్ ఉద్యోగులు రిటైర్డ్ కాగా.. 222 మంది ఉద్యోగులు చనిపోయారని వారికి ఇప్పటివరకు పెన్షన్ కానీ, గ్రాట్యుటీ కానీ ఏ విధమైన సౌకర్యం కల్పించలేదన్నారు. సీపీఎస్ విధానం రద్దు ద్వారానే ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని తెలంగాణ ఎన్‌జీఓ సంఘం భావించి రాష్ట్ర ముఖ్యమంత్రిని సీపీఎస్ ఉద్యోగులకు 2004 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి రిటైర్ అయిన సీపీఎస్ ఉద్యోగులందరికీ ప్యామిలీ పెన్షన్, గ్రాట్యుటీ సదుపాయం కల్పించాలని కోరామన్నారు. 13 సంవత్సరాల నుంచి తెలంగాణ ఎన్‌జీఓ సంఘం ఆధ్వర్యంలో 19 సార్లు సామూహిక సెలవులు పెట్టి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టామని తెలిపారు.



తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

### సెప్టెంబర్ ఒకటో తేదీన నిరసన..

టీఎన్‌జీఓల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి పిలుపు మేరకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1వ తేదీన భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. మండల, డివిజన్, జిల్లాస్థాయిలో ఈ కార్యక్రమం చేపట్టాలన్నారు. టీఎన్‌జీఓల సంఘం ఉద్యోగులకు బాసటగా నిలిచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి సీపీఎస్ విధానాన్ని రద్దు చేయిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రవి, నాయకులు సుశీల్ బాబు, నర్సింలు, జావేద్ అలీ, భూపాల్ రెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు ఎం.జగన్, భూపాల్‌రెడ్డి, పార్వతి, వైద్యనాథ్, శివప్రసాద్, గౌస్, నాగరాజు, వీరయ్య, జనార్దన్, రవికుమార్, కొండల్, ఆంజనేయులు, దేవిదాస్‌తో, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మూడో డెలివరీకి ప్రసూతి సెలవులా?

**రామాయంపేట(మెదక్):** ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు కేవలం రెం డు డెలివరీలకు మాత్రమే ప్రసూతి సెలవులు మంజూరు చేస్తుండగా, చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకుని ఓ మహిళా టీచర్ మూడో డెలివరీకి సైతం ప్రసూతి సెలవులు తీసుకుని నిధులను దుర్వినియోగం చేసిన సంఘటన నిజాంపేట మండలం రాంపూర్ ప్రాథమిక పాఠశాల లో చోటు చేసుకుంది. ఈ స్కూల్‌లో పని చేస్తున్న ఓ మహిళా టీచర్‌కు ఉద్యోగం రాకముందే బాబు ఉన్నాడు. ఉద్యోగంలో చేరిన తరువాత ఆమెకు ఇద్దరు సంతానం కలిగారు. నిబంధనల మేరకు కేవలం ఇద్దరు సంతానికి మాత్రమే ప్రభుత్వం ప్రసూతి సెలవులు ఇస్తుంది. సెల్ఫ్ డిక్లరేషన్ ఇచ్చిన ఉపాధ్యాయురాలు మూడో డెలివరీకి సైతం ప్రసూతి సెలవులు పొందారు. ఈ విషయాన్ని పలు ఉపాధ్యాయ సంఘాలు వెలుగులోకి తెచ్చాయి. మహిళా ఉపాధ్యాయురాలు డెలివరీ నేపథ్యంలో ఆరు నెలలు విధులకు హాజరు కాకుండానే ప్రతి నెలా వేతనం పొందారు. సుమారు రూ.1.39 లక్షల వరకు దుర్వినియోగం చేశారని తెలిసింది. ఎం ఈఓ నర్సింహారెడ్డిని సంప్రదించగా ఈ విషయం దృష్టికి రాగానే ఈ నెల 21న ఉపాధ్యాయురాలికి నోటీసు ఇచ్చామన్నారు.

## పారదర్శకంగా రైతు సమన్వయ కమిటీలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి(సిద్దిపేట): రైతు సమన్వయ కమిటీలను గ్రామాల్లో పారదర్శకంగా ఏర్పాటు చేయాలని సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సూచించారు. బెజ్జంకిలో బుధవారం ఉమ్మడి మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల మాదిరిగా ఆబాసుపాలు కాకుండా సభ్యులను ఎన్నుకోవాలన్నారు. గ్రామాల్లో 15 మంది రైతులను అన్ని కులాల నుంచి కమిటీల్లోకి తీసుకోవాలన్నారు. అందులో తప్పనిసరిగా 30 శాతం మహిళా రైతులుండాలని సూచించారు. మండల కమిటీలో 24 మంది రైతులను ఎంపిక చేసుకోవాలన్నారు. బెజ్జంకి వ్యవసాయ మార్కెట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్ది రైతులకు అన్ని వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తన్నీరు శరత్‌రావు, ఎంపీపీ ఒగ్గు దామోదర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ ఉమ్మడి మండలాల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మల్లారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# పల్లె వాకిట్లోకి గోదావరి జలాలు

- డిసెంబర్ వరకు మిషన్ భగీరథ పనులు పూర్తి
- జిల్లాలో 774 ఆవాస ప్రాంతాల్లో మిషన్ భగీరథ పనులు
- 115 ఓహెచ్ఆర్ ట్యాంకుల ద్వారా 187 పల్లెలకు తాగునీరు
- ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసచారి



అవగాహన కల్పిస్తున్న ఈఈ శ్రీనివాసచారి

హుస్నాబాద్‌రూరల్: పల్లె వాకిట్లోకి గోదావరి జలాలను తెచ్చేందుకు ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేస్తోందని, సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు 2018 జనవరి నుంచి పల్లెలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించడానికి పనులను వేగవంతం చేస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసచారి అన్నారు. బుధవారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో బెజ్జంకి, కోహెడ, అక్కన్నపేట, హుస్నాబాద్ మండలాల్లో మిషన్ భగీరథ పనులు చేస్తున్న కాంట్రాక్టర్లకు, అధికారులకు పైపులైన్ల పనులు చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో 774 ఆవాస ప్రాంతాలకు మిషన్ భగీరథ ద్వారా గోదావరి జలాలను అందించడానికి ప్రణాళికలు రూపొందించి పనులు చేస్తున్నామన్నారు. హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో 187 ఆవాస ప్రాంతాలకు పైపులైన్ నిర్మాణం పనులకు ప్రతిపాదనలు పంపించామన్నారు. మొదట 34 గ్రామాల్లో పైపులైన్ పనులకు అనుమతులు వచ్చాయన్నారు. నాలుగు మండలాల్లో 115 ఓహెచ్ఆర్ ట్యాంకులను నిర్మించడానికి ప్రభుత్వం రూ.60 కోట్లు మంజూరు చేసిందన్నారు. 115 ట్యాంకుల పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. 80 ట్యాంకుల నిర్మాణం పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. డిసెంబర్ చివరి వరకు పనులు పూర్తి చేసి కొత్త సంవత్సరం రోజు పల్లెలకు గోదావరి జలాలను అందిస్తామన్నారు. మిషన్ భగీరథ పైపులైన్‌కు నాణ్యత ప్రమాణాలు పాటించడానికి హెచ్‌డీపీ పైపులను వాడుతున్నామన్నారు. ఇంటింటికీ నల్లా కనెక్షన్స్ ఇచ్చేందుకు ప్రత్యేకంగా తయారు చేసిన ఎల్రక్ట్రోఫిజన్ సాడెల్స్‌ను వాడటంతో భవిష్యత్‌లో లీకేజీలు ఉండవని చెప్పారు. ఒకరికి 100 లీటర్ల తాగునీటిని ప్రతి రోజూ అందిస్తామని చెప్పారు. అందరికీ సమానంగా తాగునీరు వచ్చేందుకు ఫ్లోకం ట్రోల్ వాల్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గ్రామ పంచాయతీలు ఇచ్చిన జాబితా ప్రకారం నల్లా కనెక్షన్లు ఇస్తామన్నారు. ఇందులో వినియోగదారులకు ఎలాంటి ఖర్చులు ఉండవన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ జానకి, ఏఈ మమత, కోహెడ, బెజ్జంకి ఏఈలు, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## సీపీఎస్‌ను రద్దు చేయాలి

టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామస్వామి



హెచ్ఎంకు సెలవుపత్రం అందజేస్తున్న టీచర్లు

కొండపాక(గజ్వేల్): బహుళ జాతి సంస్థల పెట్టుబడిదారుల ఒత్తిడికి తలొగ్గి ప్రభుత్వం అమలు చేస్తున్న సీపీఎస్‌ను రద్దు చేయాలని టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.రామస్వామి కోరారు. ఎర్రవల్లి హైస్కూల్‌లో ఉపాధ్యాయులందరూ సెప్టెంబరు 1న సామూహిక సెలవు పడుతున్నట్లు సెలవు పత్రాలను హెచ్ఎంకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ 2004కు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో విధులు నిర్వహిస్తున్న వారికి ఇస్తున్న బెనిఫిట్స్ 2004 తరువాత చేరిన ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించేలా చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబరు 1న కలెక్టరేట్ ఎదుట టీఎస్ సీపీఎస్ ఈఏ ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నాకు టీటీఎఫ్ పూర్తి మద్దతు ఇస్తోందన్నారు. కార్యక్రమంలో జాక్టో సభ్యులు మహబూబ్‌అలీ, కనుకయ్య, అజీజ్, రాంచంద్రం, వెంకటయ్య పాల్గొన్నారు.

## వీఆర్వోను విధుల్లోకి తీసుకోవాలని వినతి



జేసీకి వినతిపత్రం అందజేస్తున్న వీఆర్వోలు

సిద్దిపేటటౌన్: ప్రభుత్వ భూమిని పరిరక్షించడంలో విఫలమయ్యాడని సస్పెండ్‌కు గురైన వీఆర్వో వెంకటేశ్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ బుధవారం వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో బుధవారం జేసీ పద్మాకర్‌కు వినతిపత్రం అందజేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రవీందర్ మాట్లాడుతూ పట్టణంలోని హైదరాబాద్ రహదారిలో గల సర్వే నెంబర్ 1340లో 200 చదరపు గజాల భూమి అన్యాక్రాంతమైన విషయంలో వీఆర్వో తప్పేమీ లేదన్నారు. ఆ భూమిని 25 ఏళ్ల క్రితమే అప్పటి ఎమ్మెల్యే, నేటి సీఎం చంద్రశేఖర్ రావు లబ్ధిదారుడికి పట్టా ఇచ్చారన్నారు. గతంలో సస్పెండ్ అయిన వీఆర్వోలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్వోల సంఘం ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, కోశాధికారి లింగం, ఉపాధ్యక్షుడు రాజు, డివిజన్ ప్రెసిడెంట్ నరేష్, శ్రీనివాస్, జయప్రకాశ్ నారాయణ పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయాలి

టీపీటీఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి

కొండపాక(గజ్వేల్): కేంద్ర, రాష్ట్ర ఉద్యోగుల అభద్రతా భావానికి గురయ్యేలా ప్రభుత్వం అమలు చేసిన సీపీఎస్‌ను రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబరు 1న సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జి.తిరుపతిరెడ్డి కోరారు. కుకునూరుపల్లి హైస్కూల్‌లో మంగళవారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

## గౌడజన హక్కుల కోసం ఉద్యమించాలి

తెలంగాణ గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాపని కుమార్‌గౌడ్



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు పాపని కుమార్‌గౌడ్

మిరుదొడ్డి(దుబ్బాక): గౌడ జన హక్కుల సాధన కోసం ఉద్యమించాలని తెలంగాణ గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాపని కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం మిరుదొడ్డిలో తెలంగాణ సమితి సిద్దిపేట జిల్లా మొదటి మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన గౌడ కులస్తులు రాష్ట్రంలో పూర్తిగా వెనుకబాటుకు గురవుతున్నారన్నారు. కల్లుగీత కార్పొరేషన్లకు పైసా కేటాయించకుండా తెలంగాణ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో గీత కార్పొరేషన్లను పటిష్టం చేసి రూ.5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా చైర్మన్లను నియమించాలని డిమాండ్ చేశారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి, వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరవేణి నర్సాగౌడ్, రాష్ట్ర కోశాధికారి బొమ్మ నర్సాగౌడ్, రాష్ట్ర నాయకులు నగేష్‌గౌడ్, హన్మంత్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు బాలాగౌడ్, జిల్లా నాయకులు కిషన్‌గౌడ్, రాజాగౌడ్, పర్శరాములుగౌడ్, అంజాగౌడ్, రామాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 'డబుల్ బెడ్‌రూమ్'లో ఆదర్శంగా నిలవాలి

- సమన్వయంతో పని చేస్తేనే లక్ష్య సాధన
- రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ మడుపు భూంరెడ్డి



'డబుల్ బెడ్‌రూమ్' పథకంపై గజ్వేల్‌లో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ భూంరెడ్డి


గజ్వేల్: సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గాన్ని 'డబుల్ బెడ్‌రూమ్' పథకంలో ఆదర్శంగా నిలపడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ మడుపు భూంరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం గజ్వేల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో గజ్వేల్, ములుగు, వర్గల్, జగదేవ్‌పూర్, కొండపాక, మర్కూక్ మండలాల్లో 'డబుల్ బెడ్‌రూమ్' పనుల ప్రగతిపై 'గడా' ఓఎస్‌డీ హన్మంతరావుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భూంరెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నగర పంచాయతీ పరిధిలో మొదటి విడతలో భాగంగా 1,250 ఇళ్లను నిర్మించాలన్నారు. గడువులోగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో 'డబుల్ బెడ్‌రూమ్' పథకానికి ఎంపికైన ఖమ్మంపల్లి, నాగిరెడ్డిపల్లి(కొండపాక మండలం), వెలికట్ట, విశ్వనాథ్‌పల్లి, మేదినీపూర్, కొడకండ్ల, రిమ్మనగూడ, సింగాటం, అహ్మదీపూర్, నాచారం, అనంతగిరిపల్లి, గోవిందాపూర్, తున్కిఖల్సా, శ్రీగిరిపల్లి, ములుగు, క్షీరసాగర్, చిన్నతిమ్మాపూర్, అచ్చాయపల్లి, శ్రీరాంపూర్, నాగిరెడ్డిపల్లి(ములుగు మండలం), పాములపర్తి, శివారు వెంకటాపూర్, చాట్లపల్లి గ్రామాల్లో పనుల తీరుపై సమీక్ష నిర్వహించారు. 'గడా' ఓఎస్‌డీ హన్మంతరావు మాట్లాడుతూ గజ్వేల్ నగర పంచాయతీ పరిధిలో దసరాలోగా 50 బ్లాకుల్లో పనులు పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని సూచించారు. దసరా రోజున గృహ ప్రవేశాలు చేపట్టాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. సమీక్షలో గజ్వేల్–ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వైస్ చైర్మన్ దుంబాల అరుణ, ఎంపీపీలు చిన్నమల్లయ్య, అనంతుల పద్మ, జెడ్పీటీసీ చిట్టి మాధురి, ఈడబ్ల్యూఐడీసీ ఈఈ అనిల్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వేములఘాట్ దీక్షలు




దీక్షలో కూర్చున్న వేములఘాట్ ప్రజలు

తొగుట(దుబ్బాక): కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్ సామర్థ్యం తగ్గించాలని డిమాండ్ చేస్తూ వేములఘాట్ గ్రామస్తులు చేపట్టిన నిరసన దీక్షలు నేటికి 452వ రోజుకు చేరాయి. బుధవారం నాటి దీక్షల్లో ఎర్రన్నగారి హన్మంతారెడ్డి, రాగం బాగయ్య, జి.బాల్‌రాజు, డి.బాలయ్య, బి.నర్సింలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముంపు గ్రామాల రైతులకు 2013 చట్టం ప్రకారం పరిహారం చెల్లించకుండా జీఓ 123తో చెల్లించడం అన్యాయమన్నారు. గ్రామాన్ని, సాగు భూమిని కాపాడుకునేందుకు ఎంతవరకైనా పోరాడతామన్నారు.



## వెండితెర



**ఫిదా:**
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి) 11.15, 2.15, 6.15, 9.15
**గౌతమ్‌నంద:**
నటరాజ్ 70.ఎం.ఎం 11.00,2.00,6.00,9.00
**లై:** సితార
**జయ జానకి నాయక:**
జ్యోతి 70ఎం.ఎం. (సదాశివపేట) 11.15, 2.15, 6.15, 9.15
**నేనే రాజు నేనే మంత్రి:**
మహేశ్వరి



## వర్షం నీటితో సమస్యలు

ప్రభుత్వ తారా డిగ్రీ కళాశాల సమీపంలో రోడ్డు మరమ్మతులకు నోచుకోవడం లేదు. గుంతల్లో వర్షం నీరు నిలవడంతో ప్రయాణికులకు, పాదచారులకు ఇబ్బందిగా మారింది. రాజంపేట, బైపాస్ రోడ్డు నుంచి పలు గ్రామాలకు వెళ్లే రోడ్డును వెంటనే బాగు చేయాలని పలువురు కోరుతున్నారు.

– సంగారెడ్డి అర్బన్

# రోడ్డు సర్వేను అడ్డుకున్న రైతులు

**సంగారెడ్డి రూరల్ :** జాతీయరహదారిపై మామిడిపల్లి చౌరస్తాపై నుంచి మహారాష్ట్రలోని నాందేడ్– అకోలా రోడ్డు నిర్మాణానికి బుధవారం నిర్వహిస్తున్న సర్వేను మామిడిపల్లి రైతులు అడ్డుకున్నారు. రోడ్డు ఏర్పాటులో తమకు జీవనాధరమైన భూములు కోల్పోకుండా సర్వేను నిర్వహించాలని వారు కోరారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ గోవర్ధన్ మామిడిపల్లికి చేరుకొని రైతులతో చర్చించారు. రోడ్డు మ్యాప్‌ను నేషనల్ హైవే అథారిటీ అధికారులు నిర్ణయించారన్నారు. ఈ మ్యాప్ ప్రకారం సర్వే నిర్వహిస్తే ఎవరి భూములు ఎంత మేర పోతున్నాయో తెలుస్తుందన్నారు. రోడ్డు ఏర్పాటులో భూములు కోల్పోతున్న వారికి న్యాయం జరిగేలా ఉన్నతాధికారులకు వివరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అందుచేత సర్వేకు సహకరించాలని రైతులను కోరారు. రోడ్డు విస్తరణలో సేకరిస్తే తమకు ఇబ్బంది అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే చేయడం వలన భూములు కోల్పోతున్న వివరాలు స్పష్టమవుతాయని , రైతులకు నష్టం జరగకుండా న్యాయం జరిగేలా నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందజేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దన్నారు. దీంతో శాంతించిన రైతులు సర్వే చేసేందుకు సుముఖత వ్యక్తం చేశారు. రైతులతో జరిగిన చర్చల్లో సర్పంచ్ సుగుణమధు, గిర్దవర్ కార్తీక్, వీఆర్వో శ్రీనివాస్, సర్వేయర్లు శ్రీనివాస్ పాల్గొన్నారు.



రైతులతో చర్చిస్తున్న తహసీల్దార్ గోవర్ధన్

## స్వయం ఉపాధి కోసం ఇంటర్వ్యూలు

**సంగారెడ్డి రూరల్ :** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు బుధవారం సంగారెడ్డి మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. సంగారెడ్డి పూర్వ మండలంలోని 27 గ్రామపంచాయతీల నుంచి 145 మంది దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు సంగారెడ్డి ఎస్‌బీఐకి ఆరు యూనిట్ల మంజూరి లక్ష్యం కాగా 47 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఏపీజీవీబీకి ఐదు యూనిట్లు లక్ష్యం కాగా 9 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు ఎంపీడీఓ జయలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ సంధ్య, సూపరింటెండెంట్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు చేయాలి

**సదాశివపేట(సంగారెడ్డి):** సిద్దాపూర్ కాలనీకి వేళ్లే బీటీ రోడ్డు గుంతలుపడి నిత్యం రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి నాయకులు అంబిక, యాదగిరిలు పేర్కొన్నారు. గుంతలుపడిన రోడ్డుకు మరమ్మతులు చేయాలని విద్యార్థులు బుధవారం కళాశాల నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఇస్వాక్‌ఆబ్‌ఖాన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతలు పడిన రోడ్డుపై సిద్దాపూర్ కాలనీ, సిద్దాపూర్ ప్రజలు, హౌజింగ్‌బోర్డు కాలనీ కస్తూర్బా బాలికా విద్యాలయం విద్యార్థులు, డిగ్రీ కళాశాల విద్యార్థులు, రేజింతల్, అనంతరసాగర్, మారెపల్లి, గంగారం, టెకులపల్లి గ్రామల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## పంట రుణాలు వెంటనే ఇవ్వాలి

**సంగారెడ్డిక్రైం:** రైతులకు పంట రుణాలు బ్యాంకుల ద్వారా వెంటనే ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జయరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం వ్యవసాయశాఖ జిల్లా అధికారి శైలజకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ ప్రారంభమై 3 నెలల అయినప్పటికీ రైతులకు ఇప్పటివరకు రుణాలు ఇవ్వలేదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయం నిర్వీర్యానికి గురౌతుందన్నారు. అధికారులు ఆలస్యం చేయకుండా రైతులకు రుణాలు ఇచ్చే విధంగా బ్యాంకర్లుకు సూచించాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు నర్సింహారెడ్డి,నాయకులు రాజయ్య,రాంచెందర్,ప్రవీణ్ పాల్గొన్నారు.

## స్నేహితుల జ్ఞాపకార్థం అన్నదానం

**సదాశివపేట(సంగారెడ్డి):** గత సంవత్సరం ఆగస్టు 30న రాత్రి ఔటర్‌రింగ్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కొల్పోయిన 8మంది మిత్రుల జ్ఞాపకార్థం అఖిల్ మిత్ర బృందం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఆకలికి మతం లేదు అనే నినాదంను పిలుపునిచ్చిన సానివెల్‌ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యం అన్నదానం కార్యక్రమం బుధవారం నాటికి 55వ రోజుకు చేరుకుంది. ఫ్రెండ్స్‌యూత్ మిత్ర బృందం సభ్యులు నిత్య అన్నదాన కార్యక్రమంలో వలంటీర్లు పనిచేసి భోజనం వడ్డిస్తున్నారు. స్నేహితుల జ్ఞాపకార్థం అఖిల్ మిత్ర బృందం ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## న్యూస్ బాక్స్

### జీఓలను సవరించాలి

**సంగారెడ్డిక్రైం:** కాల పరిమితి ముగిసిన జీఓలను సవరించి వాటి స్థానంలో నూతన జీఓలను తీసుకురావాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బీరం మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ పరిశ్రమలోని 65 సంస్థల్లో 50 రంగాల జీఓలు కాల పరిమితి ముగిసి 8 సంవత్సరాలు గడుసిందన్నారు. వాటిని సవరించి కొత్త జీఓలు తీసుకువాడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కార్యక్రమంలో బాగారెడ్డి, సాయిలు, ప్రసన్న, బాల్‌రాజ్, శ్రీనివాస్‌రెడ్డి, దేవరాజు, లక్ష్మారెడ్డి, మల్లేశం, ప్రవీణ్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

### రోడ్లను శుభ్రం చేయాలి

**సదాశివపేట(సంగారెడ్డి):** పట్టణ పరిధిలోని గణేశ్ మండపాలు, ఈద్గాలకు వెళ్లే దారులను శుభ్రం చేయించాలని అల్ ఇండియా ఇన్సాఫ్ పట్టణ అధ్యక్షుడు రఫీయొద్దిన్, కార్యదర్శి మహ్మద్ హుస్సేన్‌లు కోరారు. ఈ దారుల్లో మురుగునీరు లేకుండ శుభ్రం చేయించాలన్నారు. ఈ మేరకు వారు బుధవారం మున్సిపల్ కమిషనర్ ఇస్వాక్‌ఆబ్‌ఖాన్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం, తాజోద్దిన్, నాయకులు బషీర్, ఖుర్షిద్, బురాన్, వాజిద్, అన్వర్‌లు పాల్గొన్నారు.

### పదోన్నతులు కల్పించినందుకు కృతజ్ఞతలు

**సంగారెడ్డి టౌన్ :** పూర్వ మెదక్ జిల్లాలో పని చేస్తున్న సమయంలో ఉద్యోగుల కోరిక మేరకు మూడు జిల్లాల్లో వివిధ కేడర్లలో ఏర్పడ్డ ఖాళీలను ప్రమోషన్‌ల ద్వారా భర్తీ చేయాలని అభ్యర్థించారు. నోడల్ అధికారి కలెక్టర్ మాణిక్క రాజ్ కణ్ణన్ పదోన్నతులు కల్పించినందుకు తెలంగాణ రెవెన్యూ సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వై.శివప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పదోన్నతులకు సహకరించిన జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు, డీఆర్వో రఘురాం శర్మ, కలెక్టరేట్ ఏఓ కృష్ణారెడ్డి, ఉమర్‌పాషా, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## Zone Guide

### నేడు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**సంగారెడ్డి టౌన్ :** సంగారెడ్డి పట్టణంతో పాటు మండల పరిధిలోని కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గురువారం చెక్కులను అందజేయనున్నారు. సంగారెడ్డిలోని రెవెన్యూ గెస్ట్‌హౌస్‌లో ఉదయం 10 గంటలకు లబ్ధిదారులకు చెక్కులను అందజేయనున్నట్లు తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు.

### సెప్టెంబర్ 1ని విద్రోహదినంగా పాటించాలి

**కొండాపూర్(సంగారెడ్డి) :** నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సీపీఎస్ విధానాన్ని అమలు చేసిన సెప్టెంబర్ 1ని విద్రోహ దినంగా పాటించాలని ఉపాధ్యాయ పోరాట కమిటీ పిలుపునిచ్చింది. అందులో భాగంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సెప్టెబంర్ 1న జిల్లా కేంద్రంలో నిర్వహించే భ్యారీ ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో ఉద్యోగ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో అశోక్‌కుమార్ ,శ్రీనివాస్ ,సంజీవయ్య, సాయిలు పాల్గొన్నారు.

### కొనసాగుతున్న సెర్ప్ ఉద్యోగుల నిరసన

**కొండాపూర్(సంగారెడ్డి) :** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం నిరసన దీక్షలు బుధవారంతో 15వ రోజుకు చేరాయి. ఇందులో భాగంగా బుధవారం ఉద్యోగులు బతుకమ్మలు ఆడి నిరసన వ్యక్తం చేశారు. సమ్మెకు స్త్రీ నిధి ఆర్‌ఎం అనంతకిషోర్, నర్సప్ప, నాగరాజు, బాల్‌రాజ్, ఎపీఓలు మద్దతు తెలిపారు. సమస్యలను పరిష్కరించాలని నాయకురాలు కవిత కోరారు. సమ్మెలో పద్మ, శోభన్, మహేష్, నాగమణి, సుజాత, కల్పన తదితరులు పాల్గొన్నారు.

### ఎంఆర్ వ్యాక్సిన్ తప్పక వేయించాలి

**సదాశివపేట(సంగారెడ్డి):** ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు తప్పని సరిగా మీజిల్స్, రూబెల్లా టీకాలు వేయించాలని ఆత్మకూర్ పీహెచ్‌సీ వైద్యురాలు బావనగౌడ్ పేర్కొన్నారు. బుధవారం వికాస్ స్కూల్, అభ్యాస్‌మాడల్ స్కూల్, విశ్వభారతి పబ్లిస్ స్కూల్‌లో విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మాణిక్‌రావు, ఉపాధ్యాయులు వీరప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, అశ్విని, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూ

**రాజేశ్‌నాయక్**
**అంశం : గణేశ్‌నవరాత్రులు**
**హత్నూర, ఎస్ఐ**



**సాక్షి:** వినాయక నవరాత్రి ఉత్సవాలు ఏలా జరగుతున్నాయి?
**అధికారి:** అన్ని గ్రామాల్లో శాంతియుతంగా నిర్వహించుకుంటున్నారు.
**సాక్షి:** మండలంలో ఎన్ని మండపాలకు అనుమతులిచ్చారు?
**అధికారి:** మండలంలో 166 మండపాల ఏర్పాటు కోసం దరఖాస్తులు వచ్చాయి. అన్నింటికి అనుమతులు ఇచ్చాం.
**సాక్షి:** ఏలాంటి నిఘా ఏర్పాటు చేశారు?
**అధికారి:** అన్ని మండపాల వద్దకు రాత్రి పూట పోలీస్ పెట్రోలింగ్ చేయడంతో పాటు బీట్ బుక్కును ఏర్పాటు చేశాం. కొన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలున్నాయి.
**సాక్షి:** డీజేలకు అనుమతులున్నాయా?
**అధికారి:** మండలంలో ఎక్కడ కూడా డీజేలకు అనుమతులు లేవు. ఒకవేళ ఎవరైన దొంగచాటున డీజేలు పెట్టినట్లు తెలిస్తే చర్యలు తప్పవు.
**సాక్షి:** నిమజ్జనం కోసం నిఘా ఏలా చేస్తారు?
**అధికారి:** ప్రధానంగా దౌల్తాబాధ్, హత్నూరలో ఒకేరోజు అన్ని విగ్రహాలను ఒకే రోజు నిమజ్జనం చేస్తారు. సీసీ కెమెరాలతో పాటు ప్రత్యేకంగా వీడియో తీయిస్తాం. ఇప్పటికే నిర్వహకులతో సమావేశం నిర్వహించాం.

– హత్నూర(సంగారెడ్డి)

సాక్షి
సంగారెడ్డి | గురువారం | ఆగస్టు | 31 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ PG Diploma in Bio-Informatics (Distance) 2017-18 at OU
→ 65 Technical Superintendent & Medical Attendant Posts at SSC
→ Download NSIC: Accounts Officer Written Exam Admit Card

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం



Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

# 'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.






## మాదిరి ప్రశ్నలు

**1.** 'కవిరాజ మార్గం'ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
1) బెంగాలీ 2) సంస్కృతం
3) కన్నడం 4) మరాఠీ

**2.** 'దిల్వారా జైనాలయం' ఎక్కడ ఉంది?
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) బెంగాల్ 4) కర్ణాటక

**3.** కాలచూరుల (హైహయులు) రాజధాని?
1) కనోజ్ 2) త్రిపురి
3) మౌంట్ అబూ 4) ఢిల్లీ

**4.** గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
3) పొయ్యి సుంకం
4) తురుష్క దండన సుంకం

**5.** కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?
1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ

**6.** మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
1) సోలంకీలు 2) చౌహాన్‌లు
3) చందేలులు 4) గహద్వాలులు

**7.** కింది వాటిలో సరైన జత ఏది?
1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
4) పైవన్నీ సరైనవే

**8.** మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?
1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
3) ఫిరదౌసి 4) లేన్‌పూల్

**9.** జతపరచండి.

| రాజవంశం | రాజధాని |
| --- | --- |
| i) చౌహాన్‌లు | a) అన్హిల్‌వాడ్ |
| ii) పరమారులు | b) ఖజురహో |
| iii) సోలంకీలు | c) గౌర్ |
| iv) చందేలులు | d) ధారానగరం |
| v) సేన | e) అజ్మీర్ |

1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-a, iv-b, v-c
3) i-a, ii-d, iii-c, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

**10.** పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
1) శీలమహాదేవి 2) సంయుక్త
3) మాచల్దేవి 4) పద్మిని

**11.** మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194

**12.** కింది వాటిలో సరికాని జత ఏది?
1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
2) షానామా – ఫిరదౌసి
3) జగన్నాథాలయం – భువనేశ్వర్
4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్

**13.** చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
1) గజనీ మహమ్మద్
2) మహమ్మద్ ఘోరీ
3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు

**14.** 'ముంజేశ్వర' చెరువు ఎక్కడ నిర్మించారు?
1) ధారానగరం 2) ఢిల్లీ
3) అజ్మీర్ 4) జోధ్‌పూర్

**15.** తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
1) జనానా 2) జిజియా
3) జౌహార్ 4) సల్లేఖన

**16.** 'సమరాంగణ సూత్రధార' గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
3) యోగా అంశాలు
4) అలంకారశాస్త్ర అంశాలు

**17.** 'పంచరత్నాలు' అనే కవులను పోషించిన వారెవరు?
1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
3) విజయసేనుడు 4) జయసింహుడు

**18.** కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
1) సూర్యాలయం (మొఢేరా)
2) సూర్యాలయం (అల్మోరా)
3) సూర్యాలయం (కోణార్క్)
4) కైలాసనాథాలయం (ఎల్లోరా)

**19.** టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
1) మహాయానం 2) హీనయానం
3) తాంత్రికయానం 4) వజ్రయానం

**20.** 'జ్ఞానమే మోక్షానికి మార్గం' అని ప్రబోధించిందెవరు?
1) ఆదిశంకరాచార్యులు
2) రామానుజాచార్యులు
3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు

**21.** 'ప్రతీహారులు' అంటే..?
1) శిల్పులు 2) వ్యాపారులు
3) నావికులు 4) ద్వార పాలకులు

**22.** త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
1) రాయచూర్ 2) కనోజ్
3) ఢిల్లీ 4) నవద్వీపం

**23.** కింది వాటిలో సరికాని జత ఏది?
1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
3) ఉడిపి – కర్ణాటక
4) విఠలాలయం – హంపీ

**24.** 'రాజతరంగిణి' గ్రంథం ఎవరికి సంబంధించింది?
1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
3) సోలంకీలు 4) పరమారులు

**25.** 'భారత చరిత్ర పితామహుడు' ఎవరు?
1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
3) కల్హణుడు
4) మామిడిపూడి వెంకటరంగయ్య

**26.** పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
1) స్వయంవర వివాహం
2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
4) ప్రజాపత్య వివాహం

**27.** మహమ్మద్ బిన్ ఖాసిం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
1) రాణీబాయి 2) పరిమళదేవి
3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని

**28.** అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?
1) జిమ్మీలు 2) త్రైవైఫ్‌లు
3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు

**29.** గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
1) కనోజ్ 2) మధుర
3) ముల్తాన్ 4) స్థానేశ్వరం

**30.** సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025

**31.** కింది వాటిలో సరైంది ఏది?
1) కితాబ్–ఉల్–యామ్ని గ్రంథం – ఉత్బి
2) కితాబ్–ఉల్–హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
4) పైవన్నీ సరైనవే

**32.** గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హిందూషాహీ రాజు ఎవరు?
1) జయపాలుడు 2) ఆనందపాలుడు
3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు

**33.** ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
1) ఇండో–గ్రీక్ 2) ఇండో–ఆర్యన్
3) ద్రావిడ 4) గోథిక్

**34.** జతపరచండి.

| | |
| --- | --- |
| i) జయనకుడు | a) కుమారపాల చరిత్ర |
| ii) రాజశేఖరుడు | b) మాలతీ మాధవం |
| iii) హేమచంద్రుడు | c) ప్రబోధ చంద్రోదయం |
| iv) భవభూతి | d) పృథ్వీరాజ విజయం |
| v) ఆనందవర్ధనుడు | e) కర్పూర మంజరి |

1) i-e, ii-a, iii-d, iv-c, v-b
2) i-c, ii-e, iii-b, iv-a, v-d
3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
4) i-b, ii-c, iii-a, iv-e, v-d

**35.** కశ్మీర్‌లోని 'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?
1) హరిసింగ్
2) లలితాదిత్య ముక్తాపీడుడు
3) బాలాదిత్య 4) జయపాలుడు

**36.** 'శిలా నిర్మిత సుందరనగరం' అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
3) జైపూర్ 4) జోధ్‌పూర్

**37.** 'ఖండన ఖండఖాద్యం' గ్రంథకర్త ఎవరు?
1) శ్రీహర్షుడు 2) దండి
3) పద్మగుప్తుడు 4) కల్హణుడు

**38.** ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

**39.** విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
1) ఛందేల 2) సోలంకీ
3) పాల 4) పరమార

**40.** 'అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం' అని అన్నదెవరు?
1) జె.ఎన్. సర్కార్
2) రాధాకుముద్ ముఖర్జీ
3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్

**41.** హర్షుడి పాలనాకాలం ఏది?
1) క్రీ.శ. 606 - 647
2) క్రీ.శ. 606 - 656
3) క్రీ.శ. 606 - 666
4) క్రీ.శ. 600 - 647

**42.** 'సూర్య శతకం' రాసిందెవరు?
1) బాణుడు 2) మతంగ దివాకరుడు
3) భర్తృహరి 4) మయూరుడు

**43.** కింది వాటిలో సరికాని జత?
1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
3) నలంద విశ్వవిద్యాలయం – రాజ్‌గిర్
4) కాదంబరి గ్రంథం – బాణుడు

**44.** హర్షుడి తొలి రాజధాని ఏది?
1) కనోజ్ 2) ఉజ్జయిని
3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం

**45.** కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
3) సి–యూ–కి 4) ఫో–కో–కి

**46.** 'సకలోత్తరాపథేశ్వరుడు' అనేది ఎవరి బిరుదు?
1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు

**47.** హర్షుడి వంశం ఏది?
1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
3) ప్రతీహార 4) గహద్వాల

**48.** కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
1) నాగానందం 2) చండీ శతకం
3) రత్నావళి 4) ప్రియదర్శిక

**49.** రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
1) యమున 2) గోమతి
3) నర్మద 4) కావేరి

**50.** 'రాజశ్రీ' ఎవరు?
1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి

**51.** కింది వాటిలో సరైన జత ఏది?
1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
3) గృహవర్మ – మౌఖరి వంశం
4) పైవన్నీ సరైనవే

**52.** జతపరచండి.

| పదజాలం | అర్థం |
| --- | --- |
| i) రాజస్థానీయ | a) కోశాధికారి |
| ii) మహాబలాధీకృత | b) అమ్మకం పన్ను |
| iii) భాండాగారాధీకృత | c) పన్ను వసూలు చేసే అధికారి |
| iv) తుల్యమేయ | d) సేనాపతి |
| v) ధ్రువాధికరణ | e) విదేశీ వ్యవహారాలు |

1) i-e, ii-d, iii-c, iv-b, v-a
2) i-e, ii-b, iii-c, iv-d, v-a
3) i-c, ii-d, iii-a, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

**53.** సి-యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
1) ఉల్లి, వెల్లుల్లి
2) మిరపకాయ, కందిపప్పు
3) అల్లం, మెంతులు
4) పెసరపప్పు, మినప పప్పు

**54.** కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు

**55.** 'దానధర్మ క్షేత్రం' అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
1) కనోజ్ 2) అజ్మీర్
3) ప్రయాగ 4) శ్రీనగర్

**56.** హర్షుడి తండ్రి ఎవరు?
1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
3) ప్రభాకర వర్ధనుడు
4) భాస్కర వర్మ

**57.** కింది వాటిలో సరైన జత ఏది?
1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
2) కామరూప – అస్సాం
3) సోమోద్భవ – నర్మదా నది
4) పైవన్నీ సరైనవే

## సమాధానాలు

| | | | | |
| --- | --- | --- | --- | --- |
| 1) 3 | 2) 1 | 3) 2 | 4) 4 | 5) 1 |
| 6) 3 | 7) 4 | 8) 1 | 9) 2 | 10) 2 |
| 11) 1 | 12) 3 | 13) 2 | 14) 1 | 15) 3 |
| 16) 1 | 17) 2 | 18) 3 | 19) 4 | 20) 2 |
| 21) 4 | 22) 2 | 23) 2 | 24) 1 | 25) 3 |
| 26) 2 | 27) 1 | 28) 1 | 29) 4 | 30) 4 |
| 31) 4 | 32) 1 | 33) 2 | 34) 3 | 35) 2 |
| 36) 4 | 37) 1 | 38) 2 | 39) 1 | 40) 3 |
| 41) 1 | 42) 4 | 43) 2 | 44) 4 | 45) 3 |
| 46) 4 | 47) 1 | 48) 2 | 49) 3 | 50) 3 |
| 51) 4 | 52) 4 | 53) 1 | 54) 2 | 55) 3 |
| 56) 3 | 57) 4 | | | |

# మౌలికాంశాలపై పట్టు సాధిస్తే సమాధానాలు సులువే!



**సూర సత్యనారాయణ**
*ప్రిన్సిపల్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, శేరిలింగంపల్లి.*

**'నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని సమర్థంగా అమలు చేసేలా పదో తరగతి జీవ శాస్త్రంలో అధ్యాయాలను పొందుపర్చారు. విద్యార్థులు ప్రతి పాఠ్య భాగంలోని మౌలికాంశాలపై పట్టు సాధిస్తే, ప్రశ్నలను ఏ రూపంలో ఇచ్చినా సులభంగా సమాధానాలు రాయొచ్చు.**

## అధ్యాయాల విశ్లేషణ

జీవశాస్త్రంలో మొత్తం పది అధ్యాయాలున్నాయి. అవి
1) పోషణ – ఆహార సరఫరా వ్యవస్థ
2) శ్వాసక్రియ – శక్తి ఉత్పాదక వ్యవస్థ
3) ప్రసరణ – పదార్థ రవాణా వ్యవస్థ
4) విసర్జన – వ్యర్థాల తొలగింపు వ్యవస్థ
5) నియంత్రణ – సమన్వయ వ్యవస్థ
6) ప్రత్యుత్పత్తి – పునరుత్పాదక వ్యవస్థ
7) జీవక్రియలో సమన్వయం
8) అనువంశికత
9) మన పర్యావరణం – మన బాధ్యత
10) సహజ వనరులు

సీసీఈ విధానంలో అధ్యాయాల వారీగా వెయిటేజీ ఉండదు. పబ్లిక్ పరీక్షల్లో విద్యా ప్రమాణాలకు మాత్రమే వెయిటేజీ ఉంటుంది.

**విద్యా ప్రమాణాలు**

| విద్యా ప్రమాణాలు | వెయిటేజీ | మార్కులు |
|---|---|---|
| విషయావగాహన | 40% | 16 |
| ప్రశ్నించడం, పరికల్పన చేయడం | 10% | 04 |
| ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు | 15% | 06 |
| సమాచార సేకరణ, నైపుణ్యాలు, ప్రాజెక్ట్ పనులు | 15% | 06 |
| బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం | 10% | 04 |
| అభినందించడం, సౌందర్యాత్మక స్పృహ కలిగి ఉండటం, విలువలు పాటించడం, నిజ జీవిత వినియోగం, జీవ వైవిధ్యంపై సానుభూతి కలిగి ఉండటం | 10% | 04 |
| **మొత్తం** | **100%** | **40** |

**పదో తరగతి బయాలజీ ప్రత్యేకం**

- విద్యార్థులు విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజీని దృష్టిలో ఉంచుకొని పాఠ్యాంశాలను అధ్యయనం చేయాలి.
- ప్రతి పాఠం చివర ఇచ్చిన కీలక పదాలను నిర్వచన రూపంలో చదవాలి.
- ప్రతి టాపిక్‌ను మైండ్ మ్యాపింగ్ విధానంలో చదివితే బాగా గుర్తుంటుంది.
- ప్రతి యూనిట్‌ను క్షుణ్నంగా చదవాలి, బట్టీపట్టే విధానాన్ని పూర్తిగా మానుకోవాలి.
- ప్రయోగాలు సొంతంగా చేయాలి. వాటికి సంబంధించిన అంశాలను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించి వివరంగా నమోదు చేసుకోవాలి.
- ప్రతి పాఠం చివర ఉన్న ప్రశ్నలను మాదిరి ప్రశ్నలుగా తీసుకొని అధ్యయనం చేయాలి.
- ఫ్లో చార్ట్‌లు, రేఖా చిత్రాలు, పటాలు, సరిపోల్చుకునే టేబుళ్లు, ప్యాసేజ్‌లకు సంబంధించినవి బాగా సాధన చేయాలి.
- పాఠ్యాంశంలోని విషయాల ఆధారంగా సొంతంగా నోట్స్ రూపొందించుకోవాలి.
- పాఠంలో ఇచ్చిన విషయాల గురించి ఆలోచించాలి, చర్చించాలి. ఆ విషయాలను నిత్య జీవిత అంశాలతో అన్వయించుకుంటూ చదవాలి.
- పాఠ్య పుస్తకంలోని సమాచారంతోపాటు గ్రంథాలయం, ప్రయోగశాల, ఇంటర్నెట్, క్షేత్ర పర్యటనలు, వృత్తి నిపుణులను కలవడం ద్వారా కావాల్సినంత సమాచారాన్ని సేకరించాలి.
- మూల్యాంకనానికి సంబంధించి నిర్దిష్ట నమూనాలో 'కీ' ఉండదు. కాబట్టి ప్రశ్నకు సంబంధించిన జవాబులు కచ్చితంగా ఇలానే రాయాలి అనే నియమం లేదు. అందువల్ల విద్యార్థులు స్వేచ్ఛగా, విశ్లేషణాత్మకంగా జవాబులు రాయొచ్చు.

## ప్రశ్నపత్రం - ప్రశ్నల సరళి

టెన్త్ పబ్లిక్ పరీక్షలో జీవశాస్త్ర ప్రశ్నపత్రం 40 మార్కులకు ఉంటుంది. సమయం 2 గంటల 45 నిమిషాలు. ప్రశ్నపత్రం చదవడానికి 15 నిమిషాల సమయాన్ని అదనంగా ఇస్తున్నారు.

### సెక్షన్-1

క్రమసంఖ్య 1 నుంచి 4 వరకు వ్యాస రూప ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు 4 మార్కులు $4\times4=16$. ఈ నాలుగు ప్రశ్నలకు ఇంటర్నల్ చాయిస్ ఉంటుంది.

### సెక్షన్-2

క్రమసంఖ్య 5 నుంచి 10 వరకు స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. వీటికి నాలుగు లేదా ఐదు వాక్యాల్లో జవాబులు రాయాలి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు $2\times6=12$ వీటికి చాయిస్ ఉండదు.

### సెక్షన్-3

క్రమ సంఖ్య 11 నుంచి 17 వరకు అతి స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు $1\times7=7$. ఈ ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయాలి.

### సెక్షన్-4

క్రమసంఖ్య 18 నుంచి 27 వరకు బహుళైచ్ఛిక సమాధాన తరహా (మల్టిపుల్ చాయిస్) ప్రశ్నలుంటాయి. ఒక్కో ప్రశ్నకు అరమార్కు కేటాయించారు. $\frac{1}{2}\times10=5$.

## పరీక్ష విధానం - ఉత్తీర్ణత లక్ష్యం

వార్షిక పబ్లిక్ పరీక్షలో భౌతిక, రసాయన శాస్త్రం 40 మార్కులకు, జీవశాస్త్రం 40 మార్కులకు ఉంటాయి. రెండు పేపర్లు కలిపి 80 మార్కుల్లో ప్రతి విద్యార్థి కనీసం 28 మార్కులు (35 శాతం) సాధిస్తే ఉత్తీర్ణులుగా పరిగణిస్తారు.

## నిర్మాణాత్మక మూల్యాంకనం

భౌతిక రసాయన, జీవశాస్త్రాలకు సంబంధించి 20 మార్కులను నిర్మాణాత్మక మూల్యాంకనానికి (Formative Assesment) కేటాయించారు. ఈ నిర్మాణాత్మక మూల్యాంకనంలో కనీస మార్కులు సాధించాలనే నియమం లేదు.

# The validity of the GST registration?



**K.V. Gnana Kumar**
*Director, DBS, Hyderabad*

**BANK POs, Clerks**
**Banking Awareness Special**

## Model Questions

**1.** The Banking Ombudsman may reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
b) If it requires consideration of elaborate documentary and oral evidence
c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
d) If the complaint is without any sufficient cause
e) All the above

**2.** Who among the following set up the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)?
a) GOI b) Ministry of MSME
c) SIDBI d) a & c
e) Reserve Bank of India

**3.** Who among the following can issue Commercial Paper(CP)?
a) Corporates
b) Primary Dealers
c) All India Financial Institutions
d) a, b, & c e) a & b only

**4.** As per the latest audited balance sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate would be eligible to issue CP.
a) 4 b) 3 c) 2
d) 5 e) None of these

**5.** Compensation amount not exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
a) 1 b) 2 c) 3
d) 5 e) None of these

**6.** As per the existing Priority Sector guidelines Which of the following categories are there?
a) Export Credit b) Agriculture
c) Social Infrastructure
d) Renewable Energy
e) All of these

**7.** Currency note of Rs. 500 will have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
a) 3 b) 4 c) 6 d) 7 e) 8

**8.** Which of the following forms are used for Acknowledgement of registration for GST?
a) Form GSTR -1
b) Form GSTR -2
c) Form GST REG-02
d) Form GST REG
e) None of these

**9.** If the fourth letter in PAN CARD is 'P' then it denotes _____:
a) Company b) Firm
c) Person d) Trust
e) HUF

**10.** The validity of the GST registration certificate is:
a) One year b) Two years
c) Five years
d) Valid till it is canceled
e) None of these

**11.** The Headquarters of TransUnion CIBIL is located in _________ :
a) Chennai b) Kolkatta
c) Mumbai d) Bengaluru
e) None of these

**12.** Net Owned Funds of a Non-Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
a) 100 Lakh b) 150 Lakh
c) 200 Lakh d) 250 Lakh
e) None of these

**13.** In NRE account "R" stands for:
a) Residential b) Recoverable
c) Resident d) Residual
e) None of these

**14.** Bharat Nirman is a four-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
a) Irrigation & water supply
b) Electrification c) Housing
d) Telecommunication & connectivity
e) All the above

**15.** NIXI stands for:
a) National & International Exchange of India
b) National Internet Exchange of India
c) National Inter Exchange Interest
d) None of the above
e) National Industrial Exchange of India

**16.** The present chairman of the US Federal Reserve is:
a) Alan Greenspan
b) Gordon Brounes
c) Janet Yellen d) George Bush
e) Ben Bernanke

**17.** The name of Microsoft Corporation India's IT initiative for setting up IT kiosks in rural areas is named:
a) Aadhar b) Saksham
c) Swadhan d) Shakthi
e) Pradhan

**18.** The Demutualisation Ordinance amending the Securities Contracts (Regulation) Act, 1956 deals with:
a) Operations of foreign mutual funds in India
b) Rules and regulations for issue of different securities in the capital market
c) Compulsory corporatisation of stock exchanges to bring about transparency and efficiency in their operations
d) Process of converting paper based securities into electronic form
e) Only a & b

**KEY**

| | | | |
|---|---|---|---|
| 1) e | 2) d | 3) d | 4) a |
| 5) a | 6) e | 7) d | 8) c |
| 9) c | 10) d | 11) c | 12) c |
| 13) c | 14) e | 15) b | 16) c |
| 17) b | 18) c | | |

## గుర్తించండి

raft
hike
kiwi
branch
sweater
teacher
lolipop
log



| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| b | p | b | i | h | t | h | b | b |
| r | g | r | k | w | n | i | w | r |
| e | l | a | z | m | f | k | j | a |
| h | o | n | a | v | o | e | o | f |
| c | g | c | p | b | n | u | p | t |
| a | v | h | j | g | q | z | t | u |
| e | c | n | z | t | i | w | i | k |
| t | r | e | t | a | e | w | s | t |
| i | l | o | l | i | p | o | p | j |

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

## దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



## నాన్నా చెప్పవా?

### పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

## కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



## నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



## కనుక్కోండి




## ఔరా!


డచ్ దేశస్తులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం



## కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



## రంగులు వేయండి



## పాఠశాలను పరిశీలించిన జిల్లా బృందం



రెడ్డిఖానపూర్ పాఠశాలను పరిశీలిస్తున్న జిల్లా బృందంసభ్యులు

**హత్నూర(సంగారెడ్డి):** మండలంలోని రెడ్డిఖానపూర్, ముచ్చెర్ల ప్రభుత్వ పాఠశాలలను అభ్యసన, అభివృద్ధి కార్యక్రమంపై జిల్లా బృందం అధికారులు బుధవారం పరిశీలించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రెడ్డిఖానపూర్‌లో ఇంగ్లిష్, గణితం, తెలుగుపై విద్యార్థుల చేత పరీక్షలు రాయించారు. రాయడం, చదవడం తీరును పరిశీలించారు. మధ్యాహ్న భోజన విద్యార్థులతోకలిసి భోజనం చేసిన బృందం సభ్యులు అనంతరం ముచ్చర్ల పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో ఇంగ్లిష్, గణితం, తెలుగుపై అడిగి తెలుసుకొని పరీక్షలు నిర్వహించారు. ఈ బృందంలో జిన్నారం ఎంఈఓ ప్రకాశ్, రిసోర్స్‌పర్సన్‌లు బ్రహ్మరుషి, రవీందర్, కృష్ణతో పాటు ఎంఈఓవెంకటేశ్వర్లు ఉన్నారు.

## 9నుంచి కేవీపీఎస్ జిల్లా శిక్షణ తరగతులు

**పుల్‌కల్(అందోల్):** సెప్టెంబర్ 9,10 తేదీల్లో సంగారెడ్డి జిల్లా కుల వివక్ష పోరాటసమితి జిల్లా శిక్షణ తరగతులను పుల్‌కల్ మండల పరిధిలోని సింగూర్ ఐబీలో ఏర్పాటు చేసినట్లు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో కేవీపీఎస్ దళితుల సమస్యలపై ఎలాంటి పోరాటం చేయాలి, సంఘం బలోపేతం ఎలా చేయాలి అనేదానిపై శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులతో పాటు సీపీఎం, సీఐటీయూ అనుబంధ సంఘాల నాయకులకు హాజరై దిశానిర్దేశం చేయనున్నారని జిల్లాలోని కేవీపీఎస్ కార్యకర్తలు ఈ శిక్షణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అయన కోరారు.

## నేడు తారా కళాశాలలో శిక్షణ తరగతులు

**కొండాపూర్(సంగారెడ్డి):** సంగారెడ్డిలోని తారా డిగ్రీకళాశాలలో గురువారం మున్సిపల్ కౌన్సిలర్లకు, ఉద్యోగులకు ఉదయం 10 గంటలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తారా కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రీజినల్ సెంటర్ ఫర్ అర్బన్ ఎన్విరాన్‌మెంట్ ఆఫ్ స్టడీస్ (ఆర్‌సీయూఈఎస్) హైదరాబాద్, తారా కళాశాల ప్రభుత్వ పాలన విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి శాసన సభ్యులు చింతా ప్రభాకర్ , జేసీ వాసం వెంకటేశ్వర్లు , ఆర్‌సీయూఈఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ పార్థసారథి, మున్సిపల్ చైర్మెన్ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ గోవర్ధన్ నాయక్, కమిషనర్ కుమారస్వామి పాల్గొంటారని తెలిపారు. ఈ వర్క్‌షాపు కన్వీనర్‌గా శంకర్ కుమార్ వ్యవహరిస్తారన్నారు. శిక్షణ కార్యక్రమంలో సుపరిపాలన, నాయకత్వపు లక్షణాలు, పట్టణీకరణ సమస్యలు, కౌన్సిలర్లు బాధ్యత, స్వచ్ఛభారత్ తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## జహీరాబాద్ మార్కెట్‌కు పెసర, మినుము

- పెసర ధర రూ.4,200 నుంచి రూ.5,001
- మినుములు రూ.4,121 నుంచి రూ.5,426



పెసర్లు

**జహీరాబాద్:** జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు విక్రయం నిమిత్తం రైతులు మినుము, పెసర ధాన్యాలను తరలించుకుంటున్నారు. బుధవారం మార్కెట్‌కు కొత్త ధాన్యం దిగుబడులు ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకు కళ తప్పిన మార్కెట్ యార్డు ధాన్యం రాబడులతో సందడిగా మారనుంది. బుధవారం పెసర క్వింటాలు ధర రూ.4,200 నుంచి రూ.5,001లు పలికింది. మినుముల ధర క్వింటాలుకు రూ.4,121 నుంచి రూ.5,421ల మేర పలికింది. ధాన్యం నాణ్యతను బట్టి కొనుగోలుదారులు ధాన్యానికి ధర నిర్ణయించారు. పెసర్లు 120 క్వింటాళ్లు, మినుములు 37 క్వింటాళ్లు మేర విక్రయం నిమిత్తం మార్కెట్‌కు తరలివచ్చింది. ఇదిలా ఉంటే శనగ, మొక్కజొన్న ధాన్యం కూడా రైతులు విక్రయం నిమిత్తం మార్కెట్‌కు తెచ్చారు. శనగలు విక్రయం నిమిత్తం 31 క్వింటాళ్ల మేర వచ్చింది. క్వింటాలు ధర రూ.5,200 నుంచి రూ.6,200ల మేర ధర పలికింది.

# ‘మిషన్ భగీరథ’ భేష్..

- మధ్యప్రదేశ్ చీఫ్ ఇంజినీర్ల కితాబు
- సింగూరు వద్ద ఇన్‌టెక్ వెల్ పనులను పరిశీలించిన బృందం
- మా రాష్ట్రంలోనూ అమలు చేస్తాం..



సింగూర్ వద్ద పంప్‌హౌస్‌ను పరిశీలిస్తున్న ఇంజినీర్ల బృందం

**పుల్‌కల్(అందోల్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్‌భగీరథ పథకం నిర్మాణం తీరు బాగుందని దీనిపై తాము అధ్యయనం చేసి మధ్యప్రదేశ్‌లో ప్రవేశ పెట్టడం కోసం గాను పరిశీలించేందుకు ఇక్కడికి వచ్చామని చీఫ్ ఇంజినీర్ల బృందం ప్రతినిధి శ్రీవాత్సవ్ తెలిపారు. బుధవారం మండలంలోని సింగూర్ ప్రాజెక్టుకు కుడి ఎడమవైపున నిర్మాణం అవుతున్న మిషన్ భగీరథ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతినిధి బృందం చీఫ్ ఇంజినీర్ శ్రీవాత్సవ్ మట్లాడుతూ గ్రామాలలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గాను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకం ఎలా ఉంది, నిర్మాణ పనుల తీరు, టెండర్ల వ్యవహారం తదితర వివరాలు స్వయంగా పరిశీలించడం కోసం ఇక్కడికి వచ్చామన్నారు. సింగూర్ వద్ద నిర్మాణం అవుతున్న ఇన్‌టెక్‌వెల్‌తోపాటు వాటర్‌ఫిల్టర్ బెడ్‌లను పరిశీలించామని వారు తెలిపారు. ఇక్కడ జరుగుతున్న పనులు బాగున్నాయని ప్రశంసించారు. పంపింగ్ కేంద్రంలో నేలపై తాము బెడ్ వేసే వారిమని కాని ఇక్కడ మాత్రం టైల్స్ వేయడం చూస్తే పనుల నాణ్యత అర్థమౌతోందన్నారు. ఇక్కడి నుంచి ఇంటింటికీ నీటి సరఫరా జరిగేతీరు, ఎక్కడ ఎన్ని ట్యాంక్‌లు నిర్మాణం చేశారనే విషయాలను సంగారెడ్డి జిల్లా చీఫ్ ఇంజినీర్ సురేష్ తమకు వివరించారని తెలిపారు. గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు తాగు నీటి అవసరాలకు గాను మిషన్‌భగీరథ పథకం మొదటి ఫేస్‌లో సరఫరా అవుతున్న గ్రామాలను పరిశీలించి నిర్వహణ ఎలా ఉందో అనే దానిపై తమ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్టు శ్రీవాత్సవ్ తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ విజయప్రకాశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో చేపట్టిన ఈ ప్రాజెక్టును వారి రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు గాను 10 మంది సభ్యులు గల చీఫ్ ఈఇంజినీర్ల బృందం ఇక్కడికి వచ్చారని తెలిపారు. వారు మొదటి రోజు మంగళవారం మిషన్‌భగీరథ పథకంపై ఉన్నతాధికారులతో హైదరాబాద్‌లో సమీక్షించారని బుధవారం క్షేత్రస్థాయిలో పనులు పరిశీలన చేయడం కోసం ఇక్కడికి వచ్చారని తెలిపారు.

### గడువుకంటే ముందే పనుల పూర్తి

మిషన్‌భగీరథ పథకం ద్వారా ప్రతీ గ్రామానికే కాకుండా ప్రతీ ఇంటికి తాగునీటిని సరఫరా చేయడం కోసం 2018 డిసెంబర్ నాటికి సమయం ఉన్నా అంతకంటే ముందే అంటే ఈ డిసెంబర్ 18 నాటికి జిల్లాలోని అన్ని గ్రామాలకు తాగునీటిని అందిస్తామని తెలిపారు. ఇందుకు ఇప్పటికే 80 నుంచి 90 శాతం పనులు పూర్తి అయ్యాయని మిగతావి మరో రెండు, మూడు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. 2018 డిసెంబర్ నాటికి రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు మిషన్‌భగీరథ పథకం ద్వారా ప్రతీ ఇంటికి నీటి సరఫరా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం కింద తాము ఎంత ప్రెషర్‌తో నీటి సరఫరా చేస్తే అంతే ప్రెషర్‌తో రెండు అంతస్తుల భవనం పైకి నీరు సరఫరా అవుతుందన్నారు. ఇందుకోసం తాము ఉపయోగించిన టెక్నికల్ పరిజ్ఞానాన్ని వారికి వివరించామన్నారు. మధ్యప్రదేశ్ బృందంలో ఏకే శ్రీవాత్సవ్ జనరల్ మేనేజర్ జబల్‌పూర్, రాఘవావస్తీ జనరల్ మేనేజర్ భూపాల్, పంకజ్ జనరల్ మేనేజర్ రాష్ట్ర ప్రధాన కార్యాలయం, జీపీ గోంట ఏజీఎం, సంజయ్‌వార్ద్య ఏఈ జబాల్‌పూర్, శ్యామ్‌వర్మ ఏఈ జబాల్‌పూర్, ప్రశాంత్‌శర్మ గ్వాలియర్, విశాల్ మహర ఎస్‌ఈ జబల్‌పూర్, ప్రదీప్ సేనా ఎస్‌ఈ భూపాల్‌తో పాటు సంగారెడ్డి జిల్లాకు చెందిన ఎస్‌ఈ విజయప్రకాశ్, రఘువార్ (ఈఈ సంగారెడ్డి నియోజకవర్గ ప్రాజెక్టు)డిప్యూటీ ఇంజినీర్ ప్రసన్నకుమార్ తో పాటు ఏఈ కృష్ణ ఉన్నారు.

## వెంకటాపూర్‌లో 111కేజీల లడ్డూ వేలం

**సదాశివపేట రూరల్(సంగారెడ్డి):** మండలపరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో నల్ల పోచమ్మ మందిరం వినాయకుడి నిమజ్జనం సందర్భంగా 111కేజీల లడ్డును బుధవారం వేలం వేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు దుర్గంపోయిన చిన్న పోచన్నముదిరాజ్, గ్రామఉపసర్పంచ్ ఒగ్గు శ్రీనివాస్, గ్రామపెద్దలు పెద్దపోచన్న, జెంజిరాల విజయ్ కుమార్, చిల్వేరి వెంకటేశం ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు.వేలం పాటలో ఆ విఘ్నేశ్వరుని లడ్డును దక్కించుకొనేందుకు గ్రామంలోని భక్తులు, ఆశావహులు పెద్దసంఖ్యలో ఉత్సాహం చూపించారు. పోటాపోటీగా సాగిన వేలం పాటలో అదే గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ ముత్యాల రమేష్ పద్మశాలి రూ28,500లకు ఆ లడ్డును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దికుంట మణెమ్మ,ఎంపీటీసీ గడ్డమీది బాలమణి, మాజీ సర్పంచులు క్రిష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు నరేష్ గౌడ్, మద్దికుంట శేఖర్, బారూరి శ్రీనివాస్, తుల్జయ్య తదితరులున్నారు.

రూ28,500లకు దక్కించుకున్న ముత్యాల రమేష్ పద్మశాలి



రమేష్‌కు లడ్డూను అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

## బతికున్న మొక్కలకే నిర్వహణ ఖర్చులు

**ఝరాసంగం(జహీరాబాద్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారంలో భాగంగా గ్రామాలలో నాటిన మొక్కలలో బతికి ఉన్న మొక్కలకే నిర్వహణ ఖర్చులు చెల్లించాలని జిల్లా ప్లాంటేషన్ మేనేజరు మణికుమార్, ఏపీడీ రాజులు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో వారు ఉపాధిహామీ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1కోటి 50లక్షల మొక్కలు నాటాలని నిర్దేశించామన్నారు. అందులో భాగంగా ఇప్పటి వరకు 1కోటి 10లక్షల88వేలు నాటడం పూర్తయ్యిందన్నారు. ఇప్పటి వరకు నాటిన మొక్కలకు, అందుకు తీసిన గుంతలకు సంబంధించిన కూలీ డబ్బులను త్వరగా చెల్లింపులు చేయాలన్నారు. గ్రామాలలో నాటిన ప్రతీ మొక్క వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని ఆదేశించారు. సర్వేయల్ రిపోర్టులను ప్రతి నెలా 25నుంచి 5వతేదీలోపు పొందు పర్చాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఎల్లయ్య, ఏపీఓ అశోక్‌కుమార్, ఏపీఆం బాలకృష్ణ, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ మణికుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ప్లాంటేషన్ మేనేజర్

## సాఫ్ట్‌బాల్‌లో జాతీయ స్థాయికి కేశవ్‌రెడ్డి విద్యార్థి



పి.మదన్

**సంగారెడ్డి రూరల్:** మండల కేంద్రమైన కంది శివారులోని కేశవ్ రెడ్డి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి పి.మదన్ సాఫ్ట్‌బాల్ అండర్ -14 విభాగంలో జాతీయస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల యాజమన్యం తెలిపింది. అండర్-14 విభాగంలో వరంగల్‌లో ఈ నెల జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడని తెలిపారు. విద్యార్థిని యాజమన్యం, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది.

## మహాగణపతికి ప్రత్యేక నైవేద్యాలు



విఘ్నేశ్వరుడికి 51 రకాల నైవేద్యాలు

**సంగారెడ్డి టౌన్:** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వీరభద్రనగర్ కాలనీ పరిధిలో వినాయకుడికి కాలనీవాసులు 51రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. కాలనీవాసులు తమ గృహాల్లో తయారు చేసిన నైవేద్యాలను గణపతికి సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.





ఝరాసంగం మండలం కుప్పానగర్ గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న స్తంభానికి తక్కువ ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. కంచె ఏర్పాటు చేయటం మరిచారు. చుట్టూ పిచ్చి గడ్డి మొలవటంతో ప్రమాదకరంగా మారింది. పశువులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది.

**వాట్సాప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

**మా ఫోన్ నంబర్ : 9948499244**

# చస్తే.. చావొచ్చినట్టే!

- శ్మశాన వాటిక లేక ఇబ్బందులు
- పలుమార్లు అధికారులకు ఫిర్యాదు
- పట్టించుకోని అధికారులు
- సమస్య తీర్చాలని స్థానికుల వినతి



గతంలో కేటాయించిన శ్మశాన వాటిక

**ఝరాసంగం(జహీరాబాద్):** మనిషి చనిపెతే పూడ్చటానికి నేల కరువు అవుతుంది. మనిషి జీవితకాలంలో సంపదించింది ఎది తనతో తీసుక్కెళ్లడు. తనతో పాటు ఉండేది ఆరడుగుల స్థలం మాత్రమే.. కాని మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలో శ్మశాన వాటిక లేకపోవటంతో గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో గ్రామ శివారులో 6గుంటల భూమిని ప్రభుత్వం శ్మశానవాటికకు కేటాయించింది. ప్రస్తుతం ఆ ప్రదేశంలో నిండిపోయింది. గ్రామంలో ఎవరైనా చనిపోతే ఎక్కడ ఖననం చేయాలో తెలియక ప్రజలు అవస్థలు పడుతున్నారు.

**పూడ్చిన స్థలంలోనే...**

ప్రస్తుతం గ్రామంలో ఎవరైనా చనిపోతే అప్పటికే పూడ్చిన స్థలంలోనే ఖననం చేయాల్సిందే. మరికొంత మంది తమ వ్యవసాయ క్షేత్రాల్లో ఖననం చేస్తున్నారు. గతంలో కేటాయించిన స్థలం తక్కువగా ఉండటంతో పూర్తిగా శవాలతో నిండిపోయింది. గ్రామంలో శ్మశాన వాటిక లేకపోవటంతో పలువురు పొలం వద్ద దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు.

**పలుమార్లు అధికారులకు వినతి...**

గ్రామంలో శ్మశాన వాటిన నిర్మించాలని పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేయటం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. అయినా అధికారులు మాత్రం పట్టించుకోవటం లేదని ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతిలో తీర్మానం చేసిన ఫలితం లేకుండా పోయింది.

**స్థలం కేటాయించాలి...**

ప్రస్తుతం గ్రామంలో శ్వశాన వాటికకు స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకుని స్థలం కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గత 20 సంవత్సరాలుగా ఉన్న స్థలం ప్రస్తుం సరిపోకపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ విషయమై పలు మార్లు అధికారులకు ఫిర్యాదు సైతం చేసినట్లు పేర్కొంటున్నారు. ఇప్పటికై నా అధికారులు చర్యలు తీసుకుని గ్రామంలో శ్మశాన వాటికకు స్థలం కేటాయించి నెలకొన్న సమస్యలను తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## న్యూస్ బాక్స్

### అందరికీ రుబెల్లా టీకా



పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

**న్యాల్‌కల్(జహీరాబాద్):** మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో కొనసాగుతున్న మీజిల్స్ రుబెల్లా టీకా పంపిణీ బుధవారం డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధి చినాజ్ పరిశీలించారు. న్యాల్‌కల్‌తో పాటు చాల్కిలోని పలు పాఠశాలల్లో చిన్నారులకు టీకా మందు వేస్తున్న తీరును ఆయన పరిశీలించి వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల టీకా ప్రాముఖ్యత తెలియక కొంత మంది తల్లిదండ్రులు తమ చిన్నారులకు టీకా మందును వేయించడం లేదని ఫలితంగా వారు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఆయన వెంట సీహెచ్ఓ మొగులయ్యతో పాటు వైద్య సిబ్బంది గోపిరాజ్, సుగుణ తదితరులు ఉన్నారు.

### నర్సరీని సందర్శించిన ఏపీడీ

**ఝరాసంగం రూరల్(జహీరాబాద్):** మండల కేంద్రంలో సిద్దాపూర్ రోడ్డు పక్కన తమ్మలి రాచప్ప వ్యవసాయ పోలంలో ఉన్న నర్సరీని జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం జహీరాబాద్ డివిజన్ ఎపీడీ రాజు సందర్శించారు. బుధవారం ఝరాసంగంలోని అటావి శాఖ ద్వారా ఏర్పాటు చేసిన నర్సరీని సందర్శించి నిర్వహాకులతో మాట్లాడారు. అవసరమైన వారికి స్థానిక ఎపీఓ అశోక్‌కుమార్‌కు అడిగి పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ శ్యామయ్య తదితరులు పాల్గొన్నారు.

### మార్కెట్‌కు సకాలంలో ధాన్యం తీసుకురావాలి

**జహీరాబాద్:** రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్‌కు సకాలంలో తీసుకురావాలని జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి దామోదర్ సూచించారు. మార్కెట్‌లో ఈ నామ్ ద్వారా క్రయ విక్రయాలు జరుపుతున్నందున మధ్యాహ్నం 12గంటల వరకల్లా మార్కెట్‌కు ధాన్యం తీసుకురావాలన్నారు సకాలంలో తీసుకువచ్చినట్లయితే సరైన ధరను కోట్ చేసేందుకు వీలుంటుందన్నారు.


మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...


# సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా




ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న వీఆర్ఏలు




ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

**ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్న**

**జహీరాబాద్ టౌన్:** తమను రెవెన్యూ శాఖ నుంచి వ్యవసాయశాఖలో విలీనం చేయరాదని వీఆర్ఏలు బుధవారం నిరసన తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని జహీరాబాద్, న్యాల్‌కల్, మొగుడంపల్లి, కోహీర్, ఝరసంగం మండలాల గ్రామ రెవెన్యూ సహయకులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంకు చేరుకుని ధర్నా చేశారు. వీరికి వీఆర్ఓలు, సీఐటీయూ నాయకులు సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు రాజయ్య మాట్లాడుతూ వీఆర్ఏలను వ్యవసాయశాఖలో కలపాలని సీఎం నిర్ణయం తీసుకొకుని బలవంతంగా రుద్దుతున్నారన్నారు. ఈ మేరకు ఆర్డీఓ కార్యాలయం సూపర్‌డెంట్ ప్రభువలుకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో వీఆర్ఓలు సిద్దారెడ్డి, సంజీవ్, రజనీకాంత్, వీఆర్ఏల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజ్, నాయకులు జైపాల్, రాజు, అంజన్న, భీమన్న, ఆశ్వాక్, వెంకటేష్, పరమేష్, డివిజన్ నాయకుడు మహీపాల్ పాల్గొన్నారు.

**డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీల ధర్నా**

**జహీరాబాద్ టౌన్:** తమ డిమాండ్లను పరిష్కడీరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు బుధవారం ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సీఐటీయూ కార్యాయలం వద్ద సమావేశమై అక్కడి నుంచి ర్యాలీగా ఆర్డీఓ కార్యాలయం వరకు చేరుకున్నారు. సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షడు రాజయ్య సంఘీబావంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు మహీపాల్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలకు మొమోలు జారీ చేయడం ఆపాలన్నారు.ఈ మేరకు ఆర్డీఓ కార్యాలయం అధికారికి వినతిపత్రం అందచేశారు. యూనియన్ నాయకులు గౌరమ్మ, శోభ, పద్మ, మల్లమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

# అధికారులపై చర్యలకు వినతి

**ఝరాసంగం(జహీరాబాద్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామానికి చెందిన ఆర్టీఐ కార్యకర్త బి.సంగమేశ్వర్ జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందించారు. బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరు కార్యాలయంలో ఆయన వినతిపత్రం అందించారు.

### ప్రారంభమైన కాంప్లెక్స్ సమావేశాలు

**న్యాల్‌కల్(జహీరాబాద్):** మండల పరిధిలోని చాల్కి, న్యాల్‌కల్, మిర్జాపూర్(బి), మెటల్‌కుంటలో బుధవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. మొదటి రోజున నిర్వహించిన సమావేశాల్లో అభ్యాసానాభివృద్ధి కార్యక్రమాలతో పాటు చదవడం, రాయడ, గుణింతాలు తదితర అంశాలపై సీఆర్‌పీలు జ్యోగి, గోపాల్ తదితరులు ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కాంప్లెక్స్ సమావేశాలు గురువారం కూడా నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ మారుతిరాథోడ్ తెలిపారు.

## లోకల్ వాయిస్

### ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం



**జహీరాబాద్ టౌన్:** మండలంలోని బుర్దిపాడ్ గ్రామంలో రోడ్డుపై పురాతన ఇనుప స్తంభం ఉంది. ఈ స్తంభానికి కరెంట్ సరఫరా అవుతుంది. షాక్ తగిలి కుక్కలు, మేకలు చనిపోయాయి. అధికారులకు ఫిర్యాదు చేయగా పాత స్తంభం పక్కన కొత్తగా సిమెంట్ స్తంభం ఏర్పాటు చేశారు. కానీ ఇంత వరకు ఇనుప స్తంభంకు ఉన్న తీగలను కొత్త స్తంభానికి బిగించడంలేదు. ఇటీవల గ్రామానికి వచ్చి డీఈఈ దృష్టికి తీసుకెళ్లతే కిందిస్థాయి అధికారికి ఫిర్యాదు చేయమన్నారు. వారు పట్టించుకొవడంలేదు.

–లాలప్ప, బుర్దిపాడ్



## వెండితెర



లై: మోహన్
11.30, 2.30, 6.30, 9.30

వివేకం: సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.

జయ జానకి నాయక: అనురాగ్
(11.30, 2.30, 6.30, 9.30)

## గోవులు తరలించకుండా చూడాలి

**న్యాల్‌కల్(జహీరాబాద్):** బక్రీద్ పండగ సందర్భంగా కర్ణాటక ప్రాంతం నుంచి హైదరాబాద్‌కు గోవులు తరించే అవకాశం ఉందని వాటిని తరలించకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని జనహిత ఏకోపాధ్యాయ జిల్లా ప్రముఖ్ ఓంకార్, న్యాల్‌కల్ మండల భజరంగదళ్ అధ్యక్షుడు ఏక్‌నాథ్ పాటిల్ కోరారు. బుధవారం న్యాల్‌కల్‌లో ఏర్పాటు చేసిన భజరంగదళ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. గంగ్వార్ వద్ద పోలీసులు చెక్ పోస్టు ఏర్పాటు చేసినప్పటికీ రాంతీర్ధ్, గుంజోటి, రుక్మాపూర్ తదితర ప్రాంతాల మీదుగా గోవులను తరిలించే అవకాశం ఉందన్నారు. వాటిని తరలించకుండా చర్యలు తీసుకోవాలని వారు పోలీ సులను కోరారు. కార్యకర్తలు దత్తు, దిలీప్‌కుమార్, రాకేష్, మోహన్, చిన్న, నాగేష్, సంగమేశ్వర్, పాండు, శివ, సంతోష్, క్రిష్ణ పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు బిల్లులపంపిణీ

**ఝరాసంగం(జహీరాబాద్):** స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా నిర్మించుకున్న వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల బిల్లులను గ్రామసర్పంచ్ హన్మంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్‌రావులు లబ్ధిదారులకు అందించారు. మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామ పంచాయతీలో లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎస్‌బీఎం పథకం ద్వారా 6మంది వ్యక్తిగత మరుగుదొడ్లను, ఇంకుడు గుంతలు 12 మంది నిర్మించుకోవటం జరిగిందన్నారు. గ్రామంలో 145 నిర్మించుకోవాల్సి ఉండగా ఇంకా 27 నిర్మించాల్సి ఉంటుందన్నారు.

## కేబుల్ తీగలు చోరీ

**న్యాల్‌కల్(జహీరాబాద్):** మండల పరిధిలోని గణేష్‌పూర్ గ్రామ శివారులో గల ఓ ఫాంహౌస్‌లో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ ట్రాన్స్ పార్మర్లను పగుల గొట్టి అందులోని కేబుల్ తీగలు, ఇతర సామాగ్రిని ఎత్తుకెళ్లారు. ఫాంహౌస్‌లో గల నాల్గు విద్యుత్ ట్రాన్స్ పార్మర్లను పగుల గొట్టి అందులోని కేబుల్ తీగలు, ఇతర సామాగ్రిని ఎత్తుకెళ్లారు.

## ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

**న్యాల్‌కల్(జహీరాబాద్):** మండల పరిధిలోని గంగ్వార్ చౌరస్తా వద్ద గల రైతుమిత్ర, న్యాల్‌కల్‌లోని ఉమర్ ఎరువులు, పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య బుధవారం తనిఖీ చేశారు. ఆమె రిజిస్టర్లను పరిశీలించారు.

## ధ్యానంపై అవగాహన



జహీరాబాద్ పట్టణంలోని నలంద విద్యాలయంలో విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కల్పించారు. బుధవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆశారాంబాపు ఆశ్రమం నుంచి వచ్చిన శిక్షకులు ధ్యానం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. కార్యక్రమంలో శిక్షకుడు మహారుషి, యాదవరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ విమల రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. - జహీరాబాద్

# అధ్యాపకుల కోసం విద్యార్థుల నిరసన

### బస్టాండ్ ఎదుట రాస్తా రోకో



ఆందోళన చేస్తున్న విద్యార్థులు

**జహీరాబాద్ టౌన్:** అధ్యాపకులను నియమించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉర్దూ మీడియం విద్యార్థులు బుధవారం నిరసన తెలిపారు. తరగతులను బహిష్కరించి జాతీయ రహదారిపైకి రాస్తారోకో చేశారు. దీంతో చాలా సేపటి వరకు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. జహీరాబాద్ టౌన్ ఎస్ఐ రాజశేఖర్ వచ్చి విద్యార్థుల మాట్లాడి నిరసన విరమింప చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉర్దూ తెలుగు మీడియంలు నడుస్తున్నాయి. మూడు సంవత్సరాల క్రితం అధనంగా ఉర్దూ మీడియం బాలికలకు సైన్స్ గ్రూపు మంజూరు చేయ డం జరిగింది. సైన్స్ గ్రూపుకు బోధించే రెగ్యులర్ అ ధ్యాపకులను నియమించలేదు. దీంతో గెస్టు లెక్చరర్లతో తరగతులు కొనసాగుతున్నాయి. జీతాలు లేక గెస్టు లెక్చరర్లు కూ డా కళాశాలకు సక్రమంగా రావడంలేదని, పాఠాలు బోధించే వారు లేక చదువులో వెనుకబడిపోతున్నామని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం నిరసన తె లుగా ఈ విద్యాసంవత్సరం నుంచి అధ్యాపకులను నియమి స్తామన్న అధికారులు పట్టించుకొవడంలేదని వాపోయారు. ఉర్దూ మీడియం రెగ్యులర్ అధ్యాపకులను నియమించి, కళా శాల భవనం నిర్మించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

## శాంతినగర్‌లో వైద్య శిబిరం



వైద్య శిబిరంలో పాల్గొన్న సంఘం నాయకులు

**జహీరాబాద్ టౌన్:** పట్టణంలోని శాంతినగర్ హనుమాన్ మందిరం వద్ద బుధవారం సంత్‌శ్రీ ఆశారాం బాపూజీ ఆశ్రమం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌కు చెందిన ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ రాధ వల్లభ యాదవ్ ఆధ్వర్యంలోని డాక్టర్ల బృందం పరీక్షలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్ర వరకు 400 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఆశారాం బాపుజీ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు.సేవా సంఘం నాయకులు యాదవరెడ్డి, విఠల్‌రావు, ఓంప్రకాష్ పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక శిబిరం

**న్యాల్‌కల్(జహీరాబాద్):**

వచ్చే నెల 4న స్వయం ఉపాధి కింద దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ లక్ష్మిబాయి తెలిపారు. 2017–18 సంవత్సరానికిగాను ఎస్సీ కార్పొరేషన్ కింద మండలానికి 48 యూనిట్లు మంజూరు కాగా 364 మంది నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకున్నారు. వారికి సెప్టెంబర్ 4న ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించే గుర్తింపు శిబిరానికి దరఖాస్తు చేసుకున్న వారు ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావాలని ఆమె కోరారు.

## ప్రారంభమైన ఇంటింటి సర్వే

**ఝరాసంగం(జహీరాబాద్):** రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు ఇంటింటి సర్వే బుధవారం ప్రారంభమయ్యింది. మండల కేంద్రమైన ఝరాసంగంలోని జంగమ వాడ నుంచి సర్వేను ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సర్వేలు నిర్వహించారు. సర్వేలో భాగంగా రైతులకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. పట్టామార్పిడి సమస్యలు, పేర్లు వంటి తప్పులను సేకరించి, పరిష్కరిస్తమని వీఆర్వోలు రామారావు, షాబొద్దీన్ తెలిపారు. కార్యక్రమంలో వీఆర్ఏలు దత్తు, నిజామొద్దీన్ గ్రామస్తులు సంగమేశ్, గుండప్ప, భద్రన్న, మహేశ్, సంగన్న, రాజు, పంచయ్యస్వామి, సిద్ధయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

## Zone Guide

### నేటి నుంచి 'హరితహారం'



**ఝరాసంగం(జహీరాబాద్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి మొక్కలను నాటుతున్నామని ఏపీడీ రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఝరాసంగం గ్రామంలోని నర్సరీని ఆయన ఎంపీడీఓ ఎల్లయ్యతో కలిసి తనిఖీ చేశారు. నర్సరీలలో ఉన్న మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతానికి నర్సరీలలో 15వేల టేకు మొక్కలు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బ్లాక్1, బ్లాక్2, బ్లాక్3 కేటగిరీలో మొక్కలు నాటుతామన్నారు. ముందుగా నాటేందుకు అనువుగా ఉన్న మొక్కలను నర్సరీల నుంచి తీసుకవెళ్లాలన్నారు. నాటిన మొక్కలను పరిరక్షించాలని ఆయన కోరారు. వారితో పాటు టీఏ శ్యామయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూ



### రుద్రయ్య స్వామి

అంశము: ఉచిత న్యాయ సహాయం

న్యాయసలహ కేంద్రం, కోహీర్



**సాక్షి:** మండలంలో ఉచిత న్యాయ సహాయ, సలహా కేంద్రం ఎప్పుడు, ఎక్కడ ప్రారంభించారు?

**న్యాయవాది:** మండల కేంద్రమైన కోహీర్ తహసీల్ కార్యాలయంలో 9 మార్చి 2017న ప్రారంభించాం?

**సాక్షి:** న్యాయ సహాయ కేంద్రంలో ఎవరు అందుబాటులో ఉంటారు?

**న్యాయవాది:** న్యాయ సలహా కేంద్రంలో ఒక న్యాయవాది, ఒక ప్యారా లీగల్ వలెంటీర్ అందుబాటులో ఉంటారు. మహిళలకు సంబంధించిన దరఖాస్తులు తీసుకోవడానికి గాను త్వరలో ఓ మహిళా అధికారిని నీయమించనున్నారు.

**సాక్షి:** ప్రజల ఆర్జీలు తీసుకోవడానికి ఎప్పుడు అందుబాటులో ఉంటారు?

**న్యాయవాది:** న్యాయ సేవా కేంద్రంలో ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండి దరఖాస్తులు తీసుకొంటామ. ఒకవేళ శనివారం సెలవుదినం అయితే, రెండో శనివారం వస్తే ఒక రోజు ముందుగా అంటే శుక్రవారమే దరఖాస్తులు తీసుకొంటామ.

**సాక్షి:** ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్నింటిని పరిష్కరించారు?

**న్యాయవాది:** ఇప్పటి వరకు 10 దరఖాస్తులు వచ్చాయి. 8 కేసులను పరిష్కరించాము.

**సాక్షి:** న్యాయ సలహా మరియు సహాయ కేంద్రం ఏర్పాటు యొక్క ముఖ్యమైన ఆద్దేశం ఏమిటీ?

**న్యాయవాది:** కేసులు కోర్టు వరకు వెళ్లకుండా ఇరువర్గాల అభిష్టం మేరకు స్థానికంగా ఖర్చులేకుండా సత్వర న్యాయం చేకూర్చడం కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యం.

**సాక్షి:** నిరుపేదలకు ఎలాంటి సేవలు అందిస్తారు?

**న్యాయవాధి:** పరిష్కారం కాగల కేసులను కేంద్రంలోనే పరిష్కరిస్తాము. ఒకవేళ కోర్టుకు వెళ్లితే బాధితుడు కోరుకొంటే ఉచితంగా న్యాయవాదిని సమకూర్చి న్యాయం జరిగేలా తోడ్పాడును అందిస్తాము.

– కోహీరా(జహీరాబాద్)

హలో సాక్షి..
జోగిపేట: 84650 19333,
పుల్‌కల్: 96666 91099,
రాయికోడ్: 94923 01547,
మునిపల్లి: 99630 72547
వట్‌పల్లి: 9705022828,

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..











మండల కేంద్రం రాయికోడ్‌లోని ప్రధాన రోడ్డుపై మట్టి పేరుకుపోయింది. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపం నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డు వరకు ఉన్న రోడ్డుపై పేరుకుపోయిన మట్టి, ఇసుకను తొలగించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలి. పంపిన వారు: ముత్యాల గణేష్, రాయికోడ్

### వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 84650 19333

## న్యూస్ బాక్స్

### ఉద్యమానికి టీబీఈఎస్‌ఎస్ సంపూర్ణ మద్దతు

**జోగిపేట(అందోల్):** సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సెప్టెంబర్ 1న తలపెట్టిన ఉద్యమానికి తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ (టీబీఈఎస్‌ఎస్) జిల్లా అధ్యక్షుడు మంజ్యానాయక్, అందోలు డివిజన్ అధ్యక్షుడు రగ్యానాయక్‌లు మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకొని పాత పెన్షన్ విధానం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ప్రధాన కార్యదర్శి చందర్‌నాయక్, దేవీసింగ్ నాయక్, రంజిత్ నాయక్, సర్వన్‌నాయక్‌లు వారి వెంట ఉన్నారు.

### మెప్మా పీడీకి పూర్తి స్థాయి కమిషనర్ బాధ్యతలు

**జోగిపేట(అందోల్):** జోగిపేట నగర పంచాయతీ కమిషనర్‌గా మోప్మా పీడీ అంబదాస్‌కు పూర్తి స్థాయి బాధ్యతలను అప్పగిస్తూ సీడీఎంఏ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈనెల 5వ తేదిన కమిషనర్‌గా పనిచేసిన దేవేందర్ సెలవుపై వెళ్లడంతో మోప్మా పీడీని ఇన్‌చార్జి కమిషనర్‌గా చేరేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. ఆయన బాధ్యతలను చేపట్టిన నాలుగోరోజునే దేవేందర్ తన సెలవులను రద్దు చేసుకొని తిరిగి బాధ్యతలను చేపట్టారు. తిరిగి అనారోగ్య కారణాలతో 15 రోజుల పాటు సెలవుపై వెళ్లడంతో తిరిగి పీడీ అంబదాస్‌కు పూర్తి స్థాయి బాధ్యతలను చెక్‌పవర్ తో సహ అప్పగిస్తూ సీడీఎంఏ అధికారులు ఉత్తర్వులను జారీ చేసారు.

### పత్తిచేనులో నీరు నిల్వలేకుండా చూసుకోవాలి

**రాయికోడ్(అందోల్):** ప్రస్తుత పరిస్థితుల్లో పత్తి పంట చేలలో నీరు నిల్వ లేకుండా సాగురైతులు తగిన చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ రైతులను కోరారు. సామవారం ఆయన సాక్షితో మాట్లాడుతూ ఆగస్టు నెలలో సాధారణం కంటే ఎక్కువగా వర్షాలు నమోదైనందన్నారు. నల్లరేగడి నేలల్లో నీరు నిల్వ ఉంటే పత్తి వేర్లు దెబ్బతిని మొక్కలు ఎండిపోయో ప్రమాదం ఉందన్నారు. ఈ సమస్యను అధిగమించడానికి నీరు నిలిచిన చేలల్లో యూరియా, 19,19,19 ఎరువులను నీటితో కలిపి పత్తి మొక్క పై భాగంలో పిచికారి చేసుకోవాలన్నారు. ఎకరా పత్తి పొలానికి 400 గ్రాముల యూరియా, కిలో 19,19,19 ఎరువును 200 లీటర్ల నీటిలో కలిపి మొక్క ఆకుల భాగంలో పిచికారి చేసుకుంటే వేర్లు కుళ్లిపోకుండా ఉంటాయన్నారు.

# కాలువలో తాగునీటి పైప్‌లైన్

- పొంచి ఉన్న ప్రమాదం
- ఆందోళనలో గ్రామస్తులు



మురికి కాలువలో పైప్‌లైన్



నీటిలో పైప్‌లను జాయింట్ చేసిన ప్రదేశం

**జోగిపేట(అందోల్):** అందోల్ గ్రామానికి సరఫరా అయిన సత్యసాయి మంచినీటి పథకం పైప్‌లైన్ మురికి కాలువలో మునిగి ఉండడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ముందు ఉన్న ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకులోకి చక్రియాల వద్దనున్న మంజీర నీరును తరలిస్తున్నారు. ఆ నీటిని గ్రామ ప్రజల దాహార్తి తీర్చేందుకు గాను డిస్ట్రిబ్యూషన్ లైన్‌కు కలిపారు. పాఠశాల ముందు ఉన్న పెద్ద మురికి గుంత మీదుగా పైప్‌లైన్ వెళ్లింది. ట్యాంకు నుంచి వచ్చే పైప్‌లైన్‌ను కుళాయిలకు తరలించే పైప్‌లైన్‌ను జాయింట్ చేసిన ప్రదేశం మురికి నీటిలోనే ఉండడం వల్ల రెండింటి మధ్య కొద్దిపాటి గ్యాప్ ఉన్నా మురికినీరు అందులోకి ప్రవేశించే ప్రమాదం ఉంది. ముందే వర్షాకాలం కావడం.. మురికి నీటి గుంతలో పైప్‌లైను ఉండడం వల్ల స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గత కొద్ది రోజుల క్రితమే ఈ మురికి గుంత ఏర్పడినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ నీటి వల్ల ప్రమాదం జరగక ముందే నగర పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. తాగేనీరు కలుషితమై అతిసారం సోకే అవకాశం ఉంది. గ్రామస్తులు అనారోగ్యానికి గురి కాకముందే పైప్‌లైన్‌ను మురికి కాలువలో నుంచి తొలగించేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. మిగిలిపోయిన మురికి కాలువను నిర్మించినటయితే ఆ ప్రదేశంలో మురికినీరు బయటకు కనిపించకుండా పోతుంది. నిర్మించిన కాలువపై నుంచి పైప్ లైన్‌ను వేసినట్లయితే ఇబ్బందులు తలెత్తవని కాలనీవాసులు చెబుతున్నారు.

### అధికారులకు తెలియజేస్తాం..

మురికి కాలువలో మంచినీటి పైప్‌లైన్ ఉన్నది వాస్తవమే. ఈ మధ్య కాలంలోనే ఆ మురికి గుంత ఏర్పడింది. ఆ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తాం. ఇప్పటి వరకైతే ఆ నీటిని సేవించడం వల్ల ఎలాంటి ప్రమాదం జరగలేదు. మురికి నీటిలో ఉన్నందున ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంది కాబట్టి నగర పంచాయతీ ఏఈని పిలిపించి తగు చర్యలు తీసుకుంటాము. ఇటీవలే మురికి కాలువను నిర్మించడం జరిగింది.

– తుడుం రాములు, నగర పంచాయతీ వైస్ చైర్మన్

# రాజకీయాల కోసమే రైతు కమిటీలు

అందోల్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి సంజీవరావు

**జోగిపేట(అందోల్):** వచ్చే ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాలు పొందేందుకే ప్రభుత్వం రైతు కమిటీలను వేసేందుకు నిర్ణయం తీసుకుందని అందోలు నియోజకవర్గ వైఎస్సాసీపీ ఇన్‌చార్జి బి.సంజీవరావు అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయంలో రైతులకు ఎంతో మేలు చేసినా ఇలా దిగుజారుడుగా వ్యవహరించలేదని ఆయన అన్నారు. రైతుల సమితి కమిటీల్లో అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న వారిని మాత్రమే చేర్చే అవకాశం ఉందన్నారు. రాజకీయాలకు సంబంధం లేకుండా ఉన్న వారిని కమిటీల్లో చేర్చితే ఫలితాలు వస్తాయన్నారు.ప్రతీ సారి ఎదోరకంగా ప్రజలను ప్రభుత్వంపై తిరగబడకుండా జిమ్మికులు చేస్తున్నాడని, వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు అన్ని వర్గాల ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఎన్నికల మానిఫెస్టోలో ఉన్న వాగ్దానాలను ఇప్పటి వరకు టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వచ్చే సంవత్సరం నుంచి ఎకరాకు నాలుగు వేలు చొప్పున ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించుకుందని ఆరోపించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు సింగూరు ప్రాజెక్టు ద్వారా సేద్యానికి నీరందకపోవడంతో అల్లాదుర్గం, రేగోడ్, టేక్మాల్ మండలాల్లో పంటలు పండించుకునే పరిస్థితి లేదన్నారు.

### మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

**రాయికోడ్(అందోల్):** మండలంలోని ఆయా గ్రామాల్లో స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్లు నిర్మించేందుకు గాను మంజూరు కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించినట్లు ఈజీఎస్ ఈసీ విష్ణువర్ధన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఇంటింటి సర్వేలో 1,600 కుటుంబాలకు మరుగుదొడ్లు లేనట్లు గుర్తించామన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి మంజూరు లభించగానే ఆయా గ్రామాల్లో నిర్మాణం వేగవంతం చేస్తామన్నారు.

# అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

జిల్లా సీఐటీయూ సహాయ కార్యదర్శి మొగులయ్య



వినతిపత్రం సమర్పిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

**జోగిపేట(అందోలు):** అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లకు పెన్షన్ గ్రాడ్యూటీని కల్పించాలని జిల్లా సీఐటీయూ సహాయ కార్యదర్శి మొగులయ్య కోరారు. బుధవారం జోగిపేటలోని తహసీల్దారు కార్యాలయంలో వినతిపత్రాన్ని గిర్దావర్ నయింకు అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీచర్లు, ఆయాలు పనిచేసిన కాలాన్ని పరిగణలోకి తీసుకొని బెనిఫిట్స్ అందించాలని ఆయన కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేస్తున్న సరుకులను రేషన్ షాపుల ద్వారా అందిచే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. 60 సంవత్సరాలు నిండిన టీచర్లు, ఆయాలకు తక్కువ బెనిఫిట్లను కల్పించి ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూస్తుందన్నారు. రేషన్ సరుకులను డీలర్లకు ఇవ్వడం వల్ల వేదింపులు పెరిగిపోతున్నాయని, రాజకీయ జోక్యం కూడా పెరుగుతుందన్నారు. ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ నిర్ణయాన్ని మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు స్వాతి అంగన్‌వాడీ కార్యకర్తలు శోభ, ఇందిర, సమస్త, అరుణలు పాల్గొన్నారు.

## లోకల్ వాయిస్

### డబుల్ రోడ్డు ఏర్పాటు చేయాలి



**మునిపల్లి(అందోల్):** మండలంలోని తాటిపల్లి గ్రామం నుంచి పిల్లోడి, పెద్దలోడి తదితర గ్రామాలకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేయాలి. సింగల్ రోడ్డు ఏర్పాటుతో ఆయా గ్రామాలప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సింగల్ రోడ్డుపై ఎదురుగా వస్తున్న వాహనంకు సైడ్ ఇవ్వడానికి ఇబ్బందిగా ఉంది. తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. చిన్న వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు ఆయా గ్రామాల్లో డబుల్ రోడ్డు వేయాలి.

**- సంగమేశ్వర్ (ఖమ్మంపల్లి)**



## వెండితెర



ఫిదా:
మోహన్
11.30, 2.30, 6.30, 9.30
బాహుబలి–2:
మహేశ్వరీ (11.30, 2.30, 6.30, 9.30)
పటేల్ ఎస్ఐఆర్: సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.
నిన్ను కోరి: అనురాగ్ (11.30, 2.30, 6.30, 9.30)

## పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

మునిపల్లి(అందోల్): వ్యక్తిగత మరుగు దొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని గొల్ల కుర్మ యాదవ సంఘం మండల నాయకులు చిటుకుల సంగయ్య సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కంకోల్‌లో ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా వ్యక్తి గత మరుగుదొడ్లు నిర్మించిన లబ్ధిదారులకు బిల్లుల మంజూరు చేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

## నో క్యాష్ బోర్డులు

మునిపల్లి(అందోల్): మండలంలోని ఆయా బ్యాంకులలో నో క్యాష్ బోర్డులు దర్శనం ఇస్తున్నాయి. బుధవారం మండలంలోని ఆయా గ్రామాల బ్యాంకుల్లో డబ్బులు తీసుకునేందు కోసం రైతులు, వ్యాపారులు వెళ్లగా డబ్బుల కొరత ఉందని బ్యాంకు అధికారులు చెప్పడంతో ఖాతాదారులు ఇబ్బందులు పడ్డారు.బ్యాంకు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. తగినంత నగదు అందుబాటులో ఉంచాలని వారు కోరుతున్నారు.

## వివరాలు నమోదు చేయించాలి

మునిపల్లి(అందోల్): రైతులు వారి వ్యవసాయ భూములకు సంబంధించి పట్టాపాస్‌బుక్, ఆధార్, బ్యాంకు అకౌంట్, ఫోన్ నంబర్లను రెవెన్యూ సర్వేలో నమోదు చేయించాలని గ్రామస్తులను తహసీల్దార్ పద్మావతి కోరారు. బుధవారం మండలంలోని అంతారం గ్రామంలో ఆయా గ్రామాల వీఆర్‌ఓలు రెండోరోజు రెవెన్యూ సదస్సులో భాగంగా ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా అహసీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సర్వే కార్యక్రమంను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులు అదేశాలు జారి చేశారన్నారు.

## బడిలో అసాంఘిక కార్యకలాపాలు




మండల పరిధిలోని బిజ్జీపూర్ ప్రాథమిక పాఠశాలలో కొద్ది రోజులుగా ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. పాఠశాలకు ప్రహరీ గేటు ధ్వంసం కావడంతో రాత్రి సమయంలో పాఠశాల ఆవరణలోకి ఆకతాయిలు ప్రవేశించి తరగతి గదుల్లోనే మద్యం సేవించి బాటిళ్లను ఆవరణలోనే పడేసి వెళ్లిపోతున్నారు. తరగతి గదులను శుభ్రం చేయించడంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. – వట్‌పల్లి(అందోల్)

# డిసెంబర్ నాటికి ఇంటింటికీ భగీరథ నీరు

అందోల్ శాసన సభ్యుడు బాబూమోహన్

వట్‌పల్లి(అందోల్): బంగారు తెలంగాణ సాకారం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అందోల్ శాసన సభ్యులు పి.బాబూమోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన వట్‌పల్లి మార్కెట్ యార్డులో వట్‌పల్లి, రేగోడ్, టేక్మాల్, అల్లాదుర్గ్ మండలాలకు చెందిన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వట్‌పల్లి మండలానికి చెందిన16, రేగోడ్ 33, అల్లాదుర్గ్12, టేక్మాల్ 30 మొత్తం 94 చెక్కులను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణ సాకారం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తూ దానిలో భాగంగానే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు. ఆడ పిల్లలను భారంగా బావించే పేద కుటుంబాలకు అండగా ఉండేందుకు పథకాలను ప్రభుత్వం ప్రవేశ పెట్టి భరోస కల్పించారన్నారు. తెలంగాణ రాష్ట్ర పండగా బతుకమ్మ కానుకగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి పేద మహిళకు చీరలను ప్రభుత్వం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. అందోల్ నియోజక వర్గానికి మొత్తంగా 80 వేల బతుకమ్మ చీరలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు.

**40 వేల ఎకరాలకు సాగునీరందించాం...**

రబీ సీజన్ మాదిరిగానే సింగూర్ జలాలను పుల్కల్, అందోల్ మండలాలకు సాగునీటి కాల్వల ద్వారా 40 వేల ఎకరాలకు సాగునీరు అందించామన్నారు. నియోజకవర్గం మొత్తంగా సింగూర్ జలాలను సాగునీరు అందించి సస్యశామలంగా చేస్తామన్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఇంటింటికి మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీరు అందించి ఎండా కాలంలో కూడా నీటి ఇబ్బందులు లేకుండా చుస్తామన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న బాబూమోహన్

**కమిటీలను త్వరగా పూర్తి చేయాలి...**

గ్రామ, మండల రైతు సమన్వయ సమితీల ఏర్పాటుపై సన్నహాలు ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని వ్యవసాయాధికారులకు సూచించారు. మార్కెట్ కారాయలయంలో నియోజకవర్గ వ్యవసాధికారులతో బాబూమోహన్ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఖమీద్దీన్, నాగభూషణం, ఎంపీపీలు మమత, ఇందిర, అల్లాదుర్గ్ ఎంపీడీఓ విద్యసాగర్, తహసీల్దార్లు స్వామి, రణా ప్రతాప్‌సింగ్, నాగేశ్వర్‌రావ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ అశోక్‌గౌడ్, ప్రతాప్‌లింగాగౌడ్, ఎంపీటీసీ సభ్యులు శివాజారావ్, యువజన విభాగం అధ్యక్షుడు బుద్ధిరెడ్డి, డైరెక్టర్లు ఖయ్యుం, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలి

మునిపల్లి(అందోల్): ఆయా గ్రామాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు శేఖర్, రాజుతో తదితరులు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. బుధవారం మండలంలోని మునిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను కలిసి సమస్యను వివరించారు. సమయానికి బస్సు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని వారు ప్రిన్సిపాల్‌ను కోరారు.

## పరిహారం చెల్లించాకే పనులు చేపట్టాలి

జేసీకి మహిళ రైతు వినతి

పుల్కల్(అందోల్): తన పట్టా భూమిలో నుంచి ఎలాంటి నోటీసు గాని పరిహారం చెల్లించాకుండానే రోడ్డు నిర్మాణం చేయడం సరైంది కాదని తనకు పరిహారం చెల్లించి పనులు చేసుకోవాలని బస్వపూర్‌కు చెందిన మహిళ కే.కమాల అనే రైతు జేసీకి మొర పెట్టుకుంది. ఈ మేరకు జేసీకి వినతిపత్రం అందజేసినట్లు తెలిపింది.పుల్కల్ మండలం ముద్దాయిపేట చౌరస్తా నుంచి బస్వపూర్ మీదుగా ముదిమాణిక్యం సమీపంలోని డబుల్ రోడ్డుకు కలిపేందుకు గాను ప్రస్తుతం ఉన్న సింగల్ రోడ్డు విస్తరణ చేస్తున్నాట్లు తెలిపింది. ఇందుకు గాను రోడ్డు విస్తరణ కోసం ఇటీవల సర్వే నిర్వహించిన అధికారులు గుంట, నుంచి ఐదు, ఆరు గుంటల భూమి పోయిన వారికి పరిహారం చెల్లించారని పేర్కొన్నారు. కాని తన పట్టా భూమి సర్వే నంబర్ 436లో గల దాట్లో నుంచి రోడ్డు వేస్తున్నాందున రెండున్నర ఎకరాల వరకు నష్ట పోతున్నామని తెలిపారు.

## Zone Guide

### నేడు వినాయకుల నిమజ్జనం

మునిపల్లి(అందోల్): ఈ నెల 31న మండలంలోని 8 గ్రామాల్లో సుమారు 20 వినాయక విగ్రాహాల నిమజ్జన కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు బుదేరా ఎస్ఐ కోటేశ్వర్‌రావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా వినాయకుల నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని భక్తులను కోరారు. ఇతరులకు ఇబ్బందులు కలగకుండా వినాయకులను మండపాల నుంచి నిమజ్జనం చేసే వరకు చూడాల్సిన బాధ్యత మండపాల నిర్వహకులపైనే ఉందన్నారు.



## బడికి వచ్చే విధంగా చూడాలి

మునిపల్లి(అందోల్):

విద్యార్థులందరు రెగ్యూలర్‌గా బడికి వచ్చే విధంగా ఉపాధ్యాయులు చూడాలని ఇన్‌చార్జీ ఎంఈఓ దశరథ్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండలంలోని బుస్సారెడ్డిపల్లి పాఠశాలను ఇన్‌చార్జీ ఎంఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల అటెండెన్స్ రిజిష్టర్‌తో పాటు పాఠశాలకు సంబంధించిన ఆయా రికార్డులను పరిశీలించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు భగత్, శ్రీశైలంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూ

నగారి శ్రీనివాస్
అంశం: పాఠశాలల నిర్వహణ
ఎంఈఓ రాయికోడ్



మండలంలోని ఆయా గ్రామాల ఉపాధ్యాయులు సమయ పాలన పాటించేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు మండల విద్యాధికారి నగారి శ్రీనివాస్ అన్నారు.

ప్రశ్న: ఈ ఏడాది మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎలా ఎంది?

ఎంఈఓ: మండలంలో 46 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 3,800 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. సకాలంలో పుస్తకాలు, యూనిఫారంలు, పంపిణీ చేశాం.

ప్రశ్న: ఉపాధ్యాయుల ఖాళీలు ఎన్ని ఉన్నాయి?

ఎంఈఓ: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 107 మంది ఉపాధ్యాయులుండాల్సి ఉండగా 70 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 68 మంది విద్యా వలంటీర్లను నియమించి విద్యార్థులు నష్టపోకుండా విద్యాబోధనను కొనసాగిస్తున్నాం.

ప్రశ్న: ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తున్నారా?

ఎంఈఓ: సమయ పాలన కచ్చితంగా పాటించేలా ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశాం. సమయ పాలన పాటించని వారిపై చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఎలా నిర్వహిస్తున్నారు?

ఎంఈఓ: మండలంలోని 42 పాఠశాలల్లో అక్షయ పాత్ర సంస్థ ద్వారా మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. మిగతా 4 పాఠశాలల్లో వంట మనుషుల ద్వారా మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందిస్తున్నారు.

ప్రశ్న: పాఠశాలల్లో కనీస సౌకర్యాల కల్పనపై ఎం చర్యలు తీసుకుంటున్నారు?

ఎంఈఓ: పలు పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నాం. – రాయికోడ్(అందోల్)

### బీటీ కాదు..బురద రోడ్డు



నాగల్‌గిద్ద మండలంలోని కరస్‌గుత్తి నుంచి ఎర్రబొగుడ కు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డంతా బురదమయమై నడిచే పరిస్థితి లేదు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

–మనూరు(నారాయణఖేడ్)

### వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90101 44464

# ఇక పల్లెల్లో పక్కాగా పారిశుద్ధ్యం

- 14వ ఆర్థిక సంఘం నిధులతో మురుగు కాల్వల నిర్మాణం
- ఇప్పటికే పలు గ్రామాల్లో పూర్తయిన పనులు
- ఇటీవల తడ్కల్, ఘన్‌పూర్‌లో భూమిపూజ చేసిన ఎమ్మెల్యే
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



దామర్‌గిద్దలో కొనసాగుతున్న మురుగు కాల్వ నిర్మాణం

కంగ్టి(నారాయణఖేడ్):

పారిశుద్ధ్య పనులు నిర్వహించి పల్లెలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం నడుంబిగించింది. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు 14వ ఆర్థిక సంఘం నిధులు 2017–18 ఆర్థిక సంవత్సరం మొదటి విడత నిధులు మంజూరయ్యాయి. గత ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నిధులు సైతం నిర్దేశిత పనులకే వెచ్చించాలన్న నిబంధన మేరకు మండలంలోని 19 గ్రామ పంచాయతీల ఖాతాల్లోనే దాదాపుగా రూ. 76,33,863 మూలుగుతున్నాయి. ఈ నిధులతో సర్పంచ్‌లు ఇటీవల మురికి కాల్వల నిర్మాణం, రక్షిత మంచినీటి పైప్‌లైన్ల మరమ్మతులు, వీధిల్లో ఎల్‌ఈడీ బల్బులు, డూమ్‌ల ఏర్పాటు తదితర పనులు చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పనులు ప్రారంభమయ్యాయి. దామర్‌గిద్దా, నాగుర్(బీ), తుర్కవడ్‌గాం, గాజుల్‌పాడ్ తదితర గ్రామాల్లో పనులు పూర్తయ్యి బిల్లులు కూడా అవుతున్నట్లు సమాచారం. మంగళవారం ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి మండలంలోని తడ్కల్, ఘన్‌పూర్ గ్రామాల్లో సైడ్ డ్రైనేజీ నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించారు. మండలాల విభజనలో కంగ్టి మండలంలో ప్రస్తుత కామారెడ్డి జిల్లాలోని బాబుల్‌గాం గ్రామపంచాయతీ చేరింది. కాగా ఆరు గ్రామ పంచాయతీలు సిర్గాపూర్ మండలంలోకి చేర్చారు. 14వ ఆర్థిక సంఘంలో గత ఏట ఉన్న నిధులకు తోడు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 88,93,625 అయా గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమయ్యాయి. ఈ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు ఈఓపీఆర్డీ నాగేశ్వర్‌రావు తెలిపారు. గ్రామ పంచాయతీలకు సమకూరిన జనరల్ ఫండ్‌తో చేపట్టాల్సిన పనులు నిర్వహించడంతో పాటు 14వ ఆర్థిక సంఘం నిధులు పూర్తి స్థాయిలో నిర్దేశిత అభివృద్ధికోసమే ఖర్చుపెట్టాలని అధికారులు అయా సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల్లో మురికి కాల్వల నిర్మాణం పనులు ముమ్మరంగా కొనసాగుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### పంచాయతీల అభివృద్ధి



గతంలో వలే నిధులు ఇష్టారీతిన ఖర్చు చేయకుండా చేపట్టాల్సిన పనులకే వెచ్చిస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో ముఖ్యంగా మురికి కాల్వల నిర్మాణం, ఎల్‌ఈడీ దీపాల ఏర్పాటు, మంచినీటి పైప్‌లైన్ల మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకున్నాం.

–నాగేశ్వర్‌రావు, ఈఓపీఆర్డీ, కంగ్టి మండలం

### మురుగు కాల్వల నిర్మాణానికి ప్రాధాన్యం



గ్రామంలో మురికి కాల్వలు మురికి కూపాలుగా ఉండేవి. వర్షం కురిస్తే నీరు వీధుల్లో పారుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో ప్రజల ఇబ్బందులు తొలగించడానికి మురుగు కాల్వల నిర్మాణాన్ని చేపట్టాం.

–దత్తాత్రిరావు, సర్పంచ్, దామర్‌గిద్దా

### 15 ఏళ్లుగా ఎవరూ పట్టించుకోలేదు



మా కాలనీలో మురుగు కాల్వలు నిర్మించాలని ఎన్ని సార్లు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదు. ఇటీవల మురుగు కాలవ్వల నిర్మాణానికి భూమిపూజ చేయడం సంతోషకరం. పనులు నాణ్యతో చేపట్టి త్వరగా పూర్తిచేయాలి.

–రమేష్ గౌడ్, తడ్కల్

## న్యూస్ బాక్స్

### గ్రామాల్లో లక్ష్మీ పండగ

నారాయణఖేడ్: నారాయణఖేడ్ ప్రాంతంలో బుధవారం లక్ష్మీ పండగ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. భాద్రపద మాసంలో అష్టమి రోజున పండగను జరుపుకోడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, బొమ్మల కొలువులు ఏర్పాటుచేసి భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవీని పూజించారు.

### పీఆర్టీయూ అధ్యక్షుడిగా సంజీవరెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): పీఆర్టీయూ కల్హేర్ మండలాధ్యక్షుడిగా సంజీవరెడ్డి ఎన్నికయ్యారు. బుధవారం మండలంలోని మాసాన్‌పల్లిలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. మండల ప్రధాన కార్యదర్శిగా నర్సింలును ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియెట్ అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, జిల్లా అద్యక్షులు కోండల్‌రెడ్డి, షబ్బీర్, నర్సింగ్, రామయ్య, శివనాయక్, శ్రీనివాస్‌రెడ్డి, సామేల్, ధూమనాయక్, శ్రావణి, సుందరమ్మ పాల్గొన్నారు.

### నూతన జిల్లాల ప్రకారం ఉపాధ్యాయుల భర్తీ చేపట్టాలి

కంగ్టి(నారాయణఖేడ్): ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన జిల్లాల ప్రకారమే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కంగ్టి మండలంలో నిరుద్యోగ డీఎస్సీ అభ్యర్థులు తహశీల్దార్ రాజయ్యకు వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి జిల్లాల ప్రకారం నియామకాలు జరిపితే వెనుక బడిన కంగ్టి, నారాయణఖేడ్ లాంటి ప్రాంతాల అభ్యర్థులకు నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శివానందస్వామి, సవిత, సూర్యకాంత్, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీగా మార్చాలని తీర్మానం



సర్పంచ్,సెక్రెటరీకి తీర్మాన పత్రం అందిస్తున్న ఖాజాపూర్ వాసులు

సిర్గాపూర్(నారాయణఖేడ్): తమ గ్రామాన్ని నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలని మండలంలోని ఖాజాపూర్ గ్రామస్తులు తీర్మానం చేశారు. ఇప్పటివరకు గ్రామం సుల్తానాబాద్ గ్రామ పంచాయితీలో ఉంది. గ్రామస్తులు సర్పంచ్, గ్రామ అధికారులను కలవాలన్న దాదాపు ఎనిమిది కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. బుధవారం సర్పంచ్ అధ్యక్షతన జరిగన సమావేశంలో గ్రామస్తులు తమ గ్రామాన్ని పంచాయతీగా ఏర్పాటు చేయాలని తీర్మాణం చేసి సెక్రటరీ రూపగౌడ్, సర్పంచ్ అనురాధ రాజుపటేల్‌కి గ్రామస్థులు వార్డు సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసి తీర్మాన పత్రాలను అందించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ..గ్రామంలో 1873 జనాభా ఉండగా, 930 మంది ఓటర్లు ఉన్నారని. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి సుల్తానాబాద్ పంచాయితీ నుండి తమ గ్రామాన్ని తొలగించి నూతన పంచాయితీ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గోరిబీ, రెహానాబేగమ్, తులసిబాయి, సీ.హెచ్.బాలయ్య, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## లోకల్ వాయిస్

### మధ్యాహ్న భోజన బిల్లులు మరిచారా..?



మనూరు(నారాయణఖేడ్): మూడు నెలలుగా మధ్యాహ్న భోజన బిల్లులు అందడం లేదు. దీంతో విద్యార్థులకు భోజనం అందించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. బిల్లులు విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకుంటలేరు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బిల్లులు చెల్లించాలె.

–నర్సమ్మ, బాదల్‌గాం


మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..



## వెండితెర



నారాయణఖేడ్:
షెట్కార్ సువర్ణ: ఫిదా
11.30, 2.30,6.15, 9.15,
వెంకటేశ్వర : గౌతమ్‌నంద
11.30, 2.30,6.15, 9.15,
జోగిపేట :
వెంకటేశ్వర 70 ఎంఎం:
హంతకుడు
11.15, 2.15, 6.15, 9.15

## న్యూస్ బాక్స్

### రేషన్ డీలర్ ఆకస్మిక మృతి

**మనూరు(నారాయణఖేడ్):** నాగల్‌గిద్దా మండలం గూడూరు రేషన్ డీలర్ అర్జున్ (55) బుధవారం సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందాడు. మండలంలోని డీలర్లు, రెవెన్యూ సిబ్బంది డీలర్ మృతి పట్ల సంతాపం ప్రకటించారు.

### టీఆర్‌ఎస్ నేతకు పరామర్శ

**నారాయణఖేడ్:** ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొందిన టీఆర్ ఎస్ నాయకులు గంగారాంను నారాయణ ఖేడ్ ఇన్‌చార్జి సర్పంచ్ నజీబ్, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవీందర్‌నాయక్, టీఆర్‌ఎస్ నాయకులు నవాబ్ బుధవారం పరామ ర్శించారు. గంగారాం త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు.

### ప్రారంభమైన అఖండ హరినామ సప్తాహం

**కంగ్టి(నారాయణఖేడ్):** మండలంలోని తుర్కవడ్‌గాంలోని శ్రీహనుమాన్ మందిరంలో బుధవారం నుంచి అఖండ హరినామ సప్తాహ ప్రారంభమైనట్లు గ్రామ ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. నిత్యం ఉత్సవంలో భాగంగా భజనలు, కీర్తనలు, హరిజాగరణ, హరిపాఠ్ కార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం గాథపూజ, బుధవారం నాడు గోపాల కాల , అన్నదానం నిర్వహించారు.

### పోస్టర్ ఆవిష్కరణ

**సిర్గాపూర్(నారాయణఖేడ్):** మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతన చట్టం అమలు దాని ప్రకారం వేతనాలు చెల్లించాలని సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం సిర్గాపూర్‌లో సెప్టెంబర్ మూడు నుంచి షెట్కార్ ఫంక్షన్ హాల్ జరగనున్న మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా మహస భల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ బాధ్యులు నర్సింలు, చిరంజీవి, అరుణ్‌కుమార్, కార్మికులు లచ్చమ్మ, దుర్గమ్మ, అమీనా బేగం, బాగవ్వ, సాయవ్వ, రుక్కవ్వ పాల్గొ న్నారు.



**గణపయ్యకు. ఘన వీడ్కోలు..**

మండలంలోని బెల్లాపూర్ పాఠశాల విద్యార్థులు గణేశ్ మహారాజ్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. విగ్రహం ఎదుట విద్యార్థులు నిర్వహించిన కోలాటం, నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. మనూరు(నారాయణఖేడ్)

# బదిలీపై వెళ్తున్న అధికారిణికి సన్మానం

**నారాయణఖేడ్:** తోటి ఉద్యోగుల సహకారంతోనే ఏ అధి కారైనా సక్రమంగా విధులు నిర్వర్తించగలరని సహాయ సాంఘిక సంక్షేమ అధికారిణి (ఏఎస్‌డబ్ల్యూఓ) శశికళ అన్నారు. ఏఎస్‌డబ్ల్యూఓ శశికళ ఆర్మూర్‌కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా స్థానిక వార్డెన్లు ఆమెను బుధవారం నారాయణఖేడ్‌లో ఘనంగా సన్మాణించారు. కార్యక్ర మంలో టీఎన్‌జీవో సంఘం అధ్యక్షులు చంద శ్రీనివాస్, వార్డెన్లు సంతోష్, రాజిరెడ్డి, రాజ్‌కమల్, రవితేజ, నర్సింహులు, రామప్ప, రజిత, రేఖ పాల్గొన్నారు.



నారాయణఖేడ్: మాట్లాడుతున్న ఏఎస్‌డబ్ల్యూఓ శశికళ

**సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు..**

**కల్హేర్(నారాయణఖేడ్):** విధి నిర్వహణలో ఉద్యోగులు చేసిన సేవలతోనే వారికి గుర్తింపు వస్తుందని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ భాస్కర్ అన్నారు. బుధవారం కల్హేర్ పీహెచ్ సీలో అటెండర్‌గా పనిచేస్తున్న వెంకమ్మ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకమ్మను పీహెచ్‌సీ సిబ్బంది, బంధువులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ నారాయణ, ఫార్మసిస్టు ఎండీ. జబ్బర్, సూపర్‌వైజర్లు మానిక్యాం, మేరి, సిబ్బంది ఉదయ్, రాము, బాలమణి, శాంత, రేణుక, లలిత పాల్గొన్నారు.

# దండాలయ్యా..దీవించయ్యా..

**నారాయణఖేడ్:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోపాటు గ్రామాల్లో నెలకొల్పిన వినాయక మండపాల్లో వినాయకులు పూజలందుకుంటు న్నారు. పలు వినాయక విగ్రహాలను బుధవారం తెల్లవారు జామున నిమర్జనం చేశారు.

**కల్హేర్(నారాయణఖేడ్):** గణేష్ నవరాత్రి ఉత్సవాలు మండ లంలో ఘనంగా కొనసాగుతున్నాయి. బాచేపల్లిలో ప్రతిష్టించిన రైతు వినాయకుడికి భక్తులు, చిన్నారులు ప్రత్యే కంగా పూజలు చేస్తున్నారు.

**సిర్గాపూర్(నారాయణఖేడ్):** మండలంలోని కడ్పల్, వాసర్, ముబారక్‌పూర్, సిర్గాపూర్, చీమల్‌పాడ్, పోచాపూర్ తదితర గ్రామాల్లో నవరాత్రుల్లో ఆరోవరోజైన గురువారం గణపతికి భక్తులు ఘనంగా పూజలు చేశారు. పలు మండపాల వద్ద సాంస్కృతిక కార్యకలాపాలు నిర్వహించారు



నారాయణఖేడ్: నిజాంపేట్‌లో భక్తుల పూజలు



సిర్గాపూర్: ఖాజాపూర్ లో పూజలందుకుంటున్న గణపయ్య



కల్హేర్: బాచేపల్లిలో రైతు వినాయకుడికి పూజలు

## Zone Guide

### నేడు నిజాంపేట్‌లో మహా అన్నదానం

**నారాయణఖేడ్:** నారాయణఖేడ్ మండ లంలోని నిజాంపేట్‌లో గరీబ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద గురువారం మధ్యాహ్నం మహా అన్నదాన నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. ప్రత్యేక పూజలు సైతం నిర్వహించనున్నట్లు వారు చెప్పారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని నిర్వాహకులు కోరారు

### నేడు ప్రధానోపాధ్యాయుల సమావేశం

**కంగ్టి(నారాయణఖేడ్):** మండలంలోని ప్రాథ మిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గురువారం మండల కేంద్రం కంగ్టిలోని ఎమ్మార్సీలో గురువారం మధ్యాహ్నం నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని మండల విద్యాధికారి మల్లేషం తెలిపారు. మధ్యాహ్న భోజన నివే దికలు, విద్యా వాలంటీర్ల హాజరు శాతం, ఎల్ ఈపీ గ్రేడింగ్ రిపోర్టులతో సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

## ఇంటర్వ్యూ



రంగారావు
అంశం : హరితహారం
ఏపీఓ, మనూరు



**ప్రశ్న:** ఉపాధిహామీ కింద ప్రస్తుతం ఏయో పనులు కొనసాగుతున్నాయి?

**జవాబు:** ప్రస్తుతం హరితహారం పనులు చేస్తున్నాం.

**ప్రశ్న:** మండలంలో ఇప్పటి వరకు ఎన్ని మొక్కలు నాటారు?

**జవాబు:** దాదాపు రెండు లక్షలకు పైగా నాటాం.

**ప్రశ్న:** ఏవైనా పండ్ల చెట్లు నాటారా?

**జవాబు:** ప్రస్తుతం పండ్ల చెట్లు ఏమి నాటలేదు. డీఆర్‌డీఏ, ఐకేపీ వారు ప్రతీ ఇంటికి అయిదు చొప్పున హోసీడ్ ద్వారా మామిడి, నిమ్మ, జామ వంటి చెట్లను అందించారు.

**ప్రశ్న:** నర్సరీలో మొక్కలు తరలడంలేదని పలువురు అంటు న్నారు?

**జవాబు:** మండలంలో ఉన్న రెండు నర్సరీలో రెండు లక్షల మొక్కల పెంపకం జరిగింది. రోజువారిగా వాటిని తరలిస్తు న్నాం.

**ప్రశ్న:** మండలంలోని కమలాపూర్, ఘట్‌లింగంపల్లి, ఏస్గీ చెరువు గట్లపై చెట్లు కన్పించడం లేదు?

**జవాబు:** సంబందిత చెరువు గట్లపై ఈత చెట్లను నాటెందుకు తగు చర్యలను తీసుకుంటున్నాం. ఇప్పటికే ఎక్సైజ్ పోలీసులకు సమాచారం ఇచ్చాం. వారి అద్వర్యంలో ఈత వనాలు నాటెందుకు తగు ప్రణాళికలు సిద్ధం చేశాం. త్వరలోనే మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభిస్తాం.

**ప్రశ్న:** ఉపాధి కూలీలకు గత మూడు నెలలుగా బిల్లులు అందడం లేదు?

**జవాబు:** ఉపాధి కూలీల బ్యాంకు ఖాతాలకు ఆధార్ నంబర్‌ను అనుసందానం చేయకపోవడంతో డబ్బులు రాలేదు. ప్రతీ అకౌంట్‌కు ఆధార్‌ను అనుసందానం చేస్తున్నాం. త్వరలోనే డబ్బులు అందుతాయి.

–మనూరు(నారాయణఖేడ్)

హలో సాక్షి..

పటాన్‌చెరు : 9550408956
పటాన్‌చెరుటౌన్: 7207725678
జిన్నారం: 9966540811
రామచంద్రాపురం: 9348222999

సాక్షి
సంగారెడ్డి
గురువారం | ఆగస్టు | 31 | 2017

మన పటాన్‌చెరు





## ప్రమాదకరంగా స్పీడ్ బ్రేకర్



రామచంద్రాపురం పట్టణంలోని నాగులమ్మ ఆలయం సమీపంలో జాతీయ రహదారిపై స్పీడ్ బ్రేకర్ వేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. స్పీడ్ బ్రేకర్‌పై ఎలాంటి రంగులు వేయకపోవడంతో రాత్రి వేళల్లో స్పీడ్ బ్రేకర్ కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. – రామచంద్రాపురం(పటాన్‌చెరు)

### వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9550408956

# ఎవరికీ పట్టని పరిశుభ్రత



ఆంధ్రాబ్యాంక్ దారిలో రోడ్డుపై మురికినీరు

- రోడ్డు పై పారుతున్న డ్రైనేజీ నీరు
- లోపించిన పారిశుద్ధ్యం
- ఆస్పత్రుల పాలవుతున్న పట్టణ ప్రజలు

**పటాన్‌చెరుటౌన్:** పటాన్‌చెరు పట్టణ ప్రాంతంలో పారిశుద్ధ్యం లోపించడంతో పట్టణంలోని వివిధ ప్రాంతాల ప్రజలు విష జ్వరాలబారిన పడుతున్నారు.పటాన్‌చెరు పట్టణంలోని శ్రీరాంనగర్, మీట్ మార్కెట్‌తో పాటు పలు కాలనీల్లో పారిశుద్ధ్యం లోపించింది. ఓ వైపు నాలాల పూడిక తీయకపోగా మరోవైపు రోడ్లపై ఉన్న చెత్తా చెదారాన్ని సైతం తొలగించకపోవడంతో కాలనీల్లో చెత్త పేరుకుపోవడమే గాకుండా దుర్గంధం వ్యాపిస్తోంది. ప్రజలు రోగాలబారిన పడుతున్నారు.ఒక బుధవారం రోజే పట్టణానికి చెందిన పది మందికి జ్వరాలు సోకినట్లు ఈ ప్రాంతంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చెబుతున్నారు.పరిస్థితి రోజు రోజుకూ విషమిస్తున్నా అధికారుల చర్యలు మాత్రం అంతంత మాత్రంగా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు.

### రోడ్డు పైకి చేరిన డ్రైనైజీ నీరు...

పట్టణంలోని ఆంధ్రబ్యాంక్ వెళ్లే దారిలో జాతీయ రహదారి రోడ్డు పక్కన సర్వీస్ రోడ్డులో డ్రైనైజీ నీరు రోడ్డుపై పారడంతో పాదచారులకు, ద్విచక్రవాహన దారులకు ఇబ్బందికరంగా మారింది.ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకవెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు తెలిపారు.అసలే వర్షాకాలం ఒక వైపు వర్షపు నీరు, మరో వైపు డ్రైనైజీతో కలసి రోడ్డు పై నిలవడంతో ప్రజలు ఇబ్బంది కరంగా మారింది. డ్రైనైజీ నీరు రోడ్డు పై పారి దుర్వాసన వస్తోందని ప్రజలు తెలిపారు.



పాత మార్కెట్‌లో పేరుకుపోయిన చెత్త

### అధికారులు తక్షణమే స్పందించాలి



మీట్ మార్కెట్‌తో పాటు పలు కాలనీల్లో చెత్త పేరుకపోయిన విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు.ఎక్కడికక్కడే చెత్త కుప్పలు పేరుకుపోవడంతో ఈగలు, దోమలు ఉధృతం అవుతున్నాయి.అధికారులు తక్షణమే స్పందించాలి.

–స్థానికుడు విక్రమ్ యాదవ్

### రోడ్డుపై డ్రైనేజీ నీటిని తొలగించాలి



మురుగు నీరు రోడ్డు పై రావడంతో పాదచారులకు, ద్విచక్రవాహన దారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సంబంధిత అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. అధికారులు నిర్లక్ష్య దోరణివల్లే ఈ సమస్య ఏర్పడుతోంది. రోడ్డుపైకి మురుగునీరు రాకుండా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి. – కుమార్, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు

## న్యూస్ బాక్స్

### బీజేపీని బలోపేతం చేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

**పటాన్‌చెరు:** పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని బీజేపీని మండల స్థాయిలో బలోపేతం చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పటాన్ చెరు పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గానికి కొత్తగా ఇన్‌చార్జి పదవీ బాధ్యతలు తీసుకున్న నర్సింగ్‌రావును వారు సన్మానించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పటాన్‌చెరు మండల పరిధిలోని 59 పోలింగ్ బూత్ కమిటీలను నియమిస్తామన్నారు. నియోజకవర్గం పరిధిలో బీజేపీని గొప్పగా అదరిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌గుప్తా పాల్గొన్నారు.

### డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

రామచంద్రాపురం (పటాన్‌చెరు): భారతినగర్ డివిజన్‌ను అందరికి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ వెన్నవరం సింధూఆదర్శరెడ్డి అన్నారు. బుధవారం భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజీ కాలనీలో రూ.10 లక్షలతో చేస్తున్న భూగర్భ డ్రైనేజీ పనులను అమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించడంలో తనవంతు కృషి చేస్తున్నామన్నారు. ప్రధానంగా భూగర్భ డ్రైనేజీ, త్రాగునీటి వ్యవస్థను ఆదునీకరిస్తున్నామని వివరించారు. త్రాగు నీటి సమస్యను పరిష్కరించేందుకు మినరల్‌వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసి తక్కువ ధరకు మినరల్‌వాటర్‌ను అందిస్తున్నామన్నారు. డివిజన్‌లో మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి, వార్డు సభ్యులు తిలవాత్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

## సీజీఆర్ ద్వారా సేవా కార్యక్రమాలు

**జిన్నారం(పటాన్‌చెరు):** సీజీఆర్ ట్రస్టు ద్వారా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ట్రస్టు అధినేత చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. సీజీఆర్ ట్రస్టు ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం గుమ్మడిదల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా టై, బెల్టులను అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తమ ట్రస్టు ద్వారా అన్ని వర్గాల నిరుపేద ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని నిరుపేద విద్యార్థులను కూడా అదుకునే విధంగా నోటుపుస్తకాలు, టై, బెల్టులు, షూలతో పాటు ఇతర వస్తువులను కూడా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, తులసీదాస్, బాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, పద్మారెడ్డి, ప్రవీన్‌రెడ్డి, కరుణాకర్‌గౌడ్, కిష్టయ్య, మహేశ్‌లతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోకల్ వాయిస్

### రోడ్డుపై పారుతున్న డ్రైనేజీ



**పటాన్‌చెరు:** రామచంద్రాపురం భేల్ బస్ డిపో రోడ్ నెంబర్ 5లోని హైటెన్షన్ వైర్ల కింద డ్రైనేజీ వాటర్ పొంగి పొర్లుతోంది. ఆ సమస్యను ఎవరూ పట్టించుకోవడంలేదు. కార్పొరేషన్ అధికారులు ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలి. రోడ్లపై మురికి నీరు పారుతున్న పట్టించుకోవడం లేదు. చిన్న పిల్లలు, విద్యార్థులు ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. మురికి నీరు డ్రైనేజీ నుంచి పొంగి పొర్లుతుండటంతో ఆ ప్రాంతంలో మురుగు కంపు కొడుతోంది. – హర్షగౌడ్

## వెండితెర




**లై:**
రుక్మిణి 70ఎం.ఎం
(పటాన్‌చెరు)
11.15, 2.15, 6.15, 9.15
**జయ జానకి నాయక:**
వెంకటేశ్వర 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
**జయ జానకి నాయక:**
సంగీత(రామచంద్రాపురం )
**ఫిదా:**
జ్యోతి 70ఎం.ఎం.
**జయ జానకి నాయక:**
జ్యోతి(బొల్లారం)

## న్యూస్ బాక్స్

### శునకాలతో బెంబేలు



**భెల్ టౌన్‌షిప్‌లో శునకాల స్వైర విహారం**

రామచంద్రాపురం(పటాన్‌చెరు):

భెల్ టౌన్‌షిప్‌లో శునకాలు స్వైర్య విహారం చేస్తున్నాయి. దాంతో రాత్రి వేళల్లో కాలనీవాసులు బయటకు రావాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇళ్ల ముందు చెప్పులు ఉంటే వాటిని శునకాలు నోట కరుచుకుపోతున్నాయి. వాహనాలు వెళ్లినప్పుడు వారి వెంట పడి దడ పుట్టిస్తున్నాయి. దీంతో వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా భెల్ టౌన్‌షిప్ పరిపాలన అధికారులు స్పందించి శునకాల సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

### పాత పెన్షన్ విధానం కావాలంటూ సెలవు చీటీ

**పటాన్‌చెరు:** పాత పెన్షన్ విధానం కావాలంటూ తాము ఖిలాఫత్ దివస్ పేరిట నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఉద్యోగ సంఘం నాయకులు తెలిపారు. బుధవారం వారు పటాన్‌చెరు ఎంపీడీఓకు ఓ వినతి పత్రం సమర్పించారు.తమ కోరికను వ్యక్తం చేస్తూ ఖిలాఫత్ దివస్ రోజున అంటే సెప్టెంబర్ ఒకటిన మూకుమ్మడి సెలవు రోజును కోరుతున్నామన్నారు. అందులో భాగంగానే ఎంపీడీఓకు సెలవు చీటీని ఇస్తున్నట్లు చెప్పారు. సెలవు పెట్టిన వారిలో స్థానిక ఎంపీడీఓ ఉద్యోగులు, ఆయా సంఘం నాయకులు శ్రీధర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ప్రమాదకరంగా మారిన రోడ్డు



పటాన్‌చెరు పట్టణంలోని మార్కెట్ రోడ్డు అధ్వానంగా మారింది. పైప్‌లైన్ కోసం తీసిన గుంతను సరిగా పూడ్చకపోవడంతో మూడు రోజులుగా వాహనాలు ఈ గుంతలో దిగబడ్డాయి. స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకవెళ్లినా పట్టించుకోవడం లేదని మార్కెట్ వాసులు తెలిపారు. దీంతో రోడ్డు మొత్తం బురదమయమై ద్విచక్రవాహనదారులు అదుపుతప్పి కింద పడుతున్నారని స్థానికులు తెలిపారు. – పటాన్‌చెరు టౌన్

## వాడవాడలా గణపతి పూజలు




పటాన్‌చెరు: హనుమాన్‌యూత్ ఆధ్వర్యంలో..



జిన్నారం: కిష్టాయిపల్లిలో..



జిన్నారం: బొల్లారంలో అన్నదానం



రాంచంద్రాపురం: మల్లికార్జున్‌నగర్‌లో..

**సాక్షినెట్‌వర్క్:** నియోజకవర్గంలో గణేశ్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రాత్రిపూట మండపాలవద్ద భజనలు, భక్తిపాటలతో వీధులన్నీ సందడిగా మారాయి. పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామం గణేష్‌గడ్డ ఆలయంలో నవరాత్రుల్లో స్వామివారిని రోజుకోరకంగా దర్శనమిస్తూ భక్తులు అలరిస్తున్నాడు. రామచంద్రాపురంలో పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మల్లికార్జున నగర్ కాలనీలోని వినాయక మండపం వద్ద గణపతి హోమం నిర్వహించారు. .జిన్నారం మండలంలోని బొల్లారం గ్రామంలో స్థానిక యువజన సంఘం నాయకులు ఏర్పాటు చేసిన వినాయకుడి సన్నిధిలో టీఆర్‌ఎస్ మండల పార్టీఅధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

## గొర్రెల కాపరులు ఆర్థికంగా ఎదగాలి



**పటాన్‌చెరు:** ప్రభుత్వం ఇస్తున్న గొర్రెలను కాపారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బాగా ఎదగాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన పటాన్‌చెరు పట్టణంలో గొల్ల బస్తీలో గొర్రెల యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని ఆషూర్ ఖానాను ప్రారంభించారు. అంతకుముందు పట్టణంలోని డిగ్రీ కళాశాల వద్ద నిర్మించిన దుకాణ సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సేవలందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శంకర్‌యాదవ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుష్పనాగేశ్ యాదవ్,నాయకులు పాల్గొన్నారు.

**పేదోళ్ల ఇంటి కల నేరవేరనుంది**

**రామచంద్రాపురం (పటాన్‌చెరు):** పేదోళ్ల ఇంటి కల త్వరలో నేరవేరనుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగులపల్లి, కొల్లూరు గ్రామాల్లో రెండు పడకల ఇళ్ల నిర్మాణం చేపట్టే భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామచంద్రాపురం, పటాన్‌చెరు మండలంలో పేదల కోసం రెండు పడకల ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట నేరవేర్చడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ముందుందని ఆయన అన్నారు. ఎవ్వరూ చేయని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి దేశానికి ఆదర్శంగా నిలిచేవిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. పేదల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా నాయకులు, అధికారులు కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్.యాదగిరియాదవ్, జెడ్పీటీసీ సభ్యులు రాములుగౌడ్ పాల్గొన్నారు.

## Zone Guide

### నేటి ధర్నాను జయప్రదం చేయండి

**రామచంద్రాపురం (పటాన్‌చెరు):** వెలిమెల గ్రామంలోని అవుటర్‌రింగ్ రోడ్డు వద్ద గురువారం ధర్నా నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే కె.సత్యనారాయణ తెలిపారు. బుధవారం వెలిమెల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెలిమెల గ్రామంలోని అవుటర్ రింగ్ రోడ్డు వద్ద ర్యాంప్‌ను అభివృద్ధి చేయాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. అవుటర్‌రింగ్ రోడ్డు నిర్మాణ సమయంలో నాగులపల్లి, వెలిమెల గ్రామాల మధ్యలో రైల్వే లైన్ ఉండడంతో సర్వీసు రోడ్డును అక్కడ వరకు వేసి రైల్వేట్రాక్‌పై బ్రిడ్జి వేయకుండా అధికారులు వదిలివేశారని తెలిపారు. అప్పట్లో తాము ధర్నాలు చేయడంతో మట్టితో ర్యాంప్ రోడ్డును అభివృద్ధిపర్చారని వివరించారు. అప్పటి నుంచి నేటి వరకు ఈ సమస్యను ఎవరూ పట్టించుకోలేదని దీంతో రైతులు పోలాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదే మాదిరిగా తెల్లాపూర్ నుంచి కోల్లూరు రింగ్ రోడ్డు వరకు ఉన్న రేడియల్ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గురువారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నర్సింగ్‌రావు, రాష్ట్ర మాజీ సైనికుల విభాగం కన్వీనర్ మల్లెపల్లి రాజేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలిగిరి, గ్రామ ఉపసర్పంచ్ వై.నరేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

### సమస్యలను దృష్టికి తీసుకురండి

**రామచంద్రాపురం (పటాన్‌చెరు):** భారతినగర్ డివిజన్‌లోని కాలనీలలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కార్పొరేటర్ వెన్నవరం సింధూఆదర్శ్‌రెడ్డి కోరారు. బుధవారం ఎంఐజీ కాలనీవాసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డిల సహకారంతో మరిన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూ

**అంశం: గొర్రెల పంపిణీ**



**మహ్మద్ బాసిత్**
**పశువైద్యాధికారి, అమీన్‌పూర్**

**ప్రశ్న:** మండలంలో ఎన్ని యాదవ సంఘాలు ఉన్నాయి ?
**పశువైద్యాధికారి:** అమీన్‌పూర్ మండలంలో మొత్తం నాలుగు యాదవ సహకార సంఘాలు ఏర్పాడ్డాయి. కిష్టరెడ్డి పేట, అమీన్‌పూర్, సుల్తాన్‌పూర్, వడక్ పల్లిలు యాదవ సంఘాలు ఉన్నాయి.
**ప్రశ్న:** ఎంత మంది యాదవులు సంఘంలో సభ్యత్వం తీసుకున్నారు?
**పశువైద్యాధికారి:** లాటరీలో 225 మంది సభ్యులు పాల్గొనగా 113 మంది యాదవులు సభ్యత్వం తీసుకున్నారు.
**ప్రశ్న:** మండలంలొ ఇప్పటి వరకు ఎన్ని గ్రామాల్లో గొర్రెలను పంపిణీ చేశారు ?
**పశువైద్యాధికారి:** మండలంలో ఇప్పటి వరకు కిష్టరెడ్డి పేట,అమీన్‌పూర్,సుల్తాన్‌పూర్,వడక్ పల్లి మొత్తం నాలుగు గ్రామాల్లో గొర్రెలను పంపిణీ చేశాం.
**ప్రశ్న:** ఎంత మంది లబ్ధిదారులకు ఇచ్చారు ?
**పశువైద్యాధికారి:** సుమారు 113 మంది లబ్ధిదారులకు అందజేశాం.
**ప్రశ్న:** గొర్రెల కాపరులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటీ?
**పశువైద్యాధికారి:** ఇతర ప్రాంతాలను నుంచి తీసుకొచ్చిన గొర్రెలకు టీకాలు,నట్టల నివారణ మదులు వేయించాలి. ఆరోగ్యపరమైన సందేహాలు ఉంటే పశువైద్యాధికారిని సంప్రదించాలి.
**ప్రశ్న:** రైతుల అభివృద్ధికి మీరు ఇచ్చే సందేశం ఏంటి?
**పశువైద్యాధికారి:** రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను ఏర్పాటుచేసుకొని ఆర్థికంగా ఎదగాలి.

– పటాన్‌చెరు టౌన్



సదాశివపేట మండల పరిధిలోని పెద్దాపూర్ రోడ్డు నుంచి కొండాపూర్, తొగరుపల్లి గ్రామాలకు వెళ్లే చౌరస్తా వద్ద రోడ్డు గుంతలు పడి, వాటిలో వర్షపునీరు నిలవడంతో వాహనదారులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై పడిన గుంతలను పూడ్చాలని వాహనదారులు, బాటసారులు కోరుతున్నారు.

**వాట్సాప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

**మా ఫోన్ నంబర్ : 8501925249**

# శిథిలావస్థలో గ్రంథాలయం

సదాశివపేట రూరల్(సంగారెడ్డి)

దాదాపు 32 సంవత్సరాల క్రితం నిర్మించిన సదాశివపేట గ్రంథాలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. దీంతో వర్షం పడితే చాలు తడిసిముద్దవుతుంది. పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సదాశివపేట శాఖ గ్రంథాలయ భవనాన్ని అప్పటి ఎమ్మెల్యే పి.రామచంద్రారెడ్డి 1986లో ప్రారంభించారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా, గ్రంథాలయం విషయాన్ని మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు. గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరి, పురాతన భవనంలో కొనసాగుతున్న అడిగే నాథుడే కరువయ్యారు.



శిథిలావస్థకు చేరిన గ్రంథాలయం



వర్షానికి లోపల తడిసిన గోడలు

**తడుస్తున్న పుస్తకాలు**

భవనం లోపలకి వర్షంనీరు చేరడంతో పుస్తకాలు సైతం తడిసిపోతున్నాయి. రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గేటు గోడ కూలిపోయింది. గ్రంథాలయంలో 1096 మంది సభ్యులు ఉండగా వారికీ అవసరమైన 16,119 రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. అనేక సార్లు పాఠకులు, నిరుద్యోగ యువకులు పలుమార్లు ప్రజాప్రతినిధులు,ాఅధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకునే వారు కరువయ్యారు.

**కుర్చీలు కూడా లేవు..**

గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవు. మూత్రశాలలు, తాగునీరు లేక పాఠకులు పడుతున్న బాధలు వర్ణణాతీతం. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి గ్రంథాలయ భవనాన్ని నూతన భవనంగా మార్చేలా కృషి చేయాలనీ పాఠకులు, ప్రజలు కోరుతున్నారు.

## నూతన భవనాన్ని నిర్మించాలి



ప్రస్తుతం గ్రంథాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. అధికారులు వెంటనే స్పందించి నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించాలి. వర్షం పడితే కనీసం పేపర్ చదవలేని పరిస్థితి ఉంది.

– పురం శివ, పాఠకుడు

## మౌలిక సౌకర్యాలు లేవు



గ్రంథాలయంలో కనీస సౌకర్యాలు కల్పించాలి. మూత్రశాలలు, తాగునీరు లేకపోవడంతో పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠకులు పడుతున్న ఇబ్బందులను అధికారులు ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి.

–ప్రభాకర్ ,పాఠకుడు

## అధికారుల దృష్టికి తీసుకెళ్లాం



గ్రంథాలయం శిథిలావస్థకు చేరిన విషయాన్ని ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళాం. వర్షం కురిస్తే భవనం తడుస్తుంది. దీంతో పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే జేసీ సందర్శించి, వివరాలను సేకరించారు.

–తారాసింగ్,లైబ్రేరియన్

## న్యూస్ బాక్స్

### ఇన్సూరెన్స్ చెక్కు పంపిణీ

**సదాశివపేట రూరల్(సంగారెడ్డి):** మండల పరిధిలోని సిద్దాపూరుకు చెందిన ఎరుకల నాగన్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో రూ. 1.5 లక్షల పాలసీ తీసుకోని గత కొన్ని నెలల్ల క్రితం సదాశివపేటలోని ప్రమాదవశాత్తు మరణించాడు. దింతో నామినిగా ఉన్న అయన భార్య మంగమ్మకు రూ.3లక్షల ఇన్సూరెన్స్ చెక్కును కంపెనీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రాము బుధవారం ఆరూర్ గ్రామంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంపెనీ డెవలప్ మెంట్ ఆఫీసర్ నాయబ్ గౌడ్, సదాశివపేట బ్రాంచ్ మేనేజర్ పద్మారావు, సునీత, నారాయణ తదితరులున్నారు.

### సీపీఎస్ రద్దుకు పీఆర్ ఉద్యోగుల మద్దతు

**సంగారెడ్డి అర్బన్:** సీపీఎస్ విధానాన్ని రద్దు చెయాలని సెప్టెంబర్ 1న సమూహిక సెలవుల్లో పాల్గొని మద్దతు ఇస్తామని పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుర్యకాంత్, కె.వేణుగోపాల్‌లు ప్రకటనలో తెలిపారు.

### మహాసభను జయప్రదం చేయాలి

**కొండాపూర్(సంగారెడ్డి):** సెప్టెంబర్ 3న నారాయణఖేడ్‌లో నిర్వహించే మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఆసంఘం నాయకులు గంగామణి ఒక ప్రకటనలో కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాన్ని, గుడ్లకు అదనంగా బడ్జెట్ పెంచాలని, అవసరమైన గ్యాసును సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కనీస వేతనంగా రూ.18 వేలు ఇవ్వాలని , గ్రామాలలో మధ్యాహ్న భోజన కార్మికులపై జరుగుతున్న రాజకీయ వేధింపులు ఆపాలన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

# సమస్యలను పరిష్కరిస్తాం

## మున్సిపల్ చైర్ పర్సన్ పట్నం విజయలక్ష్మి

**సదాశివపేట(సంగారెడ్డి):** మున్సిపల్ పరిధిలోని అధ్వానస్థితిలో ఉన్న రోడ్లను సీసీ రోడ్లుగా నిర్మించడంతో పాటు రోడ్లపై నీరు నిలువకుండా మురుగునీటి సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ పట్నం విజయలక్ష్మి అన్నారు. బుధవారం మున్సిపల్ సర్వసభ్య సమావేశ నిర్వహించారు. పలువరు కౌన్సిలర్లు, మాట్లాడుతూ రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారిందని వివరించారు. పిట్టలకేరిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఎందుకు చేపట్టడం లేదని కొందరు అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ కాంట్రాక్టు, ప్యానల్ కమిటీల సభ్యులను ఏన్నుకునేందుకు ఈ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. సభ్యులు తమతమ అభిప్రాయలను తెలుపుతూ కాంట్రాక్టు, ప్యానల్ కమిటీల సభ్యులను ఎన్నుకోవాలని చైర్ పర్సన్ సభ్యులకు సూచించారు. 7గురు సభ్యులుగల కాంట్రాక్టు కమిటీ సభ్యులుగా పి. విశ్వనాథం 20వ వార్డు, ఎస్.కే కలీం 14వ వార్డు, ఉల్లిగడ్డ ఛాయ 22 వార్డు, వాజీద్ 11వ వార్డు, ఖుద్దుస్ ఖురేషి 2వ వార్డు, నల్ల జయరాములుగౌడ్ 6వ వార్డు, నల్ల శివలక్ష్మి 16వ వార్డు సభ్యుల ఎన్నిక ఏకగ్రీవమైంది. అదే విధంగా 7గురు సభ్యులుగల మున్సిపల్ ప్యానల్ కమిటీ సభ్యులు చింత గోపాల్ 5వ వార్డు, బలరామ్ మేఘన 8వ వార్డు, ఎన్. శ్రీనివాస్ 12వ వార్డు, తుమ్మలపల్లి అనురాధ 13వ వార్డు, ఎ. అనంతమ్మ 15వ వార్డు, జంగిలి భిక్షపతి 23వ వార్డు, వోదేల మాణిక్‌రావు 18వ వార్డు కౌన్సిలర్లను ఎన్నుకున్నారు. ఎన్నుకోబడిన కాంట్రాక్టు, ప్యానల్ కమిటీల సభ్యుల కాలపరిమితి ఒక సంవత్సరం ఉంటుందని కమిషనర్ తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్ పర్సన్ పట్నం విజయలక్ష్మి

## లోకల్ వాయిస్

### ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి



**సదాశివపేట(సంగారెడ్డి):** పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రమౌతోంది. ప్రధానంగా శాస్త్రీరోడ్, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా, సిద్దాపూర్‌గౌని, ఎస్‌బీఐ బ్యాంకు వద్ద ట్రాఫిక్ సమస్యలతో వాహనదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుమీద ద్విచక్ర వాహనాలు పెట్టడం, కార్లు జీపుల వల్ల రాకపోకల వల్ల ట్రాఫిక్‌జామ్ అవుతోంది. పోలీసులు చర్యలు తీసుకోవాలి.

–హరిప్రసాద్‌గౌడ్

12



మన సంగారెడ్డి

సాక్షి సంగారెడ్డి

గురువారం | ఆగస్టు | 31 | 2017

## వెండితెర



**ఫిదా:**
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

**గౌతమ్‌నంద:**
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00

**లై:** సితార

**జయ జానకి నాయక:**
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15, 6.15, 9.15

**నేనే రాజు నేనే మంత్రి:**
మహేశ్వరి

## న్యూస్ బాక్స్

### జీఓలను సవరించాలి

**సంగారెడ్డిక్రైం:** కాల పరిమితి ముగిసిన జీఓలను సవరించి వాటి స్థానంలో నూతన జీఓలను తీసుకురావాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బీరం మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ పరిశ్రమలోని 65 సంస్థలో 50 రంగాల జీఓలు కాల పరిమితి ముగిసి 8 సంవత్సరాలు గడుసిందన్నారు. వాటిని సవరించి కొత్త జీఓలు తీసుకువాడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కార్యక్రమంలో బాగారెడ్డి, సాయిలు, ప్రసన్న, బాల్‌రాజ్, శ్రీనివాస్‌రెడ్డి, దేవ రాజు, లక్ష్మారెడ్డి, మల్లేశం, ప్రవీణ్, నాగ భూషణం తదితరులు పాల్గొన్నారు.

### రోడ్లను శుభ్రం చేయాలి

**సదాశివపేట(సంగారెడ్డి):** పట్టణ పరిధిలోని గణేశ్ మండపాలు, ఈద్గాలకు వెళ్లే దారులను శుభ్రం చేయించాలని అల్ ఇండియా ఇన్సాఫ్ పట్టణ అధ్యక్షుడు రఫీయొద్దిన్, కార్యదర్శి మహ్మద్ హుస్సేన్‌లు కోరారు. ఈ దారుల్లో మురుగునీరు లేకుండ శుభ్రం చేయించాలన్నారు. ఈ మేరకు వారు బుధవారం మున్సిపల్ కమిషనర్ ఇస్వాక్‌ఆబ్ ఖాన్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం, తాజోద్దిన్, నాయకులు బషీర్, ఖుర్షిద్, బురాన్, వాజిద్, అన్వర్‌లు పాల్గొన్నారు.

### పదోన్నతులు కల్పించినందుకు కృతజ్ఞతలు

**సంగారెడ్డి టౌన్ :** పూర్వ మెదక్ జిల్లాలో పని చేస్తున్న సమయంలో ఉద్యోగుల కోరిక మేరకు మూడు జిల్లాల్లో వివిధ కేడర్లలో ఏర్పడ్డ ఖాళీలను ప్రమోషన్‌ల ద్వారా భర్తీ చేయాలని అభ్యర్థించారు. నోడల్ అధికారి కలెక్టర్ మాణిక్క రాజ్ కణ్ణన్ పదోన్నతులు కల్పించినందుకు తెలంగాణ రెవెన్యూ సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వై.శివప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పదోన్నతులకు సహకరించిన జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు, డీఆర్వో రఘురాం శర్మ, కలెక్టరేట్ ఏఓ కృష్ణారెడ్డి, ఉమర్‌పాషా, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



### వర్షం నీటితో సమస్యలు

ప్రభుత్వ తారా డిగ్రీ కళాశాల సమీపంలో రోడ్డు మరమ్మతులకు నోచుకోవడం లేదు. గుంతల్లో వర్షం నీరు నిలవడంతో ప్రయాణికులకు, పాదచారులకు ఇబ్బందిగా మారింది. రాజంపేట, బైపాస్ రోడ్డు నుంచి పలు గ్రామాలకు వెళ్లే రోడ్డును వెంటనే బాగు చేయాలని పలువురు కోరుతున్నారు.

– సంగారెడ్డి అర్బన్

# రోడ్డు సర్వేను అడ్డుకున్న రైతులు

**సంగారెడ్డి రూరల్ :** జాతీయరహదారిపై మామిడిపల్లి చౌరస్తాపై నుంచి మహారాష్ట్రలోని నాందేడ్– అకోలా రోడ్డు నిర్మాణానికి బుధవారం నిర్వహిస్తున్న సర్వేను మామిడిపల్లి రైతులు అడ్డుకున్నారు. రోడ్డు ఏర్పాటులో తమకు జీవనాధరమైన భూములు కోల్పోకుండా సర్వేను నిర్వహించాలని వారు కోరారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ గోవర్ధన్ మామిడిపల్లికి చేరుకొని రైతులతో చర్చించారు. రోడ్డు మ్యాప్‌ను నేషనల్ హైవే అథారిటీ అధికారులు నిర్ణయించారన్నారు. ఈ మ్యాప్ ప్రకారం సర్వే నిర్వహిస్తే ఎవరి భూములు ఎంత మేర పోతున్నాయో తెలుస్తుందన్నారు. రోడ్డు ఏర్పాటులో భూములు కోల్పోతున్న వారికి న్యాయం జరిగేలా ఉన్నతాధికారులకు వివరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అందుచేత సర్వేకు సహకరించాలని రైతులను కోరారు. రోడ్డు విస్తరణలో సేకరిస్తే తమకు ఇబ్బంది అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే చేయడం వలన



రైతులతో చర్చిస్తున్న తహసీల్దార్ గోవర్ధన్

భూములు కోల్పోతున్న వివరాలు స్పష్టమవుతాయని , రైతులకు నష్టం జరగకుండా న్యాయం జరిగేలా నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందజేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దన్నారు. దీంతో శాంతించిన రైతులు సర్వే చేసేందుకు సుముఖత వ్యక్తం చేశారు. రైతులతో జరిగిన చర్చల్లో సర్పంచ్ సుగుణమధు, గిర్దవర్ కార్తీక్, వీఆర్వో శ్రీనివాస్, సర్వేయర్లు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి కోసం ఇంటర్వ్యూలు

**సంగారెడ్డి రూరల్ :** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు బుధవారం సంగారెడ్డి మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. సంగారెడ్డి పూర్వ మండలంలోని 27 గ్రామపంచాయతీల నుంచి 145 మంది దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు సంగారెడ్డి ఎస్‌బీఐకి ఆరు యూనిట్ల మంజూరి లక్ష్యం కాగా 47 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఏపీజీవీబీకి ఐదు యూనిట్లు లక్ష్యం కాగా 9 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు ఎంపీడీఓ జయలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ సంధ్య, సూపరింటెండెంట్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు చేయాలి

**సదాశివపేట(సంగారెడ్డి):** సిద్దాపూర్ కాలనీకి వెళ్లే బీటీ రోడ్డు గుంతలుపడి నిత్యం రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి నాయకులు అంబిక, యాదగిరిలు పేర్కొన్నారు. గుంతలుపడిన రోడ్డుకు మరమ్మతులు చేయాలని విద్యార్థులు బుధవారం కళాశాల నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఇస్వాక్‌ఆబ్‌ఖాన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతలు పడిన రోడ్డుపై సిద్దాపూర్ కాలనీ, సిద్దాపూర్ ప్రజలు, హౌజింగ్‌బోర్డు కాలనీ కస్తూర్బా బాలికా విద్యాలయం విద్యార్థులు, డిగ్రీ కళాశాల విద్యార్థులు, రేజింతల్, అనంతరసాగర్, మారెపల్లి, గంగారం, టెకులపల్లి గ్రామల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## పంట రుణాలు వెంటనే ఇవ్వాలి

**సంగారెడ్డిక్రైం:** రైతులకు పంట రుణాలు బ్యాంకుల ద్వారా వెంటనే ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జయరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం వ్యవసాయశాఖ జిల్లా అధికారి శైలజకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ ప్రారంభమై 3 నెలల అయినప్పటికీ రైతులకు ఇప్పటివరకు రుణాలు ఇవ్వలేదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయం నిర్వీర్యానికి గురౌతుందన్నారు. అధికారులు ఆలస్యం చేయకుండా రైతులకు రుణాలు ఇచ్చే విధంగా బ్యాంకర్లుకు సూచించాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు నర్సింహారెడ్డి,నాయకులు రాజయ్య,రాంచెందర్,ప్రవీణ్ పాల్గొన్నారు.

## స్నేహితుల జ్ఞాపకార్థం అన్నదానం

**సదాశివపేట(సంగారెడ్డి):** గత సంవత్సరం ఆగస్టు 30న రాత్రి ఔటర్‌రింగ్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కొల్పోయిన 8మంది మిత్రుల జ్ఞాపకార్థం అఖిల్ మిత్ర బృందం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఆకలికి మతం లేదు అనే నినాదంను పిలుపునిచ్చిన సానివెల్‌ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యం అన్నదానం కార్యక్రమం బుధవారం నాటికి 55వ రోజుకు చేరుకుంది. ఫ్రెండ్స్‌యూత్ మిత్ర బృందం సభ్యులు నిత్య అన్నదాన కార్యక్రమంలో వలంటీర్లు పనిచేసి భోజనం వడ్డిస్తున్నారు. స్నేహితుల జ్ఞాపకార్థం అఖిల్ మిత్ర బృందం ఆధ్వర్యంలో నిరుపెదలకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## Zone Guide

### నేడు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**సంగారెడ్డి టౌన్ :** సంగారెడ్డి పట్టణంతో పాటు మండల పరిధిలోని కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గురువారం చెక్కులను అందజేయనున్నారు. సంగారెడ్డిలోని రెవెన్యూ గెస్ట్‌హౌస్‌లో ఉదయం 10 గంటలకు లబ్ధిదారులకు చెక్కులను అందజేయనున్నట్లు తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు.

### సెప్టెంబర్ 1ని విద్రోహదినంగా పాటించాలి

**కొండాపూర్(సంగారెడ్డి) :** నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సీపీఎస్ విధానాన్ని అమలు చేసిన సెప్టెంబర్ 1ని విద్రోహ దినంగా పాటించాలని ఉపాధ్యాయ పోరాట కమిటీ పిలుపునిచ్చింది. అందులో భాగంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సెప్టెబంర్ 1న జిల్లా కేంద్రంలో నిర్వహించే భ్యారీ ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో ఉద్యోగ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో అశోక్‌కుమార్ ,శ్రీనివాస్ ,సంజీవయ్య, సాయిలు పాల్గొన్నారు.

### కొనసాగుతున్న సెర్ప్ ఉద్యోగుల నిరసన

**కొండాపూర్(సంగారెడ్డి) :** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం నిరసన దీక్షలు బుధవారంతో 15వ రోజుకు చేరాయి. ఇందులో భాగంగా బుధవారం ఉద్యోగులు బతుకమ్మలు ఆడి నిరసన వ్యక్తం చేశారు. సమ్మెకు స్త్రీ నిధి ఆర్‌ఎం అనంతకిషోర్, నర్సప్ప, నాగరాజు, బాల్‌రాజ్, ఎపీఓలు మద్దతు తెలిపారు. సమస్యలను పరిష్కరించాలని నాయకురాలు కవిత కోరారు. సమ్మెలో పద్మ, శోభన్, మహేష్, నాగమణి, సుజాత, కల్పన తదితరులు పాల్గొన్నారు.

### ఎంఆర్ వ్యాక్సిన్ తప్పక వేయించాలి

**సదాశివపేట(సంగారెడ్డి):** ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు తప్పని సరిగా మీజిల్స్, రూబెల్లా టీకాలు వేయించాలని ఆత్మకూర్ పీహెచ్‌సీ వైద్యురాలు బావనగౌడ్ పేర్కొన్నారు. బుధవారం వికాస్ స్కూల్, అభ్యాస్‌మాడల్ స్కూల్, విశ్వభారతి పబ్లిస్ స్కూల్‌లో విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మాణిక్‌రావు, ఉపాధ్యాయులు వీరప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, అశ్విని, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూ



**రాజేశ్‌నాయక్**
**అంశం : గణేశ్‌నవరాత్రులు**
**హత్నూర, ఎస్ఐ**



**సాక్షి:** వినాయక నవరాత్రి ఉత్సవాలు ఏలా జరగుతున్నాయి?
**అధికారి:** అన్ని గ్రామాల్లో శాంతియుతంగా నిర్వహించుకుంటున్నారు.
**సాక్షి:** మండలంలో ఎన్ని మండపాలకు అనుమతులిచ్చారు?
**అధికారి:** మండలంలో 166 మండపాల ఏర్పాటు కోసం దరఖాస్తులు వచ్చాయి. అన్నింటికి అనుమతులు ఇచ్చాం.
**సాక్షి:** ఏలాంటి నిఘా ఏర్పాటు చేశారు?
**అధికారి:** అన్ని మండపాల వద్దకు రాత్రి పూట పోలీస్ పెట్రోలింగ్ చేయడంతో పాటు బీట్ బుక్కును ఏర్పాటు చేశాం. కొన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలున్నాయి.
**సాక్షి:** డీజేలకు అనుమతులున్నాయా?
**అధికారి:** మండలంలో ఎక్కడ కూడా డీజేలకు అనుమతులు లేవు. ఒకవేళ ఎవరైన దొంగచాటున డీజేలు పెట్టినట్లు తెలిస్తే చర్యలు తప్పవు.
**సాక్షి:** నిమజ్జనం కోసం నిఘా ఏలా చేస్తారు?
**అధికారి:** ప్రధానంగా దౌల్తాబాద్, హత్నూరలో ఒకేరోజు అన్ని విగ్రహాలను ఒకే రోజు నిమజ్జనం చేస్తారు. సీసీ కెమెరాలతో పాటు ప్రత్యేకంగా వీడియో తీయిస్తాం. ఇప్పటికే నిర్వహకులతో సమావేశం నిర్వహించాం.

– హత్నూర(సంగారెడ్డి)